శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీమదిందిరాసుందరీమందిరదక్షుండగు శ్రీదేవ
రాజచరణరాజీవమరందపానకుతూహలనిరతుండును
ప్రత్యక్ష ప్రహ్లాదుండునునగు, అల్లూరి.
శ్రీమాన్ వెంకటాద్రిస్వామియను పేర బ్రసిద్ధికెక్కిన
శ్రీమదుభయ వేదాంత ప్రవర్తకాచార్యోభయ
వేదాంత ప్రవర్తకులగు

శ్రీమాన్ తిరువేంగడరామానుజజీయ్యరువారి
దివ్యచరిత్రము.


వారిశిష్యుండగు పుష్పాల రామదాసునిచే
నాంధ్రమున ఖడ్గపద్యకీర్తనరూపంబులుగ రచియింపబడిన
Tiruvengada Ramanuja Jiyyar vari Divya charitram
ముదలియాండాన్ సన్నిధి॥ యతిరాజయ్యవారిచే
బరిష్కరింపబడి

303
3986

వాసా॥ సుబ్బరాయసెట్టి.
వాసా॥ బాలయ్యసెట్టి-వారలచే.

యనమదల॥ వేంకటాచార్యులవారి
వివేకకళానిధిముద్రాక్షరశాలయందు
అచ్చుగూర్పించి ప్రచురింపబడియె
కలియుగ శకాబ్దాః ౪౯౮౦
౧౮౭౮ సం॥ మే నెల ౧౫ తేది

ఈగ్రంధముకావలయువారలకు చన్నపట్టణము పెద్దనాయకని పేట పూంగావనమేస్త్రివీధిలో-డోర్ నెంబర్, ౨౩ గల గృహంబున వశించియుండు గుజ్జిలంగడి సరాపు॥ వాసా॥ సుబ్బరాయ సెట్టి. వాసా॥ బాలయ్యసెట్టి వారలచేవిక్రయింపబడును.



వారిశిష్యులగు) పరమహంసశ్రీమాః వెంకటాద్రిస్వాములును

ప్రకటన

ఇందువలనసమస్తభాగవతోత్తములకు నెరుకచేయు టేమనిన శ్రీమాన్ వేంకటాద్రిస్వాములని పొగడొందిన శ్రీతిరువేంగడరామానుజజియ్యంగారి దివ్యావతార చరిత్రంబును వారి వైరాగ్య వైభవంబును వారిచే నెరవేర్పంబడిన వరదరాజస్వామివారికి వైరముడియును, వుభయనాచ్చిమార్లకునవరత్నకిరీటంబులును, చందనపుష్పకైంకర్యాదులవైభవంబును, సర్పదష్టంబగుటయు, సర్వేశ్వరునికృపచే తద్విషంబు విమోచనంబగుటయు, విప్రప్రేరితంబై వేశ్యయొకతె వారిమనంబుశోధింపన్ నిరాకరించుటయు, తదనంతరంబుతిరుక్కచ్చినగరంబునంగల సర్వదివ్యస్థలజీర్ణోద్ధారణంబును, సర్వేశ్వరునియాజ్ఞాప్రకారంబున సమాశ్రయసంపన్నులగుటయు, పిదపశ్రీరంగేశుడు స్వప్నముఖేనపాన్డియన్‌కొండెయను దివ్యకిరీటముచేయుమనినియమించుటయు, తత్కయింకర్యంబునుంబూనిజేయుతరి మరకతంబుజిక్కిన వైభవంబును, బ్రహ్మరాక్షసింద్రోలుటయు, కిరీటంబు పురప్రదక్షిణంబును, నెల్లూరి రంగనాయకులవారిసన్నిధి జీర్ణోద్ధారణంబును తిరువడందెయను దివ్యస్థళంబును మహాబలిపురంబునుంగల సన్నిధిఖిలంబులుం జక్కజేయుటయు, పెరియపెరుమాళ్లకు మకరకంఠిజేసిసమర్పించుటయు,తదనంతరముదివ్యదేశ యాత్రాగమనంబును తిరుమాలిరుంశోలై జీర్ణోద్ధారణంబును, వైరాగ్యశీలులై యతియాశ్రమంబాశ్రయించుటయు, లోకమాతయగు శ్రీరంగనాయకమ్మకు రాజముడిన్ సమర్పించుటయు , యింకాగొన్ని శాశ్వితకైంకర్యంబులుం జేయుటయు , వీరికిప్రసాద మిప్పించని బ్రాహ్మణుండుభగవంతునిచేపడిన శ్రమయును సర్వేశ్వరునియాజ్ఞాప్రకారము వీరుతిరునాడలంకరించిన ప్రభావమును మొదలగు యద్భుతచర్యలీగ్రంథంబునవివరింపబడియె.

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీమాన్ - కుత్తనూరు - చిన్నసామిశాస్త్రులు
వారొసంగినఅంగీకృతి.

శ్రీమదఖిలవేదవేదాంగ ప్రతిపాదకత్వ సర్వాంతర్యామిత్వ సర్వస్వామిత్వ సర్వాధిష్ఠాతృత్వ సర్వస్మాత్పరత్వ సర్వేశ్వరేశ్వరత్వ వత్సలత్వ సుశీలత్వాది సకల కల్యాణగుణ సంపూర్ణ శ్రీరామభద్రచరణాంభోజ భృంగరాజేన శ్రీనిఖిలలోకాచార్య సురాచార్యతనుజ భరద్వాజగోత్ర కలశరత్నాకర సుధాకర శ్రీకృష్ణయపౌత్రేణ శేషయ్యాతపోలబ్ధ సుపుత్రేణ శ్రీగంగాభవాన్యంబా గర్భశుక్తిముక్తాఫలేన సంస్కృత ద్రవిడవిద్యా సంపూర్ణేన మహాకవినా కుత్తనూరు - చిన్నసామిశాస్త్రిణారచితమకుతోభయమిదం శ్లోకత్రయమ్.

శ్లో॥ శేషత్వహరివాసత్వసద్బిలత్వాది ప్రోద్గుణైః।
వేంకటాద్రిత్వమస్వర్థమాసీద్యస్యవిరాగినః॥

శ్లో॥ తస్యకైంకర్యశీలస్యకృపయాలబ్ధవాగ్బలః।
కృత్వాంధ్రభాషయాతస్యచరితద్విపదాన్వయం॥


శ్లో॥ శ్రీరామచరణాంభోజభక్త్యాసత్కీర్తనానిచ।
నిష్పాపచిత్తోభృష్పాలరామదాసోవిరాజతే॥

రాయపురము - బో-సుదర్శనదాసులవారొసంగినఅంగీకృతి

శ్రీమజ్జగద్విలాసమాన చన్నపట్టణాంతర్గత రాయపురవాస శ్రీమద్భగవద్భాగవతోత్తుంగ కథాప్రసంగ సంగతాంతరంగ జగత్పవిత్రీకరణ శ్రీమద్రామాయణ శ్రోతృజన హృద్యానవద్య గానరూప శ్రీమద్రామాయణ కీర్తనారచన ధైర్యౌదార్యగాంభీర్య స్థైర్యా

ణసకల సద్గుణ సంచయసుపాత్ర పైడిపాలగోత్ర గారీపుత్ర కులపవిత్ర భక్తవశీకృత రామమూర్తి నిర్మలకీర్తి భాస మూర్తిదాససుపుత్ర సత్ఫ్లవీశ్వరవిధేయ సుదర్శననామధేయ దత్తాంగీకరణ సుపద ద్విపద.

శ్రీలలరార గారీపుత్రికొలము - మేలిమి గాంచ నిక్కోదిని లోన * ధర బైడిపాలగోత్రమునజనించి-యిరవొందగీర్తివహించియు మంచి * కరుణవీరాస్వామి గౌరమాంబలకు - వరపుత్రుడై బుట్టివాం ఛతోడుతను * రమణతిర్వేంగడ రామానుజముని - విమలపదాబ్జములేవ్వే మరుగొల్చి * అలవారిసత్కృపననువుగబడసీ - కలకాలమునుహరి కైంకర్యమరసి * కలినినిష్కాలభక్తాగ్రుడైమించి - వలవొప్ప హరిగు ణవర్ణన సేయ * నెంచిసంగీతసాహిత్యములదన - కంచితశక్తిలేదై నను * రాముజాయమానకటాక్షసంపత్తిజేసి - ధీయుతుల్ పండితుల్ దివ్యసంగీత * చతురులుమదిమెచ్చసద్భక్తవరులు - నుతులొనర్ప హరిమనోల్లాసమంద * గీర్తనాఘణితగాకేవలభక్తి - పూర్తి గానొనరిం చెబుప్పాలరామ * దాసాఖ్యుడిది రవితారక చంద్ర - భాసమానం బయి ప్రబలునుగాత॥



వేలూరు - వేంకటకృష్ణదాసుల వారొసంగినఅంగీకృతి.

శ్రీమజ్జగచ్చక్షుమార్తాండపావన వంశపయః పయోనిధిచంద్ర పాలితబ్రహ్మాదిదిక్పాల సురేంద్ర దీనకరుణాసముద్ర శ్రీ జానకీరామ భద్ర వరపుత్ర సుచరిత్ర సాధువిద్వజ్జనమిత్ర సత్యజ్ఞానవాత్సల్యాదిగు ణసాంద్ర శ్రీకృష్ణరామానుజయోగీంద్ర దివ్యశ్రీచరణాంభోజ ఏధు పాన మత్తభృంగరాజ పరమభాగవత శేషభూతనయగుణ సమేత వే దాంతవిలాస వేలూరు - వేంకటకృష్ణదాస ప్రణీతసీసపద్యము.

శ్రీమదర్కకులాబ్ధి సోమరాఘవరామ కరుణాకటాక్ష వీక్ష ణమువలన । ఆర్యవందితవేంకటాద్రిదేశికపాద సేవఘటించి తత్సే వకతన । విజ్ఞాననిధిశ్రీరు వేంకటరామానుజమునిపదంబులసంశ్రయించి।


కమనీయముగహరి కై ంకర్యములరంగగావించి ప్రఖ్యాతిగాంచిపైడి| పాలగోత్రభవుండు పుష్పాలరామ | దాసుడొనరించెవిష్ణుకీర్తన ములలర | జన్మసాఫల్య మగునట్లు జగమునందు | విధురవిభసుప్రభా సమై వెలయుగాత॥

మహాఘనతవహించిన కర్నాటక నవాబువారి
సొత్తులకు రిసీవర్ ఆఫీసుమానేజరు
వం - నారాయణస్వామినాయుని వారొసంగిన అంగీకృతి.

సీసపద్యము.

శ్రీపిలసిల్లిగౌరీపుత్రకులజుండు పావనుడునుపైడిపాలగోత్ర|
ఘనుడువీరాస్వామి గౌరమాంబకువరపుత్రుడై జనియించిపొలుపుమీర|
నదనిపుష్పాలరామాఖ్యదాసుడుతిరువేంకటరామానుజాంకగురుని| చ
రితంబుఖడ్గగావిరచించిపండితుల్భక్తులునిచ్చలు బ్రస్తుతింప | ధరణిప్ర
ఖ్యాతివహియించిదాసవర్యు|డనగమిక్కిలిబాగడొందెహరికరుణను|
దీనిజదివినవినినసుధ్గజనులకు | నాయురారోగ్యసంపదల్ హరియొసంగు॥



శ్రీమతేరామానుజాయనమః

——:o:——

శ్రీవేంకటాద్రిస్వాములవారిచరిత్రము.

శ్రీశైలేశదయాపాత్రం । ధీభక్త్యాదిగుణార్ణవం । యతీంద్రప్రవణంవందే । రమ్యజామాతరంమునిం ॥ లక్ష్మీనాథసమారంభాం। నాథయామునమధ్యమాం । అస్మదాచార్యపర్యంతాం । వందేగురుపరంపరాం॥

యోనిత్యమచ్యుత పదాంబుజయుగ్మరుక్మం । వ్యామోహితస్తదితరాణి తృణాయమేనే । అస్మద్గురోర్భగవతోస్య దయైకసింధో । రామానుజస్యచరణౌ శరణంప్రపద్యే॥

మాతాపితాయువతయస్తనయావిభూతిస్సర్వంయదేవనియమేన మదన్వయానాం । ఆద్యస్యనఃకులపతేర్వకుళాభిరామం । శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామిమూర్ధ్నా॥

భూతంసరశ్చమహదాహ్వయభట్టనాథ।శ్రీభక్తిసారకులశేఖరయోగివాహాన్ । భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్రమిశ్రాన్ । శ్రీమత్ పరాంకుశమునిం ప్రణతోస్మినిత్యం॥

స్వాచార్యస్తుతి.

క॥ శ్రీమద్యతివరకరుణను। ధాముపీర రాఘవాగ్ర్యధన్యునిమదిసే। వేమరుకొనియాడెదనా। శ్రీమహిళాపతికటాక్షసిద్ధివహింపన్॥

రాగం—హిందుస్థానికాపి-ఆదితాళము.

యతిరాజజీయ్యరు యంఘ్రికమలముల । సతతముమనసాస్మరియింపవే॥ య॥ అ॥ పతితులనెల్లను పావనమొనరించి । యతిపతిసన్నిధి నర్పించుటకై । గతిభువివేరే గానని య్యాన । జితసకలేంద్రియ స్థితధీయుతవై ॥ య॥ ౧॥ కామారణ్యము గాల్చి తాపత్రయ। భీమమృగంబులభీషణమడచి । వేమరు మద్గురు విమలచరణయుగ। ధామమందునిలచీ ధరియింపవే॥ య॥ ౨॥ ధీరుడు సుందరా కారుడుమేరుగం । భీరుడుభక్తమం దారుడతిసుకు। మారుడు కుమతవిదారుడు। స్వమతోద్ధారుడు నాపాలిదైవతము॥ య॥ ౩ ॥ ధరణిపుష్పాలరామ దాసునిబ్రోచెడు। బిరుదుగల్గిగం భీరమైతగు। చరణపంకజయుగ సన్నిధిబాయక। పరమభక్తితో పడియుండవే॥ య॥ ౪॥

కీర్తన—నాటరాగం - జంపెతాళము.

జయమహాలక్ష్మీవర । జయసింధుగంభీర। జయసుందరాకార । జయతుసుకుమార ॥ జయజయా ॥ ౧॥ జయత్రిభువనాధార। జయభక్తమందార । జయవిజయసత్కార । జయమేరుధీర॥ జయ॥ ౨ ॥ జయమృదుమధురభాష । జయవిబుధగణతోష । జయదశవిధవేష। జయజగత్పోష॥ జయ॥ ౩॥ జయకనకమయచేల । జయదివ్యవనమాల । జయదీనపరిపాల । జయసుగుణశీల ॥ జయ॥ ౪॥ జయపుష్పాలరామ । జయనెడుమరసుధామ । జయజయకోదండరామ । జయవినుతనామ॥ జయజయా॥ ౫॥

కీర్తన—ఆరభిరాగం - త్రిపుటతాళం.

శరణుశరణు బ్రంహ్మాదివందిత । శరణుమునిగణవందిత । శరణుసజ్జనహృదయభావిత। శరణులక్ష్మీసేవిత॥ శరణు॥ ౧॥ శరణుమందరపర్వతోద్ధర। శరణులక్ష్మీవశీకర। శరణుజితతేజప్రభాకర। శరణుసుజనకృపాకర॥శరణు॥౨॥ శరణురాక్షసమదవిభంజన । శరణురఘుకులనందన । శరణుభక్తసుహృదయరంజన । శరణువిమలనిరంజన॥ శరణు ॥ ౩ ॥ శరణుదేవగణాధినాయక । శరణుముక్తిప్రదాయక । శరణుపుష్పాలరామపోషక । శరణుఅక్షయదాయక॥ శరణు॥ ౪॥

కీర్తన—నాథనామక్రియరాగం - ఆదితాళము.

రామరామనను।రక్షింపనుయిటు। రావేమిరఘురామా। నే।పామరుడనునను । పరిశోధించక। పక్షముంచు పరంధామా॥ శ్రీరామరామనను॥౧॥ తరుణులమాయలదగిలినిన్నునే । దలపనైతినీధరలో।దురితములెంచక। పుత్ర

నివలెదయతోడనేలునను। త్వరలో॥ శ్రీరామ॥ ౨॥ అనుదినమునునిసుదలచకనే భువి। నల్పులకొలచితినయ్యా। దినకరవంశోత్తమదయతోడను। దీనునిబ్రోవు రామయ్యా॥ శ్రీరామ॥ ౩॥ దాసజనులయడ। దోసములెంచక। దరిజేర్చినరామయ్యా। నీ। దాసుడుపుష్పాలరామదాసుని। దయజూడవదేమయ్యా॥ శ్రీరామరామనను॥ ౪॥

మెచ్చరిక—నాథనామక్రియరాగం - రూపకతాళము.

గోపీజనసేవితశ్రీ గోపాలకుమారా। గోవర్ధనోద్ధారా।గిరి। ధీరా। మెచ్చరికా॥ గోపీజన॥౧॥ వరదానతజనచాతక। శరదామురహరణా। శరణాగతభరణా। భవతరణా మెచ్చరికా॥ గో॥ ౨॥హరవిధిసురసేవితసన। కాదివినుతచరణా। ధరధరసకలాసురమదదహనా। మెచ్చరికా॥ గో॥౩॥ శ్రీశాపుష్పాలరామ। దాసాహృదయేశా। కేశీరాక్షసధ్వంసా।ధీశా।మెచ్చరికా॥ గోపీపన॥ ౪॥

మంగళం—సౌరాష్ట్రరాగం - ఆదితాళము.

రాధామనోహరునకు - రమ్యాశుభమంగళం ॥ అ ॥ సాధుజనానందునకు - సరసిజనాభునకు॥ రాధా ॥ ౧ ॥దేవాది - దేవునకు - దివ్యశరీరునకు - భావాజజనకునకు - భవ్యశుభమంగళం॥ రా॥౨॥ గోవర్ధనోద్ధారునకు- గోపీమనోహరునకు - శ్రీవత్సోజునకును-మంగళం॥ రాధా॥ ౩॥ ధరలోపుష్పాలరామ - దాసహృదయేశునకు - వరదగోపాలునకు-మంగళం॥ రాధా॥ ౪॥

కీర్తన—బిలహరిరాగం - ఆదితాళము.

తల్లీనీదయలేకనా। తండ్రికిదయగల్గుటయరుదు। తల్లి లేనిబిడ్డలుతపియించుట। తెల్ల ముగద।మెల్లరకుసుధరలో॥ తల్లీ॥ ౧॥ చేరివినుతింతూ। నా। శ్రమలెల్లనునీకెరిగింతూ। సారసాక్షిగో। వారిజనాభునికెరిగించియునా। నేరములెన్నక।నెనరునబ్రోవుము॥ త॥ ౨॥ మున్నునీవనేకులనూ। మన్ననగానే లితివిలనూ। చెన్నుమీరగా। నా।విన్నపమాలించిరవికులాబ్ధి। పున్నమచందురునకుదెల్పవెనా॥ త॥ ౩ ॥ రామునితోపుష్పాలరామదాసునిశ్రమలెల్ల। సామజయాన। ప్రేమమలరగనువేమరుదెలిపియు।భూమిమినినిక పుట్టింపకనేలవె॥ తల్లీ॥ ౪॥

కీర్తన—భ్యాగురాగం - రూపకతాళము.

యతిరాజ యతిరాజ। యతిరాజ జియ్యరే॥ అ॥ శ్రితభక్తజనోల్లాసా। శ్రీ భూతాపురవాసా॥ యె॥ ౧॥ కాషాయాంబరవేషా। కమనియా

గుణభూషా॥ యో॥ ౨॥ త్రిదండాంచితహస్తా। దిగ్విజయసుప్రశస్తా॥ యో॥ ౩॥ కాంతీమతివరపుత్రా । కంజాతదళనేత్రా॥ యో॥ ౪॥ పతితాపావనధీరా। భావజాకారగంభీరా॥ యో॥ ౫॥ భోగికులవరేంద్రా । యోగికుల గురుచంద్రా॥ యో॥ ౬॥ ధరలోఫుష్పాలరామా । దాసునినేలినమా॥ యో॥ ౭ ॥

కీర్తన—నాథనామక్రియరాగం - రూపకతాళం.

భాష్యకారా । గురువర। భాష్యకారా । శేషావతారశ్రీ భూతపురీవర॥ భాష్యకారా॥ ౧॥ గురునియాజ్ఞ । మీరినరుల । కృపతోడుతబ్రోవదామో।ధరకోపురమెక్కి-మంత్రము।ధాటిగజల్లిన । మేటియగుసట్టి॥ భా॥ ౨॥ కంచినగరమునసువరదు । కైంకర్యముసేయగోరి । మంచితీర్థమెత్తి సాయించిమెంచి । సంతసించినయట్టి॥ భా॥ ౩॥ యాదవప్రకాశువద్ద ; వేదములనభ్యసించునెడల। భేదార్థమువినిమదిలో।ఖేదమునొందియు।వాదించినట్టిశ్రీ॥ భా॥౪॥ ధరలో ఫుష్పాలరామ । దాసునిదరిజేర్తునని । పరునితోడ। బలికియిలను। పాలనజేయను। లీలతోబుట్టిన॥ భా॥ ౫॥

కీర్తన—నాథనామక్రియరాగం - చాపుతాళము.

శరణుశరణుసీతారామా । నన్ను । సరగునబ్రోవు । శతసహస్రనామా॥ శరణు॥ ౧॥ దండిరాక్షసకులదహనా। నన్ను। దండింపతగదు। దశరథనందనా। కుండలేశతల్పశయనా।సి। దండజేరితివేదండరాడ్గమనా॥శరణు॥౨ అతిపాపిద్రోహినేనయ్యా । నా । గతినీవెయనినమ్మితినిగావుమయ్యా । పతితపావనబిరుదేమాయా।తొలి।పతితులబ్రోచిన ప్రఖ్యాతిరాయా॥ శ॥ ౩॥ కరినిగాచినభక్తపాలా । నన్ను । సరగునబ్రోవుము । సమయమీవేళా । సరసిజాక్షిమనోలోలా।ఆది।ఖరదూషణధ్వంస । కరుణాలవాలా॥ శ । గరుడగమనపరంధామా । నన్ను। కరుణింపవేమినా । కర్మబలమా ధరలోఫుష్పాలశ్రీరామా। దాస।వరునిపాలింపుము।దురితవిరామా॥ శ॥ ౫॥

కీర్తన—సురటిరాగం - ఆదితాళము.

భజనసేయవేమనసా। భక్తితో । భజనసేయవేమనసా॥ అ॥ భజనసేయవెమన।భుజగశయనునీ । సుజనులతోనుగూడి । నిజభక్తినివేడి ॥ భ ॥ ౧ ॥ దేవాదిదేవుని। దేవకితనయుని। భావజజనకుని।భవ్యచరిత్రుని॥ భ॥ ౨॥ సరసిజనేత్రుని । సనకాదిస్తోత్రుని। సరిమెందులేదని । సతతమునుతిబూని॥ భ॥౩॥ గోపీమనోహరుని। గోవత్సపాలుని । ఆపద్బాంధవుని । ఆదిపురుషోత్తముని॥ భ॥ ౪॥ ఖగపతిగమనుని।కౌస్తుభవక్షుని। నిగమవందితుని। నిరుపమదేహుని॥భ॥ ధరలోఫుష్పాలరామ। దాసునినేలిన।పరమపావనుని। పంకజనాభుని॥ భ॥౬॥

కీర్తన—సురటిరాగం - రూపకతాళము.

శరణుజేతు సభికులార । సర్వశక్తినిపుణులార ॥ శ॥ అ॥ సురగరుడోరగభూసురు । లరుదుగకొనియాడుచుండు । సరసిజనాభునిసన్నిధి।వరుసతో గూర్చున్నమీకు॥ శ॥ ౧॥ తెలిసీతెలియనిపలుకుల । తెలుపగపూనితినీసభల । అలుకజెండతగదుపుణ్యాత్ములార।అర్భకుడనే॥ శ॥ ౨॥ కీరముపలికినపలుకులు। ధీరులువినిమెచ్చుపగిది।సూరిజనులారహరి।సూక్తులనుజెప్పెదవినుండు॥ శ॥౩॥ ధరలోపుష్పాలరామ । దాసుడుహరికీర్తనముల । వరుసగబాడగపూనితి।సరసులార వినకోరితి॥ శ॥ ౪॥

కీర్తన—నాథనామక్రియరాగం - ఆదితాళము.

హరినారాయణ గోవిందాయను అచ్చుతనామమితాయీ।
హరవిధిసురమునులనుభవించు సత్యాద్భుతమైనమితాయి॥ హరి॥
ఆదిశేషుడును ఆర్యకోటులును అనుభవించుమితాయీ।
సాదుసజ్జనులందరుసతతంబును సన్నుతించుమితాయీ॥ హరి॥
పంచామృతమును పనసతోశలకైనపక్వమైనమితాయీ।
మెంచతగని సంచితఖర్మములను ద్రుంచివేయుమితాయీ॥ హరి॥
మనుమాంధాతలు మహరుషులునుమనసారభుజించుమితాయీ।
ఘనుడౌగోరకుంబారుదాసులను కడతేర్చినమితాయీ॥ హరి॥
శుకశౌనకనారదభీష్మాదులు చొక్కుచుండుమితాయీ।
యికజననమురానియ్యకజేసును యీశ్వరనామమితాయీ॥ హరి॥
భరతసురపతిపరిక్షిత్తులకు పసతెలిసినమితాయీ।
ధరనువశిష్టపరాశరమునులను ధన్యులజేయుమితాయీ॥ హరి॥
వ్యాసకౌశికాగస్త్యవాల్మీకులు వరియించినమితాయీ।
దాసహృదయముల నాశరహితమై వాసముజేయుమితాయీ॥హరి॥
పుండరీకబలివిభీషణాదులు పొగడుచుండుమితాయీ।
కొండవీటిజంగముపార్వతికినీ కూర్మినొసగినమితాయీ॥ హరి॥
హనుమకశ్యపాంబరీషవరులకు అతిప్రియమైనమితాయీ।
జనకచక్రవర్తియుజయదేవులు జయమొందినమితాయీ॥ హరి॥
సనత్కుమారులుప్రహ్లాదుండును సదాభుజించుమితాయీ।
అనఘలక్ష్మణకుచేలగౌతములు ఆనందించుమితాయీ॥ హరి॥
కలిహతకర్మాభాయ్‌మీరాభాయి ముక్తభాయిభుజించుమితాయీ।

జ్వలితకీర్తిజన భాయిసర్వభాయి సన్నుతించుమితాయీ॥ హరి॥
అండపిండబ్రహ్మాండంబుల కాధారమైనమితాయీ।
నిండుభక్తితోజడభరతుడుమును నెరనమ్మినమితాయీ॥ హరి॥
ధరణిపుష్పాలరామదాసులనందరి దరిజేర్చినమితాయీ।
స్థిరమతినమ్మినభక్తులకిష్ట సిద్ధియైనమితాయీ॥ హరినారాయణ॥

సీ॥ అల వేంకటాద్రిసద్యతివరుచరితంబు ద్విపదకావ్యంబుగ తేటపరతు। నాంధ్రలక్షణగతి నభ్యసింపగలేదు గణయతిప్రాసాది గతులెరుంగ। శబ్దార్థదోషాది సరణినెరుంగను శాస్త్రార్థనిర్ణయజాడలెఱుగ। కవులసాంగత్యంబు కలలోనెరుంగను కృతిసేయబూనితి మతిదలిర్ప। గాననేజెప్పబూనిన ఘనునిచరిత। మార్యవరులెల్లగనిప్రీతి నాదరింతు। రనుచుప్రణమిల్లెదనువారికనుదినంబు। తప్పులెన్నకకరుణించుతలపుమీర॥

శ్రీవేంకటాద్రిజియ్యరుపరమతనయలు.

విఖ్యాతే ధాతువర్షే దివసపరిబృఢే। కుంభగే కృష్ణపక్షే తిథ్యాంసప్తమ్యా శిఖ్యాయుజి। శశిదివసే మైత్రితారాసమేతే। శ్రీరంగేశాంఘ్రిపద్మే సతతవిరచితా శేషకైంకర్యలక్ష్మీః। శ్రీమాన్ రామానుజార్యః పరమపదమగాత్। వేంకటాద్రిర్యతీంద్రః॥

మాఘమాసే - కృష్ణపక్షే-సప్తమ్యే-యిందువాసరే- రామానుజయతిః ప్రాయాత్ స్వపూర్వాద్యుషితంపదం॥

కీర్తన—బ్యాగురాగం - యేకతాళము.

భజింతుడెందమునన్మదియ్యా। భవవనకుతారకున్ సుజనవంద్యుతిరువేంగడరామా నుజజియ్యరుపద।పంకజయుగ్మముల్॥భజింతుడెందమునన్॥౧
అజ్ఞానత్రయ మడచిలోకముల। సుజ్ఞానము వెలిగించెడుదీపము॥భజింతు॥౨
ఘోరపాప పర్వతరాసులదెగ।గూల్చెడుశోభన కరమగువజ్రము॥భజింతు॥౩
తాపత్రయదావాగ్నుల మాన్పెడు। ధారాపం పరలుగలవర్షము॥భజిం॥౪॥
సంసారకూప మునమునిగినజన। సమితిని వెలిబడ జేసెడుయంత్రము॥ భజిం॥
విధిభవాది దిర్లభమగుప్రాప్య పీఠికితోడై। వచ్చెడు తేజము॥ భజింతు॥ ౬॥
ధరపుష్పాలరామ దాసునిమది। నిరవుగనివసించెడు గురురాజము॥ భజింతుడెందమునన్ మదియ్యాభవనకుతారకున్॥ ౭॥

కీర్తన—కమాసురాగం - త్రిపుటతాళము.

అవతరించె వేంకటాద్రి సద్గురుడు। యగణితగుణసాంద్రుడు॥ అ॥ విపులతలంబున వేగ చేతనుల। నపహతకల్మషు లగుకృపవెలుఁగఁ॥ న॥ సార హీనసంసారమార్గసం। చారులఁబ్రోవఁగ కారుణికుండై॥ న॥ అజ్ఞానేభము లడలిపరులిడఁగ। నుజ్ఞానసింహ్మ సూనముతరుమఁగ॥ న॥ తాపత్రయనిదాఘ దాహమటు మాపువృష్టినీ। మహీవడిఁగురియఁగ॥ న॥ ధరపుష్పాలరామ దాసునినేలెడు। ధారశ్రీయఃపతి చరణాంశజుడై॥ నవతరించె॥

సీ॥ ఎల్లలోకంబుల నెన్నికకెక్కిన యల్లూరనెడుగ్రామ యగ్రహార। మున వెంకయాఖ్యుడౌ ఘనుడుశ్రీవత్సగో త్రునిదేవివెంకను యనుగుణాఢ్య। కక్షయవత్సరమందుఫాల్గుణశుక్ల పక్షమియుత్తరఫల్గుణీందు। దినమునవృశ్చిక దివ్యనక్షత్రంబు నందవతరించెనీ యవనివెంక। టాద్రిసుగుణాలవాలుడత్యద్భుతంపు। మహిముడార్యసుతుండు శ్రీమంతుడనుచు। నార్యులెల్లనుబొగడఁగ నబ్జనాభు। భక్తితనదివ్యతనువునరక్తిమీర॥

క॥ తల్లియుతండ్రియునన్నలు। నెల్లరయెడప్రేమసలుపదేమాత్రము శ్రీ। వల్లభుననిశముమరువడు। తొల్లిటిప్రహ్లాదుమహిమ చొప్పగజగతిన్॥

సీ॥ అదిమొదలావూరి యగ్రహారీశుడౌ యళగశింగరిచర ణాబ్జములను। మదినిడిభద్రాద్రి మాధవుసేవించి రామకోటిలిఖించి రమ్యముగను। విప్రవర్యులకెల్ల వివిధాన్నములతోడ సంతర్పణముజేసిసంతసించి। కడువేగిర మునశ్రీ కాంచీపురముజేరి కరిరాజవరదుకైంకర్యమెల్ల। దీర్చిసీమహిలోకొన్ని దివ్యదేశములను। జీర్ణములవ్రుటదాముదముతోడ। చక్కజేయించి వైకుంఠసామ్యమైన। రంగపురిజేరిమదినిచెలంగుచుండే॥

సీ॥ రంగనాథునిపాదరాజీవములుతన యంతరంగమునందునమరనిలిపి। శ్రీరంగనాంచారు శ్రీశేనమొదలిని శ్రీశఠకోపుల సేవజేసి। శ్రీభాష్యకారుల శ్రీవరవరముని ప్రభృతులౌయాచార్యపంక్తికెలఁగి। సాంప్రదాయస్ఫూర్తి చయ్యనపాటించి వైష్ణవసిద్ధాంత వర్తియగుచు। భట్టరణ్ణను మొదలైన భాగవతుల। నరసిసేవించి హర్షించి యద్భుతముగ। నఖిలకైంకర్యములుజేసి యనుదినంబు। రంగధామనివాసియై రహిచెలంగే॥

సీ॥ ఒకనాటిరేయినా వొయ్యారిరంగని పాదపద్మములకు ప్రణతిజేసి। దివ్యదేశములనే తిరిగిరాఁగల్గెడు కరుణసీవలయుకందర్పజనక । యనుచు

నంజలిజేశి యత్తరినెడబాసి వేంకటాద్రివెడలివేగనపుడు । తిరుక్కోవలూ రాదిదివ్యదేశంబులు యాళ్వారుసన్నిదులన్నివరుస । నరిగిసేవించెయానం దమమరమదిని । యంతతిరుమాలిరుంశోలెనధిగమించి। నచటికళ్ళగరుచరణా బ్జయుగళసేవ । జేసెనకౌన్నాళ్ళుచిత్తమలర॥

సీ॥ ఆదివ్యదేశపు యగణితస్వర్ణవిమానముఖిలమైనమహితభక్తి। శ్రీ మంతులగువారిచే ధనరాసులగూర్చివిమానంబు కొఅతలేక । కాంచనమయ ముగ కమలమిత్రునిధిక్కరించితేజము మింటమించిబ్రాక । గట్టించిసూరులు గణుతింపకళ్ళగరునికి ముఖోల్లాసమెనయనంత । వాక్యతార్థత శ్రీరంగధా మ్మిజేరి । యఖిలభాగవతుల్లానియాడశ్రీశు। చరణపంకజభృంగమైకరమువె లిగె। వేంకటాద్రిగురుండుసద్విమలయశుడు॥

సీ॥ ఆశ్రమస్వీకారమధికరింపగతన మదిగోరిశ్రీరంగసదనుడలఘు।య శుడగునారాయణాఖ్యజియ్యరుజేరి తనకోర్కెదెల్పుసుదినమునందు । విధివ త్ప్రికారంబువెలయగనాశ్రమం బొసగితత్వార్థంబులూర్జితముగ । నుపదేశ మొనరించినాగిత్రిదండంబును కాషాయచేలంబుకరుణనొసగి । యతులకావ శ్యకంబగుయాహ్నికాది । క్రియలనుష్ఠానములనెల్ల నయముదోప। దెల్పివై ష్ణవబృందముల్ తేజరిల్లు । గోష్టిపరివేష్టితంబుగగొలువమఱియు॥

వ॥ ఇమ్మహాత్ముండు నిఖిలదిగంతవిశ్రాంతంబుగ శ్రీవేంకటాద్రియను నామంబుచే తేజరిల్లెగాన తన్నామసూచకంబుగ తిరువేంగడరామానుజజి య్యరని దివ్యతిరునామంబొసంగిన శ్రీరంగనారాయణజియ్యరు ననుజ్ఞవడసి తిరువేంగడ రామానుజజియ్యరు యదిమొదలుకొండొకకాలంబు శ్రీరంగనా ధచరణారవిందమకరందపానకుతూహలుండగుచు శిష్యసంఘంబులకు నాత్మ హితంబుగా విశేషార్థంబు లుపదేశించుచు నిరంతరశ్రీరంగేశ కైంకర్యపరి పాలనైక ధుర్యుండై యుండి మహావైరాగ్యశేఖరుండగుట నీదేహదేశదేశి కసంబంధం బసహమానంబగుట నుభయవిభూతి నాయకుండును నిత్యాము క్తానుభావ్యుండునగు శ్రీయఃపతిచరణారవింద యుగళంబుల దీర్ఘశరణాగతి సేసి ధాతుసంచర కుంభమాసబహుళసప్తమీ సోమవాసరంబున నర్ధరా త్రంబున శ్రీరంగనాథుండాసమయంబున నారగించిన నరవణప్రసాదంబును తీర్థయుక్తంబుగననుప నారగించి తత్క్షణంబ శిరఃకపాలంబుభేదించి యర్చి రాదిమార్గగతుండై తిరునాడలంకరించె నిమ్మహానుభావుని వైభవంబుకొని యాడ నశక్యంబు.


క॥అభినవకాంచీపూర్ణుని।శుభగుణపరిపూర్ణుపరమశోభనమూర్తిన్।
యిభగిరిరాడ్వరదాశ్రితు।నభయునిధ్యానింతు వేంకటాద్రిస్వామిన్॥

కీర్తన—కాపిరాగం - ఆదితాళము.

వేడరాదా। మనసా వేడరాదా। వేంకటాద్రిగురునీ। వేడరాదా॥ వే॥ ఆ॥ పీడిసంసారుల। గూడిభాగవతుల। పాడితద్గుణముల। భవ్యమైనీవు। నేడుని త్యానంద।జాడగనుంగొని।యాడితనువుమరచి।యార్తితోడ॥ వే॥ కారుణ్యాంబుధి।కైంకర్యనిరతుడు।వారణాద్రివెలయు। వరదునిభక్తుడు।సారజ్ఞుడు వేద।శాస్త్రవిచారుడు।మారునిమాయగెల్చు।మహనీయ్యుడు॥వే॥వైరాగ్యశీలుడు।వైష్ణవోద్ధారుడు। ధీరచిత్తుడుదివ్య।దేశప్రవణుడు। నారాయణదివ్య। నామసంకీర్తన। పారాయణము జేయు। పావనుడు॥ వే॥ కరమునత్రిదండము। కాషాయము మేన। యురమున నళినాక్షు। యున్నతమాలలు । ధరించిపుష్పాలరామ। దాసునినేలిన। కరుణానిధియగు। ఘనునియే వేళ॥ వేడరాదా॥

శ్రీమదుభయవేదాంత ప్రవర్తకాచార్యులును శ్రీమద్యతీంద్ర చరణారవిందయుగళై కాంతికాత్యంతిక పరమాభక్తియుక్తులును భగవత్కైంకర్య కుతూహలైక శరీరధారణానిరతులును (ప్రహ్లాదో జన్మవైష్ణవః.) యనునట్లు బాల్యాత్ప్రభృతి యవిచ్ఛిన్న భక్తిజ్ఞాన వైరాగ్యసంపన్నులునగు శ్రీమాన్ వేంకటాద్రియనుపేర ప్రశిద్ధికెక్కిన శ్రీ తిరువేంగడరామానుజజియ్యరు దివ్యచారిత్రము.

ఇంతటీమహానుభావులెవరో దెలుపుమనసా- సంతతంబు వేంకటాద్రి గురుడని-సర్వజనులునుడివెదరిల మనసా॥యిం॥



ద్విపద.

ఆహాయేమనియానతిత్తును- యార్యులారమీరందరువినుడు - యండజగమనునియంఘ్రిద్వయముల - నుద్భవించియాయుర్విజనులకు - నొదవినపాపముఁనొగినడంచిన- గంగకలుషములుకరుగజేశిన - దివ్యకృష్ణాతీరమునందున నఖిలలోకముల- నభినుతికెక్కిన యాంధ్రదేశమని- యార్యులుబొగడెడి అల్లూరనదగు- యగ్రహారమా యనంతుకైనను- నలవిమెబొగడగ అత్యున్నతమా అశ్వద్ధంబును - చందననాగ చంపకంబును - తాలబిల్వవట తమాలంబును - కదళిఖర్జూరకపిద్ధంబును - వకుళకదంబము వరతింత్రిణియును-పనసయు

చూతయు పారిజాతమును-నింబయువుసరియు జంబీరంబును- దాడిమ పొన్న
యు తక్కోలంబును- క్రముకనారికేళము కేదగియును - మల్లెయుజాజి ము
ల్లెసుగంధము - యిరువాచ్చితులసియు యులసంపెంగియు - సరసిజములుగ
ల సరోవరములును - వదలక పారెడు నదులుగల్గియు - వనలక్ష్మీవాసమై
వైభవములతో- పొలుపొందుచునుప్పొంగు చేడియలు-సురకన్యలకును సొగసుజూ
పుదురు - బ్రాహ్మణసభ అమరుల మెచ్చరు - భోగభాగ్యముల పొలుపుద
లిర్పగబుద్ధి జెప్పెదరు బృహస్పతికైనను- బ్రహ్మవేత్తలగు బ్రాహ్మణోత్తము
లు- అట్టికులంబున నవతరించిన- స్వాములు జేరి శాస్త్రపద్ధతిని - శెట్టిరిపేరు
సుపెద్దలుంచరు వేంకటాద్రియను పేర్మి మిగగను - అంతట శ్రీపతి యనుగ్ర
హమునే - యొకగాను భువిని పొందుపలికెను - పంచాబ్దములకు భక్తిమిం
చిహరి- భజనసంతతముచాలక సేయుచు రాత్రింబగళ్లను రామరామయని-
పిలిచాలుకనలా మాటలాడకను హరికోంబరుని పాటలుపాడుచు - మా
టిమాటికి హరిహరియనుచును - బాలునిగను ఘనతజెందగను- అనుజులు
నప్పుడు ఆక్షేపించగ - కొట్టినతిట్టిన కోపగించకను - అల్లారితనిలయుత్తా ఆ
త్తరమునను- నారసింహాశ్రమ నామయోగుని- కృపచే భక్తితో కీర్తన సల్పుచు-
నారసింహుని నానాకీర్తనల - వ్రాసిన నానాపుష్పములనుగొని - మాలలు
గూర్చి మహాప్రీతితో స్వామికిని బలెను - సమర్పించుచును పదియైదేండ్లు- పరి
యంతంబును - స్వామికార్యమే సంభ్రమంబుగను - జరుపుచు భక్త జనగో
ష్టినుండ - యీమాప్పనినుండియు తూనుసృసింహ - దాసులే తెంచిరితత్పురము
నకూ - వారివైభవము వర్ణించగను - ఆదిశేషునికిసలవియొజూడను - ఆమ
హాత్ముడప్పుడతిప్రీతితో- వేంకటాద్రిని వేగగనుంగొని- భక్తినిధివిగ నప్రహ్లాదు
నివలె- హరినినంబుసహ్యశంబునం- నిప్పినాడవు నిర్మలుడనుచును- గజ్జెలె
త్తి యిరుకాళ్లకుగట్టి- తంబూరయుకరతాళములిచ్చి- భజనజేయుమనిపలు
కగనప్పుడు- సర్వజనులుగని సంతోషింపగ- ఆర్యజనులువిని యానందింపగ-
భజనజేసెను పద్మనాభుని,

కీర్తన—కమాసురాగం - ఆదితాళము.

హరిహరిహరిహరిహరిహరిహరియనవే- మనసా మరువక శ్రీ॥హరి॥

అ॥ హరిహరిహరియని యార్తితోడను । హరవిధిసురరక్షకుననుదినము॥

హరి ॥ జన్మమెత్తబనిజగతిలోలేదిక । ననవరతంబనఘాత్ములగూడుక ॥

హరి ॥ కనకాంబరధరుఖగపతిగమనుని । మనమునమరువకమాటిమాటికిని॥

హరి॥ మారజనకసుకుమారశరీరుని। కోరివేడినను కోర్కెలుదీరును॥హరి॥
ధరపుష్పాలరాము దాసవరునిగతి। పరమభక్తితో మరువకనీమతి॥ హరి॥

కీర్తన—రాగం కల్యాణి-ఆదితాళము.

నారాయణానిను నిరంతము మదిలో నమ్మియుండలేదా పారావారగ
భీరవేగనను। పాలింపగరాదా॥ శ్రీమన్నా॥ మునుభక్తులనెటు విని వేగంబు
న। ముందునిల్వలేదా। నా। మనమునను ఘనముగనమ్మినను। మనచుటపరాధ్యా
దా॥ శ్రీమన్నా॥ సుందరచరణారవిందముకుందనా। యందుకోపమేమి।వో।
మందరధర।వా।డెందుకువేగనా ముందుకురావస్వామి॥ శ్రీమన్నా॥ సకలజీవా
ధార సమయమిదనుచుని। శరణుజొచ్చినానురా। నే। ఇఖనినువిడువను యితె
రులవేడను యిటువేగమొరా॥ శ్రీమన్నా॥ ఎంతవేడను నీ సుంతకరుగదా
దంతిరాజవరదా। యిఖ। పంతమేలభక్తపంచనాడంగల చింతదీర్చరాదా॥
శ్రీమన్నా॥ హీనమానవులజేరి। జగతియందిడుములంబడజాలా। వో।
గానలోల। కరుణాలవాల। నను। కరుణించగపదేలా॥ శ్రీమన్నా॥ సనకపురు
షప్రహ్లాదవరదవో।పన్నగేంద్రశయనా। యీ।ధరలోపుష్పాలరాము దాసుల
మొరవిని। దరిజేర్చబిరానా॥శ్రీమన్నారాయణనిను॥

ద్విపద॥ నృసింహదాసులు నెనరుతో నుడికిరి-కడుంబునవిడుతో కన్నతం
డ్రికిని-అనుజులకును తనయన్నలకెల్లను-యితరజనులకును తెలియనీకన్నగా-తగినత
గదునీతరతరంబులకు- పావనుడీతడు పామరజనులను- జేరడు భక్తుల జేరును స
తతము - యిదిసత్యంబని మదినితలంపుడు అనుచుదొన్నినాళ్ళకు దయాసుడు-
యుండిపిమ్మట ఉత్తరదేశమునకు-వేంచేసెను మరి వేంకటాద్రియు-భావంబు
నతో భద్రాచలమున-కేగవలసినదని కని-మాతృపితృసోదరి భాతృమిత్రుల
కు-యాత్రసంగతిని మాత్రము తెలుపక - వెడలెనుభక్తితో వేడుకలేచి - భ
ద్రాచలమునుభక్తిమీరగను-చేరెనుదండమున శైలనాథుడౌ- మేరుకుమారుడుధీ
రుడైనయా-భద్రుండనగల పర్వతశిరమున-లక్ష్మిణుగూడుక లక్ష్మీసమేతుడై-
అక్షయఫలదాయకుడై దాసుల-రక్షించెడిశ్రీరామదేవుని-పాదంబులగని భ
క్తిమదినిగొని-అనంతవిధముల అర్చింపుచు-దివ్యరూపుని తిరునామంబుల-
పాడుచుదేహము పరవశింపగ-తంబురకరతాళంబులబట్టుక గజ్జలరవములు
ఘల్లనిమ్రోయగ-లజ్జవిడిచియా లక్ష్మీనాథుని-సన్నిధియందుగల-చక్కగనిలుబ
డిభజనజేసెను-బహుసంతోసమున,

కీర్తన—హిందుస్థానికాపిరాగం - ఆదితాళము.

కన్నులకరువుదీర కనుగొంటిరాముని । పన్నగశయను నా పన్నశరణ్యునినాదు॥ కన్నుల॥ పంకజకరములనుండు శంఖుచక్రములరెండు । శంకరపూజ్యమైయుండు।చక్కనిపాదములురెండు॥ కన్నుల॥ శరణన్నవారిని।సంరక్షణజేయుచుండు। బిరుదుగల్గిగరుడునెక్కి।తిరిగెడువానినారెండు॥ కన్నుల॥ కటితలపీతాంబరము।కస్తూరియలదుమోము।పటుతరవొడ్యాణమును।పద్మాక్షమాలికలను ॥ కన్నుల ॥ రవలకిరీటమును। రత్నాలాభరణములను । భువనములునిండియుండు । బొజ్జగలవానినాదు ॥ కన్నుల ॥ దీనదయాళుని। దివ్యాభరణుని । భానుశశినేత్రుని । భావజజనకుని ॥ కన్నుల ॥ భాగవతులతో గూడి। భోగిశయనునిపాడి। రాగములువీడియను। రాగముతో। వేడియాడి॥ కన్నుల॥ శ్రీశుని పుష్పాలరామ।దాసునినేలెడునాని।కోసలపురవాసుని।కోటిమన్మదాకారుని॥ కన్నుల॥

కీర్తన—హిందుస్థానికాపిరాగం - ఆదితాళము.

రామానామొరవినవే।రక్షింపవే।రామానామొరవినవే॥అ॥ భూమిలోపలనే । బుట్టిగిట్టగజాల।స్వామివేగనన్నేల।వేమీయీవేళ॥ రామా॥ యెంతనివేడుదు। యెటులనేతాళుదు । సంతరించుయీప్రొద్దు।సమయముముద్దు॥ రామా॥ మున్నుభక్తులకెల్ల।మోక్షమిచ్చినదేవ । నన్నుగావగరావ । మహానుభావ॥ రామా॥ పడరానిపాటును।పడిచెడితినినేను।పుడమినేయీబాధను।బడగలేను॥ రామా॥ ఇదితరినన్నేల।యిసకులవరచాల।మదికరుగదఛేల। మానజాల॥ రామా॥అతిపాపఖర్ముడను । పతితుడకౄరుడను । బతిమాలుచునున్నాడను।నీభటుడను॥ రామా॥ ఘోరపాపవిదార।కోటిమన్మదాకార।కోరితినీవిటురార । కోపమేలర॥ రామా॥ పతితపావనుడని। ప్రభలియున్నట్టిమీ। మదికరుగదేమీ । మాట్లాడుమీ॥ రామా॥ హంసగమనసనుత । అతివేగమెరారా।హింసబెట్టుటమేరా । యీడేర్చరా॥ రామా॥ హీనమానవులచే । నిడుములుబడజాల। జానకీలోల। జాగేల॥ రామా॥ శ్రీశభద్రాచలవాసలోకేశ। దాసమానసోల్లాస। క్లేశవినాశ॥రామా॥ రామచంద్రపుష్పాలరామదాసునినేల।స్వామియీచలమేల।సామజపాల॥రామా॥

ద్విపద॥ పూర్వజన్మకృత పుణ్యఫలంబులు-యీడేరెనుయిల యిన్నాళ్లకునని-స్వామిసన్నిధిని రామకోటితా-నేమంబునుగొనినేకచిత్తుడై-సూటిదప్పకను కోటిలిఖించుచు-కోరివిప్రులకు కొదువలులేకను-ధాటిగానుఅన్నదా

నమొసగిరి-తూమున్నశీహ్మా దాసులుగని శ్రీ-కాంతుకటాక్షము గల్గునితనికని-అందరుజూడగ తంబురకరతా-ళంబులబట్టుక వేంకటాద్రిసీ-వేడ్కతో బిలచుక శంకలుడిగియా-సర్వశరణ్యుని వంకజేరివన-జాక్షుమాలికలు ధరను మోపియు దండము బెట్టి పంకజాక్షు శ్రీ-పాదతీర్థమును స్వీకరించి-సీతాలక్ష్మణులను నిత్యసేవ సేవింపుచునుండి-భక్తితోడ భద్రాచలేశుని-వుత్తరవునకొని ముక్తి మార్గమును-రక్తిదప్పకనుశక్తిగళిగియు-భక్తిపరుండై ప్రభలియుండగను-వుత్తరదేశపు వారుకొందరు-చిత్రమురంజిల శ్రీకంచివరదుని-యుత్సవమునకును వచ్చుచుండగను-తోడుగలిగెనిక తోయజనేత్రుని-పాదసేవకును పాత్రుండై తిని-కరువుదీరగాకరిరాడ్వరదుని గరుడోత్సవమునుకంటినియనుకొని-కడుమదంబుతోకడువేగంబున-నదులువనంబులునగరులుపల్లెలు-పర్వతాదులునుసర్వముదాటుక-తిరుమలకేగియు దివ్యపురుషుడా-శేషగిరీశుని సేవజేసుకొని-నతనిమనసమునను నుతియించెనిటుల,

కీర్తన—సావేరి రాగం-ఆదితాళము.

యేడుకొండలవాసునిసతతమునీ।యెదనుంచవె మనసా॥పాడవెభక్తుల గూడవెబంధము వీడవెవేగమె।మూఢమనస శ్రీ॥యే॥ దిక్కుదిక్కుజనములచే బెట్టెడు మ్రొక్కులుచేకొనుచుండెడుఘనుడూ। అక్కరతోనే నేలునుయిపుడు।వొక్కకొదువమనకును రానియ్యడు॥యే॥ చెల్లనిద్రవ్యముచేరుళబియ్యము। యెల్లకొనుచునుల్లమురంజిల్లెడు।వల్లభునీమనయుల్లముజేర్చిన।వల్లిబుట్టనక్కరలేదిఖమన॥ యే ॥ యిలవుష్పాలరామదాసుడుకోరెడు।యీప్సితములునిచ్చెడుమాధవుడని। కలకాలమునిగణముబొగడవిని। కలవరమెందుకుమానుము పూని ॥ యేడు ॥

ద్విపద॥ కంచినగరముకుకడువేగంబున-యెంచినయెన్నికయీడేరెనుయని-వేగవతికితావేకువజని-మజ్జనమాడిమడులుగట్టుకొని-పూర్ధ్వపుండ్రము ల్వొప్పుగదీర్చుక - హస్తిగిరీశునియాత్మనిలుపుకొని - సన్నిధిలోజనెక్రన్ననన ప్పుడు-విమానంబుగని వినుతులొనర్చుక-బలిపీఠంబును పక్షిధ్వజంబును-ప్రణమిల్లుచుతా ప్రదక్షిణముగా-వలగొనివచ్చియు వనజనాభుని-దేవియైనపెరుందేవితల్లియా-కమలజననియు కమ్మవిల్తుని-కన్నతల్లియు కమలనివాసియు-లోకమాత లోకోపకారియా-ఆశ్రితపోషియు హరియురవాసియు-నగుమోము తల్లిని నానావిధముల-ప్రస్తుతించితా ప్రణుతులు జేయుచు-ఆనందాశ్రువులతో

గవలను-జారగసొక్కుచు సాష్టాంగంబుగ-దండములిడుచును దర్శించుకొని-ప్రేమతోబొగడెను పెరుందేవిని,

కీర్తన—తోడి రాగం - రూపకతాళము.

కరుణజూడవమ్మ కరిగిరి వరదుని కొమ్మ।కరుణ॥ అ॥ పరమాపావనను నురమున।భాసిల్లగ వెలసీయా।ధరలోగలచేతనులకు।దర్శన సంపదలిచ్చి।దయతోనేలిసలచ్చి॥కరుణ॥ ఎల్లలోకములను నేలు।తల్లివైనసినుబోలు।తల్లి యు లేద నుచునాదు।వుల్లమురంజిల్లగనిను।పెల్లుగనుతియించెదనను॥ కరుణ॥ అండాజగమునుసికిని। అంతరంగమైనరాణి।మండలమునసినుపలగొని। దండము బెట్టెద నన్ను। మెండుగనేలవెమున్ను॥ కరుణ॥ దేవరాజులకుప్రియ। దేవివైనపెరుందేవి। భావమలర పుష్పాలరామ। భక్తుకుభావం బెరిగియు, ముక్తియునీవియ్యందగు॥ కరుణ॥

ద్విపద॥ ఖగపతిగమనుడౌ కతిరాస్వామిని-సేవగనుంగొని జన్మాంతరముల-నోచిననోములు పూచికాయగని-చిత్తజజనకుని శ్రీనివాసుని-అత్తిగిరీశుని యద్భుతచారితుని -నిత్యులుబొగడెడి నీరజపాదుని - బ్రహ్మదేవునకు ప్రత్యక్షంబౌ - సారసనమముఖు నన్నుతోషకుని- శంఖచక్రగద శార్ఙ్గహస్తుని- శ్రీవత్సవక్షు నాశ్రితజనపోషుని- సనకసనందను సన్నుతపాదుని- కనకాంబరధరు కంబుకంధరుని-నీలకేశుని నిజజగత్ప్రభుని శోభితకౌస్తుభమణి శోభనాంగుని-కనులారనుగని వినుతియొనర్చెను,

కీర్తన—బిలహరి రాగం - ఆదితాళము.

వరదా వరదా వరదా వరదా వరదా వరదా కరిగిరివరదా। ధరలోని ను నేరనమ్మినదాసుల।దరిజేర్చినదాతవుగాదా వో॥ వ॥ శరణాగతరక్షకుడనివిని నే।శరణంటినినా మొరవినదా। సురమునిగణసేవితవ్యగుపదముల।సుందరమును జూపగరాదా ఓ॥ వ॥ కరిమొరవినిమునుకరుణతో బ్రోచిన।కరుణానిధినీవు కాదా।పరిపరివిధముల బ్రస్తుతి జేసితి। బలుకవేమిదినీకుమరియాదా ఓ॥ వ॥ చాలు చాలు యిఖజగతిలో। ననుజన్మింపక జేయుమునాస్వామీ। పుష్పాలరామదాసునిపాలించునీ। పాలబడినబాలుడనుస్మి వో॥ వరదా॥

కీర్తన—కమాసు రాగం - ఆదితాళము.

నా మొరచెవులకువినదా కరివరదా।నాప్రాణనాధ।నా మొర॥నీ మోముజూపరాద।నిత్యానందవినోద। యే మోసపోనిమ్మనక।యేల వెయాధరమీద॥ నా॥కరిమకరిచేజిక్కి।కావుమని వేడగ। ఆగనిబ్రోచినరీతి।అబ్జనయనయిఖ॥నా॥

భుజగవైరివాహన । బుధజనసన్నుతసదన। అజహరాద్యాసన । అమృతాంబుధిశయన॥నా॥అఖిలజగదాధార।అరవిందలక్ష్మీవర।యిఖిలసన్నిధిసురవరయిటురా శ్రీరఘువీర॥నా॥శ్రీశపుష్పాలరామ। దాసపోషితనామ। మోహబద్ధబోకుమ। ముందుగయిటురమ్మా॥ నామొ॥

ద్విపద॥ అంతటభక్తుడు యతితరంగమున-భక్తియెసంగగ పళ్లెరంబున-కర్పూరారతియు కదళీఫలములు-నారికేళములు సకలసామాగ్రికలు-పాదరంబుగనుస్వామికొసంగియు-క్షేత్రకర్తకోలుగలయు-వెకోసకెనుకెనువెడలెనప్పుడు-అంతటుతనుతా నాలోచించెను-యిపుడెక్కడ్బ్రతి కేమాయెను యీ- వరమునిప్పుడు [illegible] యింతయునటు కాదనటుల్వెను కలుగవలెను-కైంకర్యంబును [illegible]-ప్రాణకోసము [illegible] అదియు బలుగనె [illegible] చేసికడు సుందరముగను-[illegible] కెదురుపచ్చయును-కురుచేయును [illegible] గుండుపళ్లెలును-[illegible] నెలసంపంగియు-వకుళసరోజ [illegible]-ననుపుగనలంకారంబు సేయుచును [illegible]- చిత్రజజనకి శ్రీరమారమణికి- [illegible]-నడుచు [illegible] నాటికసంబున- వనమును [illegible]-భక్తవరుని [illegible]- కరుణగభక్తుడు కలువరమొందక [illegible]-సన్నిధిపదమది ప్రాణముగాను నా-యనుకొనియహి [illegible]-పుత్రౌషధములు తంత్రములెన్నా- సజ్జనమూడి గజ్జెలుగట్టుక- లంబుపెర తాళంబులబూనుక హస్తశైలునకు సంజలిసేసుక- స్వామికెదుటను సాష్టాంగంబుగ- శరణుజేసియు సర్వరక్షకుని-సన్నిధినిలచి సన్నుతిశంబుల- పద్యగద్యముల పదములుపాడుక-నానావిధముల నటనములాడుచు-పంకజనాభుని ప్రస్తుతించెను,

క॥ పరిశోధింపకుసన్నిక।పరుడను సేగానుసీదుపద సేవకుడన్ । కరుణతోసనుదరిజేర్చను।యరు దాపుష్పాలరాను యద్భుతనామ॥

కీర్తన—బిలహరి రాగం-అటతాళ చాపు.

పరిశోధన సేయకురా।వరదా నన్ను।పరిశోధస సేయకురా॥సరసిజాక్షువో శ్రీధరా।సమయమిదియే బ్రోవరా । పరిపరివిధములనునిన్ను।మరువకను నెరస

మ్మినాను॥ ప॥ పంకజదళనయనా। భక్తజీవనఫణిరాజాశయనా। యింకనను వేరుసేయకా। యినకులాంబుధినాయకా।శంఖరాముని సేవితాపద।పంకజమునమ్ము కింకరుడనను॥ప॥దాసదుఃఖవినాశ దోసమెంచక శ్రీశ సర్వలోకేశా ఆశతోనినుబిలచితీ। మోసముజూపవో శ్రీపతీ గాశిజెట్టక వేగ మేదయ। జేసిబ్రోవుసంతోషముగనను॥ప॥ధరలోపుష్పాలరామ।దాసునిబ్రోచు।ధారయాపరంధామ। తరుణమిదికృపజూపుమా।దురితములు తెగగోయుమా। ధారవనుచునీ మరుగుజొచ్చితి। కరుణతో వేగ కావుమిప్పుడు॥పరిశోడన॥

కీర్తన—శంకరాభరణము రాగం-ఆదితాళము.

కరివరదా।కరివరదా।నను।కనులజూచిభ। కాచుటయరుదా॥వో॥కరివరదా॥కరినిగాచినఘనుడవుగాదా।యట్టి।కరుణనామీదరాని। దేమివాదా॥వో కరివరదా॥శరణుశరణు కరిగిరివరదా।నీ।సరిదైవంబి ధరగలదా॥ వో॥ కరివరదా॥యేటికినాపైనీ కింతమర్మము। కపట। నాటకధరయిది నాదుఖర్మము॥ వో॥ కరివరదా॥కాలునినాకన్నుల పడనియ్యకు। పుష్పాలరామ దాసుని పాపమెంచకూ॥వో॥కరివరదా॥

ద్విపద॥ విషనరుశయనుని విభవంబులను-కొనియాడుచుతన కోర్కెలుదీరగ-తీర్థప్రసాదము తీసిలభించుక- నెప్పటట్లుతా నేగిభాగవత-మాళిగలనుతా మధూకరమును- భుక్తిజేసుకొని పురముపల్లెలను- తిరిగితిరిగి ద్రవ్యంబులుజేర్చియు-కాంచీనగరము గలుగుస్థళంబులు-జీర్ణోద్ధారణ జేశివడుగులకు-వేదపాఠశాలలువేయించి- వడుగులందరికి వస్త్రంబులును- ద్వాదశిదినమున తదియ్యారాధన-మాణిక్యవరదునకు నుంచిగంధమును-చక్కగగాచిన చిక్కనిపాలును- కమ్మనిపరిమెళ తమ్మలంబును- శాశ్వతంబుగా జరుగగజేశి- దీపప్రకాశ దివ్యదేశమును-వరమునాజ్ఞచే వైభవంబుగా- గోపురమంటప కొలనులాదిగా-పటుతరంబుగా బాగుపరచియు-నిత్యారాధన నిరాటంకముగ-జరుపగదలచి శాశ్వితంబుగా-మహాలక్ష్మిమను మాముడూరులో-అయిదువేలకును అరిధిక్రియముగ-కొనివిడిపించెను కొంతభాగము-యిట్టిమహాత్ముని యెరుగకకొందరు విప్రులుసుందరి వేశ్యయొక్క-తెకు-ధనములొసగియీ ధన్యునిజెరుపగ-నిశికాలంబున నెలతనుబనుపగ-నాలాగేయని యబలవెడలియా-దారినిగాచి ధన్యునిరాకను-కోరుచుండగను కోవెలనుండి-దంతివరదునికి దండముజెట్టి భజనజేశిమెయ్ బడలికతోను-వరదవరదయని వంటరిగాను-వున్ననిలయముకు తిన్నగరాగా-చేరియువతిబల్ చేష్టలుచేయగ,

కీర్తన—కమాసు రాగం-ఆదితాళము.

ప॥మాధవపరిశోధనసేయకుమా। నామనవిని విసుమా॥ మాధవ॥

అ॥వేదవేద్యనీపాదయుగళమును। పాదుగసమ్మిసభక్తుండగునను॥మాధవ॥పతితుడనీచుడపాపినిఖర్మిని । సతతమునినునే శరణుజొచ్చితిని॥ మాధవ॥ ఉదరముకొరకు నెయుర్వినరులకొల్చి । మదనజనకనినుమరచితినని యుఖ॥మాధవ॥యేలచలముకరుణాలవాల। పుష్పాలరామదాసుని పాలించుమి॥మాధవపరిశోధనసేయకుమా॥

ద్విపద॥తల్లి నీవెవరు తగనిదు ర్వార్త-తెల్లబల్కె-వవ్వ యెవరనుకొంటివి-పొమ్మునీవుమా గొండుబల్క-కిను - అండజగమనునియుండజేరుడు అమిత సుఖంబులు సందజేయును- కానవిరహములకాయంపిలను పాడుజేశెదవు పణతియుఖనుయా-శాశ్వతసుఖముల సంపాదింపుడు-తచ్ఛసుఖములను తూలబోకుడు-తనయునిపగిదిగడలపవలయునను-అనిబల్క గనాయతివ బెదరితన-యొడలువడకగను యుర్విని సాగిలి - బడితనువన్నింపగవేడుకొనుచు-విప్రులవద్దికి వేగమెవచ్చి- జరిగినసంగతి చక్కగదెల్పగ- వినియుందరునది విస్మయమంది దిగులు జెందమున దీనతనొంది-యేమిప్రమోదను లేతెంచుసకో-అనిమదిగుందుచు సందరుజేరి-వినయముతో వేంకటాద్రిస్వామిని కొనియాడిరి నేనొదువలులేకను-యింతటిఘనుని య్యాలనుగానమని-సంతసించిరి సర్వజనంబుల-అంతటనాగే యర్ధరాత్రిని-వరములనొసగెడి వరదరాజులు సుపర్ణునిపై తాసొంపుతోనెక్కి- వేగంబునయా వేంకటాద్రికడ కేగినెదుటను నెంతోసొబగున - దేదీప్యంబుగ తేజరిల్లుచు - వరభక్తునిగని వైరముడియునా- కొంకటిజేయుమని యొనరబల్కి-తా-సద్రుస్యుడై య్యెను - అంతటభక్తులానందముతో-మెలుకువజెంది మేదినిసురుడు-సలుగడలనుతా కనుగొనినదిలో- కరివరదుని కల్యాణగుణములు- వినుతింపుచును విశ్వమోహనుడు- వాంఛించినయా వైరముడియును- చేయఘనముతన చేతనులేక- చాలవగచియుఖ స్వామిభాగమని-భక్తప్రియుడగు పాపినేనికుల-నిమ్మయనాయుని నమ్మిసహాయము-సమ్మివైరముడినయముననజేయ - తంబురకరతాళంబుబట్టుకొని- చెన్నపురమునకు చేరిముదంబున - పుణ్యపురుషులకు పురుషోత్తముని- కథలుజెప్పిమది కరుగజేశి-కైంకర్యపద్ధతిని కనుపరచియుతా-రోజుకుపది రొప్యంబులును-చేరుసంతకు నుజలపానాదులు- సేయకవైరాగ్యంబు జేసుకొని- యిరువదివేలకు హెచ్చుగ మణులును-పోగుజేసెనువిబుధులుబొగడగను వరగుణినిగ్గగు వైరముడియును-

చేయించెడుతరి జనులుబొగడగను - యెరుకజేశెదనుయెల్ల రువినుడు - పుడమిలోనుగలపురములకెల్లను- వేయుమడుంగులు వేట్క—గల్గిన-చన్నపురంబున నున్నసకలరు -పండితపామర బాలవృద్ధులు- వేంకటాద్రిభక్తులవై భవములు యెరిగియుందురేమనిజెప్పుదును-వొకదినంబునొయ్యారవరదుని- కైంకర్యములకుకడువేగంబున సాయంకాలము సంచినె త్తిసంకనుతగిలించుక-వెడలిరిప్రీతితో వేంకటాద్రులు-అంతలోననా యగ్రహారమున వునికిగల్గిన వుర్వీసురుడు తా-వేగవచ్చి వేంకటాద్రిస్వామిని-కనుగొనిమ్రొక్కి- కడువినయముతో-విన్నవించెమా చిన్నపాపయు- గర్భవేదనతో కష్టమొందుచు-నున్నదిస్వామి కన్నదిగాదు-నాల్గుదినంబులు సలిగితమందరు- వేరుపాయము వెతకనుబుద్ధి-దోపదుమీపద తోయజములను - నమ్మినామన నారాయణుడనే - యేమిసేయనే నెరుగుదునిలనా-భానుపడెడుశ్రమ బాపుటకునునే-మంత్రసానినా తంత్రవాదినా-భగవంతుడుమీ పాలిటుండవలె- గాకనావలన కాగలకార్యము - లేదు నవనిలవ లేశమైనను- అనుచునానతియ్యవనీసురుడును - స్వామిమీరిటుల సాయించినమే-మేమిసేతు మెలనాగ్రశమలకిల-అనుచుకండ్ల నశ్రులధారలు-యిల జారగపెదవులచప్పరించుచు- పలుకగభక్తులుపరమకృపనుయా- ధరసురవరునికిధైర్యముజెప్పి - యొనరుతులసిదళి మొక్క—టియొసగి - పొలతికడుపు పొక్కి—లిపైనిడుడు-వరదునికృపచే వరకుమారుడు- త్వరగనుబుట్టును తోయజనేత్రికి-పుట్టెడుబిడ్డకు పెట్టుడుపేరును-వరదరాజులని వైభవమలరగ - సని ప్రియంబుతో నానతిచ్చిన - ధన్యోస్మీయని తడయకవెళ్లి - నాజ్ఞప్రకారము నాచరించెను - తత్క్షణమునయా తరుణికిబుట్టెను - పుత్రభాగ్యము భువిజనుల్వొగడగ- చిత్రముగనుగొనిచేరువనుండిన - వృత్తములందరువుబ్బిగంతులు- వేయుచుమరియా వేంకటాద్రులను- పొగడిరెల్లరుపూర్తిగనప్పుడు- పిదపగొన్ని దినంబులకునుయా-వరదరాజులకువైరముడియుచే - యించిముగిశెజగదీశుడుమెచ్చగ-అద్దపుపెట్టెలో నణుకువపరచి - నగరముచుట్టు నాల్గుదిక్కు—లును-వూరేగించిరి వొనరగనప్పుడు మంగళనాదము మహిని చెలగగ - మీటెని గలమరి బోటులెల్లను- నీటనివీధుల నిండజల్లుచు - రంగవల్లులును రమణీయంబుగ- బెట్టిరివీధుల దిట్టతనంబుగ-నారికేళపంచ ధారసహితముగ-నారగింపునను అందిచ్చిరిమరి-కర్పూరార్తిలు కానుకలొసగిరి - వరదరాజుగుణవైభవంబులు-కొనియాడిరితా కొదువలులేకను - వేంకటాద్రిస్వామిని వేయివిధముల-వినుతించిరిభువి వివేకవంతులు-మరుదినమున మధ్యాహ్నవేళను - కదలి

రప్పుడు కంచినగరముకు-నాదటవరదుని యస్తితురగములు - వాంఛెహ్వాన భములు పొనరగ వెడలెను-కొల్లిచామరాల్ గొడుగులుమెరయగ - భేరిదుం దుభులు బోరునమ్రోయగ-దివిటిమత్తాపులు దిశలువెలుగగా- సదరగదిక్కు లు నదుర్వేటతోనాకాశమరయ-నాకాశబాణముల్ చిత్రవిచిత్ర- నక్షత్రబాణముల్ కన్నుమేరకును-కనుపడుచుండెడివెన్నముద్దబాణముల్వేల్వేలుగ- విడుచుచుబురుసులు విధవిధములుగా- పొదబాణంబులు త్సదలసంటుచు - బుసలు గొట్టుచు దిశలుబెదరగ- మొగిసెనుకోట్లకు మెక్కువలగుచు - పొగగప్పెను భూమండలమంతయు బ్రాహ్మణజనములుబారుదీరగా - వేల్పుబానిశలు వేట్కతోడను-అభినయముగ నాటలునాడగ-సంగీతమేళములు చక్కగజేయగ భక్తజనులతో బహువిధములను- వేంకటాద్రిస్వాములు వెనువెంటను- భజన జేయుచు పరవశులగుచు-సోవుచుండగని పొగడిరందరు-శ్రేష్టతరంబగు చైత్రమాసమున-పున్నమరోజున బుధులునుతింపగ- నఖిలజనులుగని యానందించెదు-అళగిరికిని జే యతివైభవమొందూరుసప్ర వుచ్చవమోయనగను-కంచి నగరమున కల్గినవీధులు-వూరేగింపగ వూరివారలు- పుణ్యాజనులు కర్పూరార్తులను-కానుకఫలములు ఖండశర్కరల్-ఆరగింపౌన గ్భందరికొసగిరి- చందనపుష్పముశర్కరపట్టీలు విసనకర్రలను వేలకొలదులుగ-విత్సలవిడిగా యిచ్చిరప్పుడు-నగరమెల్లడల నానాఘోషతో - వూరేగించియు వుచితలగ్నమున- వరదునిసన్నిధి వలగొనిజొచ్చి-యత్యద్భుతముగ నతివేగంబున - కాళయుక్తి వచ్చరగరుడోచ్చవ వైశాఖశుద్ధవర-పున్నమదినమున దివ్యపురుషునకు - తిరుమంజనము తిరుప్పావడెయును-దినుసువారిగా దోసెలిడ్డెనుల్ - తేన్తొళవడలు పట్టిచందనం-పరిమెళంబుగా వినియోగించిరి- విబుధులవెల్లను వైరముడప్పుడు-వరలగ్నంబున వరదునిశిరమున-వైచిరిభక్తితో నలుగడలునుయా నాల్గువేదములు- చదివిరిబ్రాహ్మణ జనములప్పుడు- వరదునిశిరశ్రీ వైరముడినిగని-పరిపరివిధముల బ్రస్తుతించిరి-విబుధవినుతులౌ వేంకటాద్రులు- ఆనందాబ్ధిని మునింగితనదు-తనువుమరచియు ధరపైప్రవాలి- తెలివిదెచ్చుకొని దేవరాజుని సహస్రనామముల సన్నుతిజేశి-తీర్థసహితముగ తిరుత్తుళాయిని- పొంది మెడనుమరి పూలదండతో- భజనజేశెను పద్మనాభుని,

క॥ దినకరకోటిప్రకాశ। యినవంశకులప్రదీప యిభరాడ్వరదా। మనమునమరువకబ్రోవుము । ఘనముగపుష్పాలరామ కామితనామ॥

క॥ ఆగమవందితరఘువర। వేగంబుననాదరించు వేడెదభువిన। న్నేగతి జేశిననీవే । న్నాగతిపుష్పాలరామ నతజనప్రేమా॥

కీర్తన—సావేరి రాగం-ఆదితాళము.

ప॥ యింత వేడుచున్నతీసుంతకరుగ రాదా౹దంతిరాజవరదా॥ సంతరింతువని చెంత జేరితిని చింతదీర్చినను శేషగిరీశ బ్రోవుము॥ యింత॥ మునుద్రుపదసుతాదుల గాచినయట్టిమూర్తివిగాదా౹ యా౹ ఘనులగు కౌరవులను కరుణింపగ లేదా॥ అనుదినము నను నను సన్నుతిస్తున్నానని కొనగరాదా॥ నాతో వాదా॥ యిం॥ దాసుల పాలిటి దాసముగనుగన్ను దోసిలొగ్గలేదా౹వో౹ వాసవనుతసను మోసబుచ్చకను౹ దాసుడనే కాదా॥ ఆశించినసను గాసిబెట్టకదయ౹ జేసి బ్రోవుసంతోషమునను॥ యింత॥ జాలము జేసుట మేలుగాదువో పాలకడలిశయనా౹ యిఖ చాలుచాలుజగతిలో జన్మలింక నేలు౹పంకజనయనా॥ బాలచంద్రసమసౌధశ్రీలోల౹పుష్పాలరాము దాస పాలతాళజాల॥యింత॥

స్వామి పాదము॥ సన్నిధి పలుగాని స్వామికి మొక్కి-నిలయమునకును నిశ్చలము తులై- వెండోటి వేగమె నవ్వుచు బడిటికి చేతను బడితెచ్చింపగ- నాచ్చిమారులను సక్కగనుపచ్చి-విప్రవనితల వేడుకయ్యానుక-ముద్దియలిరువరు వద్దజేరుకొని వరద రాజులను వైదికుడియును- తిరునాళ్ళగా జేయుము మాకును- అనిబలికియు తా మనసున్నలైరి- మెలుకువజేంటి మేదినిసురుడు- యెవ్వరుగానమె యివియేమనుచు-ఘూర్ణిల్లగా బోలునసుచును- నాచ్చిమార్లకును నవరత్నంబులు- దిగధిగమనగను దిశలుమెరయగను - పదనాకొండువేల పర్యంతంబును-మెప్పటట్లు యేర్పాటుతోడను-చేర్చికిరీటముల్ చేయింపగమరి-యాదటనొకనా డగ్రహారమున-బ్రహ్మవేత్తలగు బ్రాహ్మణులుండెడి-ప్రధమశాఖ ప్రఖ్యాతిజెందిన వీధిని వెలువడి వేంకటాద్రులు- మధ్యాహ్నమునకు మధూకరమును-మెత్తుకొనుచుతా నేగియింటికి- తెచ్చినసాదము దేవరాజునకు-అతి ప్రీతినితా నర్పణజేయగ-వింతయొకటినే విన్నవించెద-సత్యంబనుచును సర్వజనులును-నమ్ముకొనుడు నారాయణుండగు- విష్ణుమూర్తియా విగ్రహారూపుడు-పుల్లమందుతా నొల్లనిభావము - తెల్లంబుగను తెలియునటులతన-తలయుద్రిప్పుకొని తానుండగను-భక్తుడుగనితన భావంబునను-తత్తరబడుచును తరలిభూసురోత్తములకుజరిగిన వునికిదెలుపగ-నత్యాశ్చర్యము లందిమనము నను- విగ్రహ మెక్కడ విసుకుటెక్కడ- భ్రమయెగానియిది ప్రత్యక్షముగా-దనుచుకొందరార్యులుబల్కగను- యెన్నడుహరియిటులున్నదిలేదని- స్వామి వేంకటాద్రులుసాయించిన-అందరుగుమిజే రన్నమునెత్తి-విచ్చిజూడగను వృశ్చికమొక్కటి-చచ్చిబడుండగ సర్వరుజూచి-అహహాయనితా మద్భుతమొం

దుచు-కొంణమిడియని కనుగొనివాండ్లు-పాలుఫలాదులు బహుత్వరితముగా। తెచ్చియువేగమె దేవరాజులకు-నారగింపుజే శానందంబుగ-భక్తశిరోమణి బడలికదీర్చి-యింతటిఘనుని యిలనుగానమని-సన్నుతిజేసి సకలరుగూడుక_ అంతవేంకటాద్రయ్యగారును-ఆకోటము ల్లఖిలరుజూడగ-కేడియమందిడి వేడుకగాను-పట్నమెల్లడల బహువాద్యములతో-భవనగోష్ఠితో బహువిభ వముతో-యూరేగింపనా యుత్సవంబును-చూచుజనులును శుభవాక్యంబులు-ప్రస్తుతిజేశిరి బహువిధంబుల-కిర్వారాత్రైబు కానుకలిచ్చి-కరివరదుని కల్యాణగుణములు-పొగడుచుమదిను ప్పింగి-మరియూ-ఘూసుయులగు వేంకటాద్రిపుణ్యాని-భక్తికిమెచ్చి పరమానందము-జెందిరింతలో జనసమాజము-పిదపభక్తులెద ప్రీతిచెలంగగ-మునుదినమునకొక మండపంబున-నెపలకనప్పుడు పదిలంబుగను-యిప్పియిరుగడలను యూరిజనులతో మస్తకమునయిడి హస్తిగిరికిని-చనివేగంబున సకలపుబొగడగ-నాల్గువీధులను నాగతునగములు-గొడుగులుచామర కొల్లుబిరుదులు-మకరతోరణ మహాదాచార్యులు-సన్నిధికర్తలు స్వాములందరు-దాశజనములు తెగువాద్యములతో వలగొనికరిగిరి వరదరాజుల-సేవిరిరువరుకు దివ్యంబుగ-దుందుభుల్బొగడనా దుందుభివచ్చర-కార్తికపున్నమ కాలంబునను-భువనమోహనునకు భూనీళలకును-పెరుందేవితల్లికిని పెరియాళ్వార్లకు-తిరుకచ్చినంబికి తిరుమంగమన్ననకు-యతివరాదులకు నతులితభక్తిని-తిరుమంజనము తీవ్రమతీర్చి-దివ్యతళిగెలు దినుసువారిగా-ఆరగింపౌన ర్చందరుబొగడ-వరదరాజప్రియ వల్లభలకును-వైరముడినితగు వరలగ్నంబున-సమర్పించిమది సంతోషింపుచు-భక్తశిరోమణి పాదంబులగల-గెజ్జలరవములు ఘల్లుఘల్లనగను-గంతులువేయుచు వింతమిరగను-ఆనందముగా నాడుచుపాడుచు-కనులభాష్పములు గ్రమ్మగ-చొక్కుచు-మెయిమరచియుతా మేదినిప్రాలగ-పరమపదమునకు పైనముగొనిరని-పలువిధముగను బలుకగజనములు-అంతలోనఅఖిలాండనాయకుడు-భక్తునికినితా ప్రజ్ఞయొసంగిన-తెలివిజెంది తేవప్పెరుమాళ్లను-సహస్రనామములసన్నుతిజేయుచు-సన్నిధిజుట్టును: జ్వాలాతోరణ-యుత్సవంబుగని మెచ్చుచుమదిలో-పక్షిగమనుని బాడుచునప్పుడు-బోరుగుప్రసాదము ప్రీతిగచేకొని-అండజగమనున కంజలినొసగి-తిన్నతిన్నగా పున్నపునికికిని-చనిశయనించిన సర్వశరణ్యుడో-అఖిలేశుడుయా అస్తిగిరీశుడు-స్వప్నమందు సొంపుతోనే తెంచి-భక్తుడనికొక పరమార్థమునే-మెరుకజేయనే తెంచితిచక్ర-లాంచనములుబహు వాంచ

తోడను- యురుభుజములగురు పిడజేయించుక- అరుళిచెయిలుమది సభ్యసిం ప్రము-తనిశికొన్వాళ్లకు యెతియాశ్రమమును-పొందగలవిలను పొలుపొంద గను-అనుచుబలికితా సదుర్మడై య్యాను- అంతవేంకటా ద్రయ్యాగారును- జా గ్రతనొంది శెచ్చరలేసి- వరదునిక్రుపకును వాచ్చల్యమునకు- అచ్చెరువొందు చు యచటియార్యులకు-యెరుకచేయ వారెల్లనప్పుడు-వైష్ణవధర్మము వర దరాజులు- కృపజేసెనుభువి కొదువలేకను- కావ్రుసమీకిక కాగలకార్యము- మానసమెక్కడ పూనియున్నదో-వారిచెంతను వడిగనుబోయి-తీర్చుకొండు బహు శీఘ్రంబుగను-అనుచుపెద్దలెల్లానతియ్యగనె-అతిశాంతులై నయా అగ్ర గియమణనాళ - జియ్యరుసన్నిధి చయ్యనజేరి - వరనుడుకలలో వచ్చిజెప్పిన- విధములన్నియును విన్నవింపగా-వినియతిపతియతి విస్మయమందుచు-భక్తుడ నీయెడ పరమదయాళుడు- దయయుంచినందుకిదె దర్శనీయము- అండజగమ నుని యాజ్ఞచొప్పున - జరుపుకొనుటయు సత్యమనుచును - పలికినపలుకులు భక్తులువినుకొని-స్వామిదాసునికి సమాశ్రయణము- చేసియేలవలె శరణాగ తుడను- అనిదన్నములిడి సందుకుతగిన-సకలసామగ్రీ సంగ్రహించియా- చా ర్యసన్నిధిని సమర్పింపగ-జియ్యరునాటిని చయ్యనచేకొని-వేగవతికిజని విమల తనుండై-తీర్థమాడిబహుదివ్యతరంబుగ-మఠముకుజేరిరి మడితోనప్పుడు-అంత స్వామి చిరాసనస్థులై - అఖిలభాగవతు లందరుజూడగ- భక్తులబిలచియు పరమప్రీతితో- కరమునందు కంకణమునుగట్టి- తాపపుండ్రముల్ దాసనామ మును-మంత్రయాగమను మహాపంచసంస్కారంబులతో గారవించిరి-యం తటభక్తులు యానందముతో-పవిత్రుడై తిని బహుకాలమునకు-అనియందరికిని అంజలిజేశి-గురుసంభావన కొదువలేకను- సకలవిబుధులకు సంభావనలు-స మర్పించిరి శక్తికొలదిని- అంతస్వాములు ఆనందముతో- తదియారాధన తద్ద యుదీర్చుక- తిరిగిరియప్పుడె తిరుమాళిగలకు- అంతటభక్తులు ఆచార్యులశ్రీ- పాదతీర్థను పాదరేణువు- తళిగప్రసాదము తద్దయుగొనుచు- తిరుమంత్రద్వ య చరమశ్లోకము-ఆచార్యులయెడ నర్థముల్‌వినుచు-ప్రబంధసంతయు ప్రభ లతరంబుగ-నభ్యసించిరా చార్యసన్నిధిని,

గద్య॥ శ్రీవిష్ణుభక్తాగ్రగణ్యులగు శ్రీవేంకటాద్రిస్వాములవారి దివ్యచ రిత్రంబున నిమ్మహానుభావుని జన్మకథనంబును అయిదారేండ్లప్రాయంబుల కెల్ల హరిభక్తి గలుగుటయు నాసమయంబున పరమభాగవతోత్తములైన తూమునృశింహ దాసులవారే తెంచుటయు వారిచే తంబూర గెజ్జె తాళం

బులుం బడయుటయు తత్ప్రసాదంబునం భద్రాచలంబున కేగుటయు శ్రీరామభద్రుని నేమసంబున రామకోటి లిఖించుటయు తత్పురవరంబునంగల బ్రాహ్మణ సమాజనంబులకు సంతర్పణం బొనర్చుటయు అత్తరివిడచి కాంచీనగరంబు ప్రవేసించుటయు గరుడోత్సవదర్శనకుతూహలులగుటయు వరదరాజులకు పెరుందేవితాయార్లకు శాశ్వతపుష్పకైంకర్య పసముంచుటయు తద్దినంబున సర్పదష్టుమగుటయు తద్విషంబు భగవంతుని తులసీతీర్థంబుచే విమోచనంబగుటయు శాశ్వతచందన కైంకర్యంబు జేయుటయు ఆచంద్రతారకముగా వేదపాఠశాలయుంచుటయు దీపప్రకాశుల దివ్యస్థళ జీర్ణోద్ధారణయు తత్సన్నిధి ఆరాధనాధిక్రియలకు మానుడూరుయను గ్రామంబుదీసియుంచుటయు బ్రాహ్మణప్రేరితంబై వేశ్యాయువతి వేంకటాద్రిస్వామికడకేగి యవమానమునొందుటయు యిలగల కాలము ప్రతిద్వాదశిని శ్రీవైష్ణవులకు తదియ్యారాధన జరుగునటుల జేయుటయు సాక్షాత్ సర్వేశ్వరుని శయ్యాగృహంబునకు చిక్క నిపాలముదున్న పరిమళంబులుగల వీడెముమొదలగు భోగ్యంబుల శాశ్వతంబుగ జరుగునటుల జేయుటయు దేవరాజులకు దివ్య రత్నమయంబగు వైరముడి జేయించుటయు వృభయనాచ్చిమార్లకు నవరత్నకిరీటముల్ రెంటిని సమర్పించుటయు కాంచీనగరంబునంగల దివ్యదేశంబుల జీర్ణోద్ధారణంబు జేయించుటయు అస్తిగిరీశుని అనుమతంబున సమాశ్రయసంపన్నులగుటనాదిగాగలది ప్రథమాశ్వాసము సంపూర్ణము.

ద్విపద॥యిప్పగిదినుండు నెడయింకొక రేయి-నిద్రాపేతులై నిద్రింపగను-
పన్నగశయనుడు పరమపావనుడు-పదియాళ్వార్లు పాడినపుణ్యుడు కావేటి
తీర కస్తూరిరంగడు- వేదమూర్తులౌ వేంకటాద్రులకు- శేషతల్పుడై సేవనొ
సంగి- దాసుడనీవొక తగుకైంకర్యము-చేయవలయునని చెప్పవచ్చితి- ముద్దు
గులుకునొక ముత్తువళయము-యుండెనిప్పుడది యొగిజీర్ణంబై పోయెమరొక
టి పోలుపొందగను- మౌక్తికంబులకు మారురత్నములు- చేర్చిసుందర శ్రేష్ఠ
తరంబుగ- పాండియన్ కొండె పరమకిరీటము- చేయుమనుచుతా చెప్పియరి
గెను- అంతటభక్తులు అదరుచులేచి- దిక్కులుగనుగొని దిభ్రమజెంది- కలను
గన్పడిన కస్తూరిరంగడు-అరిగెనతనిచర ణంఘ్రిద్వయముల-పట్టుకోనైతి భా
గ్యహీనుడను-అయినకొదవ లేదప్పరంగని-నేమనంబునా నేర్పుకొలదిని-జరు
పగవలెనని చయ్యనలేచి- దినకృత్యంబులు తీవ్రమెతీర్చి- సన్నిధికినిజని సర్వేశర
ణ్యుని-కరివరదునితన కనులగనుంగొని- పెరుందేవమ్మకు ప్రదక్షిణముజేసి-శ్రేష్ఠ

వంబుచే స్తుతించితీర్థము- మంజకాపుసుమరిప్రసాదము- చేకొనితల్లికి శరణాగతులను- జేశియనంతము చెచ్చరవెడలి తిన్నతిన్నగా చన్నపురమునకు- చేరిమదినిబహు శ్రద్ధభక్తితో- సన్నిధిమలం గళ్లనుతిరిగి - పత్సనైన బంగారుతోడ- నొమ్మచ్చుజేశిమరి వాసరసప్పుడు-స్వామిశిరమునకు సరివడవేమో -యిడిజూడకగా నిందులోమణులు- చెక్క-గూడదని చెచ్చరవెడలి-దక్షిణరంగ స్థలమునకునుతా-తరలవలయునని తగుజనములతో-పాదచారులై పట్టణపల్లెలు- నదులువనంబులు నానాస్థలములు- దాటుచురంగని స్థలసమీపమున-దొంగలకిరవగు త్రోవయందున లాలికుడియూరని త్సాలరాత్రిలో-సత్రమునందలిశయనించుకొని-యుండనంతరే మొండమరిగెను-చోరులుగుమిగొని నేరుచురాళ్లను- విసరుచువేసిరి వేగంబునను-అంతటభక్తులు అందరుగుమిగొని-ముచ్చుజనులు యిపుడొచ్చిమసలను-నచ్చకేడ్చినను రంగనిముడిని-ఆక్రమించియిపు డరుగుదురనుకొని-దిగులుడెందమున దీనతనొంది-భగవంతునితమ భావంబునను-నిలుపుకొనియపుడు నిద్రలేకను - జాగరూకులై జగన్మోహనుని - వేడుచునుండెను వేంకటాద్రులు,

క॥ నాపాలిధనమునీవని।నీపాలిటబడితినాను నెపమెన్నకురా। కాపాడసమయమిదెనను । శ్రీపాపుస్వాలరాను శ్రితజనప్రేమ॥

క॥ వటపత్రశయనపీడతి। కుటిలుడననిమరచినావో కుండలిశయనా। పటుతరముగనినువిడువను । భటుడనుపుష్పాలరాను భవ్యసుదామ॥

కీర్తన—ఖ్యాగ్ రాగం-ఆదితాళము.

యేమిసేతునేను। యిఖనోర్వలేను।స్వామి। దయతోనను।సరగున।నేలవలెను॥ యేమిసేతునేను॥ సంతతమునిన్ను।శరణుజొచ్చితిసన్ను। సంతరింపగవలెను।చరణమునమ్మినాను॥ యేమి॥ దిక్కెవ్వరులేదు।దీనరక్షకనాదు।పక్కరావదేమోనాదు।పతివాడ।నికిమీదు॥ యేమి॥ దివ్యమంగళకారా। దీనరక్షకధీరా।యెవ్వరు।లేదురారా।యిపుడె।నన్నేలుకోరా॥ యేమి॥ తామసామదేల।స్వామి।పుష్పాల।రామదాస।పరిపాల।రఘుకులవరబాల॥ యేమి॥

క॥ శోదింపకనసుచోరులు। బాధింపగవచ్చినారు బహుత్వరితము। నాదిస్థగిర్బో వెడలిన । నీతింపుస్వాలరాను నీరజధామ॥

కీర్తన—ఖ్యాగ్ రాగం - ఆదితాళము.

ప॥ ఇదిమంచిసమయమయ్యా। రంగయ్యా। యిదిమంచి॥ వో॥

అ॥ మదనజనకనాదు మనవివినవేమయ్యా॥ ఇది ॥ పన్నగపతిశయనా। నను। కన్నడసేయకబ్రోవు। కమలదళనయన॥ ఇది। కోమలమేఘశ్యామ। నను।

ప్రేమతో పాలించ। తామసమేమి। రిపుభీమ॥ ఇది॥ కస్తూరిలలితఫాల।పర। వస్తావనుచుకోరి। ప్రస్తుతించితి। నన్నేలు॥ ఇది॥ మర్మముంచకుమిఖను। వో। నిర్మలరూపనినను। నిజముగ। నమ్మినాను॥ ఇది॥ ముందుభక్తులనుగాచిన।మూర్తినీవనీ। సుందరచరణమునా।డెందమున। నిల్పితిని॥ ఇది॥ తరుణమిదియెరమ్మి। యూ। ధరలోపుష్పాలరామ। దాసుల। వరములిమ్మి॥ ఇదిమంచి॥

కీర్తన—శుద్ధవరాళి రాగం- ఆదితాళము.

ప॥ రంగారాజయిందురారా।శ్రీ॥రంగ॥ అ, రంగాగరుడతురంగా మతంగభయభంగా।కరుణాంతరంగరారా।శ్రీ।రంగా॥ చ, నీరదనీలశరీరా।నిగమసంచారా। శ్రీచిత్తచోరరారా।శ్రీ॥ రంగ॥ జాంబూనదామయచేలా।సజ్జనపరిపాలా।కరుణాలవాలరారా।శ్రీ॥ రంగ॥ పన్నగశయననీ చిన్నిపాదములనా। కన్నులనొత్తుకొందురారా।శ్రీ॥ రంగ॥ సుందరశ్రీప్రణవ।మందిరవాసనీయందే।మరులుకొన్నరారా।శ్రీ॥ రంగ॥

ద్విపద॥ అహిరాట్శయనుడు ఆదిదేవుడు- ముద్దులుగులికెడు మోహనరంగడు- భక్తవత్సలుడు బహువేగంబున - పలచినవారితో పాళిగానివలె- సయిన్యము జేర్చుక సత్రపువాకిట- వెలుగుదివిట్లతో వేలకోలదులుగ- ఝూంఝూంమనిబహు సందడిజేసుక- వచ్చిచేరిరి వైభవములతో- కన్నగాంచ్రడగని కష్టతరంబని- యరిగిరంతట హరిభక్తుండగు - వేంకటాద్రియు వేగమెలేచి- వచ్చినఘనుని వద్దనుజేరి- జరిగినసంతి సాంగంబుగను - యెరుకజేశిమ మ్మేలినరంగడు- పంపెమిమ్ముమా పాలిటికిప్పుడు- బ్రతికినామన ప్రభువనేపిమ్మట - ఘుడియకసందరు చక్కగనిద్రయు - పొందుమీకు వేరొండుభయంబును- వుండబోదుమే ముందువరకును- అనివీట్కొల్పిన అందరుగూడి- తనువుమరచియుతగనిద్రించిరి- వుషత్కాలమునపురగశయనుడు- మాయరంగడు మటుమాయంబుగ- అరిగినాడువీ రందరులేచి- కనుగొననొక్కడు కానకుండిన- అత్తరివాసుల సందరిజూచి- రాత్రివచ్చిన రాజకుమారుడు- యేమార్గంబున నేగెనుయనిరి అదివినివారును ఆశ్చర్యముతో-పిచ్చితనంబున ప్రేరితులై తిరి-రాజులెక్కడ రాణువులెక్కడ-కలవరమామది కనుగొనుడింకను- యిలనుపాదజా డించుకకానము- అనిపలికినహాశ్చర్యమొందుచు - కలిగినసంగతి కలిగినట్లుగ-యెరుకజేయవా రెల్లరుగనుగొని-భక్తులభక్తిని భక్తవత్సలుని-కరుణయుగనుగొని కడువినయముతో- భక్తులపదముల పడిసేవించుచు- పాదకానుకయు పదిరూపాయలు- యిచ్చిరిచేకొని వచ్చుచుండగా- యెండ

నుతగలి గుండెలెండుచు దప్పికతోడను తత్తరబడుచును పోవుచుండనొక పు
ష్పవనసమీపముననొకకోలను పరికించియందు స్నానజపాదులు సల్పి వేగ
మున వచ్చినవారల వంటకంపడచి వటవృక్షముదిగువనుకూర్చుండి దేవరాజ
పెరుంబెదవ్రులకప్పుడు కదళీఫలాది కములనర్పించి ఆశేషము తా మారగించి
యా పాదపము చెంత పడుకొనబోవగ వనరక్షకులా వైష్ణవులగనుగొని స్వా
మిమీరుయిట్టు సాపడకుండా పడుకొనుటేమీ బడలికతోడను అనిపినయము
తో అడిగినవారల కనుగొనిస్వామియు కపటములేకను తమ వైరాగ్యము తద్ద
యు దెలిపిన అయినస్వామియిదో అగ్రహారము శ్రీవైష్ణవులగు శ్రేష్ఠజనులత్య
ట నున్నవారుమిము కన్నయప్పుడే మధూకరమిడి పరిభుజింతురు యిక్క
డికదియును యిరుఘడియలు దా నుండును మిక్కిలి యుండ నేరదు అనుచు జె
ప్పిరి ఆనవాలుతో అనిపినివచ్చిన యావ్రులందరు స్వామి మీరుక్షణ శ్రమము
బుచ్చుకొని పోయిరండుమరి ప్రొద్దుపోయిడిని అనినొక్కచుపీ రందరువలికి
న వెడలిచనిరిబహు వేగంబునను అంతనెండ నరఘుడియమారము త్సనగను
మిక్కిలి శ్రమమైకోచిన మరలటకును తా నుదినితలంచియు కండ్లుమూసిక్ష
ణ కాలముపరకును యెన్నుచుపిదపను కన్నులు తెరచి చూడగ దాపున సుంద
రముగను వనతటాకములు వకుళవృక్షములు అశ్వద్ధనింబవట మగరువృక్షము
లు నాగపున్నాగయు నారికేళములు కదళీచూతము ఖర్జూరతరువులు తింత్రి
ణి చెంపక దివ్యవృక్షములు పుష్పవనంబులు పొలుపొందుచును పక్షులు జేశెడి
బహు నాదంబులు విప్రులుజదివెడి వేదఘోషములు వినికనిమదికెని వేట్క మీర
గను దాపుజేరినే తరలదలచితిని అనుకొని తెంపుతో అగ్రహారమును అంటి
యుండుమరి గుంటజలంబున కాళ్లుచేతులును కడిగికొనుచును మధూకర
ముకు మహదాచార్యుల యిట్లు కేగవారెదురుగవచ్చి కులగోత్రంబుల కు
శలములడిగి భాగ్యుల మైతిమీ పాదసేవచే రంగడుమము రక్షింపనుదల్చి
పంపెనుమిముమా పాలిటికనిరి అనిబహువిధముల నాదరించుచు మధూక
రమును మనోహరంబుగ యిడిరీట్లొక్కప్పిరి యెల్లరు ప్రియముతో అంతటభ
క్తులా అన్నముకేకొని వనమున జేరియు వరదరాజులకు ఆరగింపౌన ర్యాత్మ
తృప్తియు చేసికొనుచుబహు శీఘ్రంబుగను వచ్చిరిమునుజను వటముదరికిని
అదిగనుగొనియును అచ్చటివారలు యిదేమియింతలో యెట్లేగివచ్చితి రను
చడిగిరితమ ఆత్మజనంబులు వినుడు నేనుబహు వేగంబునను చనిచనివిప్రులిల స
దనంబులను కనుగొనిమధూకరంబతివేగ గైకొనిభుజించి కదలివచ్చితిని అని

జెప్పినవిని వనపాలకులు - యాశ్చర్యముతో నగ్రహారము - వేయివచ్చుటకు బ్రొద్దుపోవునే-మాబోటులకు మామూలుగను యెంతోస్వామిజెప్పినది నేచెంచి నను- ఝామయొక్కటి సరిపడియుండును. అయినను తోజను అగ్రహారము- ఆనవాలును యచటివిశేషము-నెలవింపుమనిను జెప్పలపంపెను వినియెదనని వారు విన్నవించిరి- అదివినిభక్తులు ఆహ్లాదముతో . యగ్రహారముయొక్క నామ ములును-వనములుకొలనులు వటవృక్షంబులు-యెల్లనుదాని దెల్లముగాను వినియుండరుమది విస్మయమంది- చిత్తజజనకుడు శ్రీమేనుడు అహిరాట్ శ యనుడు అద్భుతచరితుడు భక్తులకబడలిక బాపనుదలచి అగ్రహారము యగు పడజేశి-మధూకరమును మరినొసంగిరి. అటుగాకున్నను అగ్రహారము-వినిక నియుండము విశ్వసించును-అట్టివిశేషము లగుపడజెప్పిరి ఐనయగ్రహారము మనకుదెలియజే-యనుచుభక్తుల యడుగులపైబడి-యొక్కలేచిమరి ముకుళిత హస్తులై - స్వాములువారు సామాన్యులుగారని - వేయివిధంబుల వినుతులుజేసి- చనిరప్పుడుతమ సదనంబులకును. అంతటభక్తులు ఆనందముతో . తనవెంటవ చ్చిన ధన్యులందరిని-అన్నముత్వరలో నారగించుడు-వేపలనేటికి భుజగశయ నుగన-అనగనందరు నతివేగంబున-ఆకలిదీర్చుక అందరు లేచి-వెడలిరియప్పుడు వేంకటాద్రులతో-త్వరగాజనియా తోయజనేత్రుడు- కుండలిశయనుడు కువ లయపాదుడు- అండజగమనుం డాపద్బాంధవు- దనాదరక్షకు డాదిదేవుడు- పరవాసుదేవుడు పంకజగర్భుడు-సర్వరక్షకుడు సర్వశరణ్యుడు రమాలోలు డౌ రంగనాథుడు-వున్నరంగనుస కొప్పారగను చనిజేరిరియొక ఝాము రే త్రిని-భట్టరుమొదలగు పరమాచార్యుల - వద్దజేరిబహు వందనములతో-స్వా మియొకప్పుడు స్వప్నంబునను-వచ్చిజెప్పిన వరకిరీటము-తెచ్చితిననిముడి తెర చిజూపిరి-కనుగొనివారలు కడుసంభ్రమమున-మొత్తిజూచికను లొత్తుకొను చుయిది-రంగనిముడికిని రమణియ్యంబుగ-నుండుననుచుమది నుచ్ఛహించుచు- వుదయమునందా వురగశయనుని-శిరమునయిడిమరి సరిజూతముయని-అతిభ క్తినితా మందరులేచి- సన్నిధికేగిజని సర్వశరణ్యుని- కన్నులారగని కరువుదీర గా-భజనజేశెను బహుసంతసమున,

క॥ మరచితివోనను గావక । బరువడినేగానునీదు పదసేవకుడక । దు రితములబాఱదోలుము । ధీరవైపుస్వాలరామ దురితవిరామా॥

కీర్తన—ఖమాస్ రాగం-ఆదితాళము.

సేవగలిగెనేమా। శేషశయను॥ సేవగలిగెనేమా॥ సేవగలిగెశ్రీదేవ

దేవుడో । భావజజనకుని భవ్యచరిత్రుని॥ సేవగలి॥ అజరుద్రేంద్రాద్యమరవరులుసదా । నిజముగకొలచెటినీరజనాభుని॥ సేవ ॥ అండపిండబ్రహ్మాండంబెల్లను । నిండుచుయొక్కడై యుండువానిపద॥ సేవ॥ ధరణిపుష్పాలరామదాసులబ్రోతునని । బిరుదువహించినపరమపవిత్రుని॥ సేవగలిగనేడూ॥

కీర్తన—ముఖారిరాగం - రూపకతాళము.

ప॥ నారాయణనీపద।సలిసములను నెరనమ్మితిమది॥ అ॥ వేరెవ్వరివేడనునిను।వీడనునీవాడను।శ్రీమ।న్నారా॥ చ॥ నీలఘనశ్యామానీకేలాచలమేలా। యింత।జాలము జేసుట మేలా।జలనిధికన్యాలోలా।నారా॥నీరజదళలోచనభవనీరధిభయమోచననగ। ధీరుడవనికోరితికడ। చేరితినన్నిధిజేరితి। నారా॥ సామజభూధరధామ సజ్జనజలనిధిసోమ । ప్రేమలుమీరగమున్నే ప్రియముగనమ్మితినిన్నే । నారా॥

కీర్తన—హింమస్థానికాపిరాగం-ఆదితాళము.

కావేరిగర్భనివాసా।శ్రీశా।కావవె।శ్రీరంగేశా॥వోకావేరి॥అ॥యేవేళనినుసేవింపనను జేయు। భావజజనకమహానుభావవో దేవ॥ నీవేతల్లి వితంద్రివి గురుడవు। దైవంబనినేభావించితిమది॥ కావే॥ పన్నగశయన । ఆ । పన్నజనశరణ్యా।కన్నడసేయకకరుణతోబ్రోవుము । నిన్నువినాగనేనితరమెరుంగను। నన్నేలుమివో।నారదాదివినుత॥ కావే॥ మాధవమదుసూదన।హరికేశవ। మదనజనకమరువకనన్నేలుము।మేదినిపయిబహుబాధలబడితివో।శ్రీధర । ననుపరిశోధనసేయకు॥కావే॥ బాలచంద్రసమఫాలకనకమయచేల। సుజనపరిపాలసుసీల। నీలవర్ణనీపాలబడిన । పుష్పాలరామదాసునిపాలించుమీవేళ॥ కావే॥

కీర్తన—కమాసురాగం - ఆదితాళము.

ప॥ వేగరారాయిందు భోగీభోగశయన॥ అ॥ జాగుజేసేవజేరజలనిధిగంభీరధీర॥ వేగ॥ చ॥ పంకజచరణనేనింకనోర్వగజాల।శంకసేయకనావంకకిటురారశౌరి॥వేగ॥ స్యామసుందరాకారస్వామిపరాకేల। నీమముతోడుతనేనిన్నేనమ్మియున్నవాడ॥ వేగ॥ దంతిభూధరవాసయెంతో నమ్మియున్నానా। చింతదీర్చరాదా సాంతారంగశుభాంగ॥ వేగ॥

ద్విపద॥ తీర్థశఠకోప తిరుత్తుళాయిని-చయ్యనచేకొని శయనించిరిభువి - తమతమనెలవులతానుందరును - మరుదినంబున మజ్జనమునకై - కావేటికి జనికాలోచితములు- తీర్చికొనుచునుదిగ్గునలేచి- యణ్ణాకన్మొదలగు నాచార్యులతో-సన్నిధిలోజనిసకలేశ్వరుని-విశ్వరూపాధివిభవము లెల్లను-వరుసతోగను

గొనివరకిరీటవు మ్మెచ్చునె త్తి-వొయ్యారరంగని శిరమునయిడనది-సరిపడియుం డినసరిసరియనియాస్వాములందరు-చేతులుతట్టుకచలరేగుచును- పెరుమాళ్లకు ప్రణమిల్లుచువెడలి - యాదినమెల్లను యచ్చటనుండి- యఖిలాచార్యుల యనుజ్ఞచేకొని - చెన్నపురికిని తిన్నగతిన్నగా- పెక్కుదినములకు పట్టముజేరి- పరవాసుదేవుని భారంబనుచు యెంపగాలివానెదనుతలచక తిరిగితిరిగి-తిరువీధులెల్లను పత్సలురవలును బంగారంబులు - కుందనరేకులు కుసుంబిగుకెంపులు- అందుకుతగిన ట్లర్థసంగ్రహము - నేబదివేలకు నెచ్చగజేర్చి పూనికొండసంపూర్తిగజేయగ - మధ్యమణికినొక మరకతంబును- చిక్కకినుబహు చిక్కులబడుచు-సర్వజనంబుల సాహుకారులను-అడిగియడిగిపుడి యాలచటజెంది యెచటజిక్కునో యేమిపాయమని-తలచిమదినిబహు తత్తరబడుచును- నుండగమరియా యండజగమనుడు నిండుమోదమున కొండగురుతువలె-దాసునకును తా దర్శనమొసగి- భక్తుడనీపిటు పరితపించుట నేల నేల బంగాళి దేశమునవర్తకవీధిని వరకుమారుడౌ-మాధవదాసుని మందిరంబున- యినుపపేటియందితరులెరుగకను-పెద్దలదినముల పెట్టియున్నది - అదియుమీరుయిపుడడుగ నంపుడు-వచ్చుననుచునా వైకుంఠేశుడు జెప్పియరిగెను వొప్పమిరగను మెలుకువజెంది మేదినిసురుడు-స్వప్నమంతయును సొంపుతొతలచుక - కాశిదాసుడను ఘనపుణ్యునకును-యెరుకజేయవా రేమివిచిత్రము - అనుచుమదినియత్యాశ్చర్యంబుతో-చెన్నపురంబున నున్నప్రభులలో - పెద్దవెంకట సామినాయుడు - అప్పాసామిరా జనుపుణ్యాత్ముడు - మణవాళ్ నాయుండను మహాత్ముడు - జేరికొందరిని జేర్చుకొనుచుశ్రీ- హరిజెప్పినయా ఆనవాలును-పచ్చకుగలిగిన పరిమాణమును - వ్రాసియుత్తరము వైభవంబుతో- పలుభద్రమును శీఘ్రమె జేసి-పంపిరపుడు బంగాళంబునకు-అంతటనక్కడ అధికారులతో-మాధవదాసుడు మహానుభావుడు-క్రయవిక్రయ నిర్ణయముల జేయుచు - సతిధులకునుమరి యడిగినదిచ్చుచు - బంధుమిత్రసుత పరిజనంబులతో-సల్లాపవాక్యములు సల్పుచునుండగ - తపాలెత్తుకొని తలవరుడొక్కడు- వచ్చిప్రభువుచేతిచ్చినయాతడు-విచ్చిజూచియా యచ్చుతుమహిమను - మెచ్చుచుపసిచరులెచ్చరించిసతి - లక్ష్మీభాయనే లలననురమ్మని- పేటికదెమ్మని ప్రియులకెదుటను-తాళముదీసితపాలునందున- వ్రాసినగురుతువరుసదప్పకను- రవలముత్యాలనురమణియ్యంబుగ - విచ్చిజూచియీ విచిత్రమేమి-కనుబడలేదికనులకెప్పుడు-దొంగరయుండుటచోచకుండెను-యెవరీమరకతమిందునుంచిరో- యనుచుతన

మదిని యాశ్చర్యపడగ-నదిగని యచ్చటియాప్తులందరు మీపెద్దలిడిన మేటిధనం
బిది-రంగనికనియతి రహస్యంబుగ-మరుగుబెట్టిరి మాధవుడిప్పుడు- కావలెనని
యొక కాకితంబును-వ్రాసిబంపెను వైభవములరగ - తడవేలనుయీ తక్షణం
బున-పంపుడనుచుయా పచ్చనెత్తుకొని-పెలమదించిరి వేలురెంటికి- సంతసమ్మ
రియార్యులబిలచి- వుత్తరవాక్యము లొసరగదెలిపి - హరికిప్రీతిగా అనేకవిధ
ముల-పానకమునువడ పప్పుపాయసము _ ఫలపక్వంబులు పంచామృతమును-
వొసగిరప్పుడాయ్యారరంగని-వుండిగట్టియా కుండలిశయనుడు - నుండుదిశ
నుతా దండముబెట్టి - బంగిద్వారా పైపిలాసము - మద్రాస్ కోర్ నూర్వా
డివీధిని-కాశిపాసుగనిక-వరదుని సద్భక్తశిరోమణిభాగవతునకు - వేంకటాద్రి
చే వేగనిమ్మనుచు-వ్రాసినక్క-డివాదిలిప్పడికి- చేరెనుభంగి శ్రేయస్కరముగ-
వేంకటాద్రికిల వేయివిధంబుల-అంతరంగలో అధికులుగూడి-విచ్చిజూచియా
పచ్చనెత్తుకొని-లచ్చిమగనికని వచ్చెనుయనుచు- పాడుచురంగని పాకడియక
కొకడెకు-పొదిగిజూడసది పొంకమైయుండగ-సంతసించిరి సర్వజనులును- ఆ
యాభరణము లమరికజేశెడు-వివేకియగునా పిసబత్తుని-బిలచివచ్చను బిగిం
పుమాయని-చేతికిసిచ్చి సెలవొసంగిరి-అంతటనాతడు నతిరమ్యంబుగ - పచ్చ
నుముడిలోపదిలంబుగను-పొదిగెనందరికి పొంగుజనిపక-యింతలోననొకవిం
తజరిగెను-యెరిగించెదనే నెల్లరువినుడు- చన్నపురంబున చలగుచునుండెడు-
కృష్ణమనాయునిగుంటపద్దను-విప్రాలయమున విప్రసుతకును-బ్రంహ్మరాక్షసి
యు పట్టియుండగ-మహానిగల్గిన మంత్రవాదులను - వెతకిపిలచితా వేలకొల
దులుగ- శెలవుజేశవరి _ యలసియలసితా విశికివిశికిమది - వెతలగుందుచును
యేమిజేయనిక- నీబమ్మ అక్క నీ బోవదమియని - పొక్కుచుండగా అన్నబిక్షు
మునకవసరంబునో-బ్రహ్మవేత్తలగుబ్రాహ్మలిండ్లకు-చనె వేంకటాద్రిస్వామి
యప్పుడు - అన్నముగైకొని తిన్నగజనిచని-బ్రహ్మరాక్షసిప్రవేసించిన యిం
టికిజనమయిమంటలుగలిగి-కండ్లెఱ్ఱజేశియా కాంతనుజూచి- దుష్టగ్రహామా
తొలగుముదృష్టికి-అగుపడకముఖీ అవతలపొమ్మని- తరిమితరిమితన తనువును
మరచి-యుండగనచ్చటయుండువారలు దిగులుబడుచునతితీవ్రమెవచ్చి- విసురు
కర్రలతో విసరగలేచి - మధూకరమును నడితళువంబును _ జారిపడినదనిచ
య్యాననెత్తి-తళువములోని తళిగెనువదలి- స్థళమునకేగి స్నానముజేశి- తక్కి
నయిండ్లను చిక్కినయన్నము-తెచ్చిప్రీతితో దేవరాజులకు _ నర్పించితాము
నారగించిరి_యివియంతయును యెరిగినపెద్దలు-బ్రహ్మరాక్షసి పట్టియున్న

యా-చిన్నదానిజనకునిరక్షించి జెప్పినప్పుడు_క్షేమవాక్యములు యేకకంఠులై
యెల్లరువినగను - పరమభక్తులౌ పావనమూర్తులు_ హరిషడ్వర్గము లణచిన
ధన్యులు_బ్రహ్మచర్యమెడ బాయనినిపుణులు _ హరిపాదాంబుజ అమృతపా
నులు-వరదునిభక్తులు పరమపవిత్రులు_అనదగువీరి యనన్యభక్తిమహిమను - యె
రుకజేయమే మంతటివారము - స్వామి వెంకటాద్రియు ననన్యులు - యని
దలచకునీ యాత్మయందును _ వేగజనునుని నెదిరిపోటుక . పాదంబులబడి
ప్రార్థింపుచును - సుతయునుప్రదవను సౌఖ్యదవిదమును-నీనయవాక్యములవిన్న
వింపుము_ అనుచు జెప్పువారినుసగనాలకుడు - మరుదినంబు మధ్యాహ్నకాలము
న _ వడలీసదోట్లో-సి పరమభక్తులౌ - స్వామియూ రోధనసమయమప్పుడు
చనిదండంబులు సాష్టాంగంబుగ _ సమర్పించిలేచి సన్నుతిజేయుగ - యేమిని
మిత్తముయే తెంచితిరి- యిక్కడికిని మీరుదిరుగరాకుడ - అనివెంకటాద్రియా
ర్యవర్యుడు - అడుగగవారలు అంజలిహస్తులై - స్వామినీమమమా సంక
టంబులు _ కూతురుగంటిమి కొడుకులులేకను - పెండ్లిజేసితిమి ప్రభలంబు
గను - భర్తయింటికి పంపియుండగను _ బ్రహ్మరాక్షసి పట్టుకొన్నదని_
మంత్రతంత్రముల నరిమంత్రంబుల_తీర్థయాత్రలను దివ్యౌషధముల-సంతర్ప
ణాది సకలములనరసి - ఎన్నిజేయనవి యెల్లవ్యర్థమై - మానముసందణు
మాత్రప్రజ్ఞయు- గలుగమికనితా కంపముండుచు- వనితనుదోట్కొని వచ్చి
యింటను-వదలిపెట్టి పోయిరిమావద్దను-యేమిసేతుమిఖ మెట్లుభరింతుము-
అడిగినవారల యభీష్టరీతిని- యర్థమిచ్చినా మనుమానింపక- సెలవుజేసియిల
చెడిపోయితిమి-పూర్వజన్మకృత పుణ్యమెట్టిదో- పుత్రీశోకమెడ పూనియుండ
గా- విధిలిఖించెనూ విధివశంబుకో-కావునమీరు మాగర్భచిచ్చును- చల్లార్చ
నుగల సత్పురుషులరు- అనుగ్రహించిమా యాత్మజనిప్పుడు_ కడతేర్చతగిన
కరుణానిధివి_ అనిమొరలిడగా సఘర్వణాదుల- నెరిగినవాడనే నిటులబల్కె-
దరు_తెలియన్నిమనుజుని తెలిసినవాడని_పలికెడిదియు నొకప్రజ్ఞగాదు-పొండ
నుచుతిన్నగా నాసతియిచ్చిన- సతిపతులిరువరు సాష్టాంగంబుగ- శరణుజేసి
యో స్వామిమీకృపను- పోవుగ్రహమనుచు బుద్ధిబుట్టెను- యెటులనైనమము
నేలుకొనవలయు_ననగభక్తులాసనమున చిరునవ్వొలయగ లేచి-యుత్సాహం
బున తీర్థముతులసియు-తీవ్రంబుగను తెచ్చియిచ్చి-యిదిదేవరాజుని పాదతీర్థ
శ్రీపాదతులసియు_ననుభవింపమరి యఖిలకలుషము_లడగునుగ్రహ పీడాదు
లునశించు_ననిచేతికివ్వ నవ్వధూవరులు-కొని మోదంబున కొమార్తైకడకును-

త్సనివేగంబున చపలాక్షికిని- యొసగబోవనది యొల్లననుచును_ పరుగిడవారలు పట్టిభద్రముగ_పంటిసందున బలత్కారముగ_నుంచినంతనా యువిధయువుడేలతన_మేనునుమరచి మేదినిపైబడి_మూర్ఛనొందియా ముదితకొంతసేపటికి_తెలివిగొని బహుజనులుజూడ_చిత్తమునందున శిగ్గువొడమగ-పయ్యదకొంగును బాగుపరచుకొని-కురులనుజేర్చియు కొప్పువెట్టుకొని-వడిగాతల్లి వద్దజేరుకొని-దినదినంబునకు తెలివిదెచ్చుకొని-వుభయుయిండ్లకును వుచితంబుగను-నడుచుచునవలావణ్యముజెంది - వుత్రలాభమును బొలుపొందగను_ అప్టైశ్వర్యం బమరియుండెను-స్వామివేంకటాద్రియు సహాయమని_సర్వజనులును సంతోషించిరి- అంతటమరునాటి మతివేకువను- రంగనిశిరుముడి రత్నకొండెయు-అద్దపుపెట్టెలో నణుకువపరచి-నగరమంత నానావాద్యంబుల_చుట్టుతిరుగగను చూచినవారలు-కానుకలనుబహు కర్పూరారైలు- యిచ్చుచురంగని కిదితగుననుచు-మెచ్చుచుభక్తుని మిక్కిలిబొగడిరి-వేంకటాద్రిని వేలకొలదులుగ-మరుదినంబుతగు నుందనమందు-పదిలపరచి పౌరాజనములతో-భూలోకవైకుంఠ పురమనిపొగడెడు శ్రీరంగమునకును శీఘ్రమె జేరియు-కరితురగములతో కాహళిభేరులు-సురటిగొడుగులను శుభవాద్యంబులు- మకరతోరణ మరిటెక్కెంబులు_ జియ్యాళులు రంగయ్యనిబొగడగ- వ్యాసభట్టు పరాశరభట్టరు-అధ్యాపకులను అఖిలభాగవతులు-తిరునారాయణ పురదివ్యదేశవైరముడికీసరి వైభవంబుతో-సరిబోదనని సకలజనులతో-వురగశయను చుట్టూరేగింపుచు_ సన్నిధిలోజని సర్వశరణ్యుని- పన్నగేశుపై పవళించుస్వామికి_ తిరుమంజనము దివ్యతరంబుగ_జేశజెనులకు నేవ్యంబుగను- అలంకారం బత్యద్భుతంబుగ- అలంకరించి యనేకవిధంబుల-తిరుపణ్యారముల్ దివ్యతళిగెలును_ విశేషంబుగా విడిచిరప్పుడు- సమర్పించిబహు సంతోషంబుతో- కస్తూరిరంగని మస్తకమునయీ- రత్నకొండెయూ రమణదాల్చియు_ స్వాస్తిపూర్వకముగ స్వామినిపొగడుచు-మస్తకమునతమ హస్తముజేర్చియు_భక్తవత్సలుని పరమదయాళుని-ప్రస్తుతించిబహు ప్రజలుజూడగను- తంబురకరతాళంబులబట్టుక- శ్రీరంగనాథుని ముంగలనిలచుక-గజ్జలరవములు ఘుల్ఘుల్లనగను- లజ్జవిడిచియా లక్ష్మీనాథుని-వేడెనురంగని వేదవేద్యుని,

కీర్తన—పున్నాగవరాళి రాగం-ఆదితాళము.

ప॥ నిన్నేకోరియున్నరారా। నీరదాకార। నిన్నే॥ అ॥ నిన్నేనేకోరియున్న పన్నగరాజశయన। మన్నించిప్రోవరా శ్రీమానినిచిత్తచోర।నిన్నే॥చ॥

కస్తూరితిలకముజారగా। కటితటమునకనకచేలముమెరయగా। మస్తక
మునదివ్యమాణిక్యమకుటము। శిస్తుగదాల్చినశ్రీరంగరాజనే॥ నిన్నే॥
రాకాసుధాకరాననా। సర్వలోకశోకమోహాబ్ధిశోషణా। రాకయిం
దాకపరాకుజేసేవునే। నీకేమరులుకొంటినీరజపత్రనేత్రా॥నిన్నే॥ కా
వేరితీరవాసా। కౌస్తుభభూషకలితమోహనవేసా। భావజజనకనీపా
దారవిందముల। సేవేకోరితిపరమపావనాకారనే॥నిన్నే॥

కీర్తన—కమాస్ రాగం-ఆదితాళము.

ఇంకావరిశోధింపకువరదా। యిదిమర్యాద॥ఇంకా॥అ॥ కింకర
జనముల। సంకటహరుడని। పొంకముతోనిను। పొగడుచునుండగ॥ఇంకా॥
చ॥ కమలదళనయన। ఖగపతివాహన। సనుయామిదియెనను। సరగున
బ్రోవుము॥ ఇంకా॥ పతితుడనీచుడ। పాపినిజఘాతను। గతినీవేయనినే।
సతతమువేడితి॥ఇంకా॥ శ్రీశఫుప్పాలరామ। దాసహృదయవాస। హా
సబుచ్చకముద్దు॥ మోమునుజూపు రమేశ॥ఇంకా॥

కీర్తన—సౌరాష్ట్రరాగం-అటతాళచాపు.

కోరివచ్చితినాదు। కోదవలన్నియుదీర్చు రంగశాయీ॥ఓ। కారుణ్యపూ
ర్తిని। కనులతోజూడు శ్రీరంగశాయీ॥కోరి॥నీవెతలితండ్రనినిజముగనమ్మి
తిరంగశాయీ। నీదు। శేవనాకొసగుము। శేషశయన శ్రీరంగశాయీ॥
కోరి॥ అప్పనాతప్పులు। చెప్పతరముగాదురంగశాయీ। రం। గప్పన
న్నిప్పుడే। తెప్పునదరిజేర్చురంగశాయీ॥కోరి॥ ఉభయకావేరిని। శుభ
ముగనెలకొన్న రంగశాయీ। మీ। శుభదహస్తము జాచి। అభయమి
చ్చిబ్రోవురంగశాయీ॥కోరి॥ అజహరపూజిత। అమరేంద్రాదివందిత
రంగశాయీ। మీ। నిజభక్తులతోజేర్చు-నీరజనయన శ్రీరంగశాయీ॥
తామసమిఖసేయ। తగదుతరుణముయిదే రంగశాయీ। నా। స్వామి
నీనగుముద్దు। మోమిటుజూపు శ్రీరంగశాయీ॥కోరి॥ పంతముసేయను।
పగవాడనానేను। రంగశాయీ। నే। నెంతనినినుతింతు। యింతనిర్దయ
న శ్రీరంగశాయీ॥కోరి॥ సరసిజచరణుని। సరివేల్పులేరని రంగశాయీ।
నీ। మరుగుజొచ్చితినయ్యా। మర్మముంచక కావురంగశాయీ॥ కోరి॥ అ
త్రిజనులమున్ను। అరసిబ్రోచినట్టిశ్రీరంగశాయీ। నెంతో। ప్రార్థిం

మునన్నిపుడు । పాలనజేయు శ్రీరంగశాయీ॥కోరి॥ పగవానివలెనన్ను।
పరిశోధింపకుము శ్రీరంగశాయీ। నో। నిగమగోచరనిన్నే। నిజముగ
నమ్మితిరంగశాయీ॥ కోరి॥ ఎక్కడబోసునా। చిక్కడబావు శ్రీరంగ
శాయీ। చే। దిక్కులేనినన్ను। మక్కువతో బ్రోవురంగశాయీ॥కోరి॥
ఈసమయంబున। మోసము సేయకు రంగశాయీ। బహు। గాశిజెంది
నిన్నే। దోసిలొగ్గితిని శ్రీరంగశాయీ॥కోరి॥ కనకమయసుచేల। ఘనక
స్తూరిఫాలరంగశాయీ। యిఖ। జననమరణములేక। జగధీశనను బ్రో
వురంగశాయీ॥కోరి॥మేలౌతులసివన। మాలధరించినరంగశాయీ।పు।
ష్పాలరామదాసుని। పాలించునేడు శ్రీరంగశాయీ॥ కోరివచ్చి॥

రగడ॥ సర్వజనులుగని సంతోషింపుచు - ఆర్యజనులుగనియానం
దింపగ - శ్రీశఠగోపము శ్రీపాదతులశియు - తీర్థసహితముగతిరుమాల
యును - స్వామిసన్నిధినిసాయించగను - అతిభక్తినితామందుకొనుచు
ను - ప్రణవాకారము ప్రదక్షిణంబుగ - చనవిమానముకుశరణుజేశియు
చిలుకమంటపముననిలచిభక్తితో - పరవాసుదేవునిబాగుగగనుగొని - సద
నమునకుతాసంతోషంబుతో - వేంచేసెనుమరివేంకటాద్రియు - వేకువ
లేచివేగముతోడను - కావేటికరిగికాలానుష్ఠానము - తీర్చితిరుమణియు
దివ్యతరముగ - కోవెలకరిగికోమలాంగియా - రంగనిరాణి నిరమణికి
ల్యాణిని - యతివరానుజనుయతిశేఖరుని - కారిమారకుమారునిగరుడు
ని - సేనేశులగనిసేవించుచు - గర్భగృహముననిర్భరమతితో - నతివిన
యంబున నంజలిజేయుచు - చనిగనుగొనెనుసర్వశరణ్యుని - తిరువడి
తిరుముడి తిరుమేనియును - పురగేశునిఫణాలున్నతంబును - భూనీళ
లనుపొందుగగనుగొని - నాభికమలముననళినజుజూచుచు - కనుగవలను
జలకణములుదొరుగగ - పెన్నిధిగాంచినపేదచందమున - ఆనందాబ్ధి
నిమునింగిదేలుచు - పరిమళరంగనిపాదద్వంద్వము - కనుగొనిమరలనుకా
ళ్లురాకను - తనువుమరచియుత్తరపడుచును - మెల్లమెల్లగాయిల్లుజేరి
తన - యుల్లములోపలతల్లులిరువరుకు - రత్నకిరీటముల్ రమణీయ్యముగ
జేయ యత్నించి - చిత్తమురంజిల - ముద్దులరంగని మోహనాంగుని -
వద్దసేరిపదవనజాతంబుల - తద్దయుమదినిడిధ్యానముజేయుచు - ఐయ

లువెడలివడిపట్ణము జేరియు-చెన్నపురంబుననున్న ప్రభులను - పిన్నపె
పలను బీదసాధులను- అందరి మెడలను తొందర జేయుక- రువ్వ మొదలు
రూపాయలవరకును- చిక్కిన ద్రవ్యము చక్కగ జేర్చుచు - యెండయు
గాలి యెరుగక వీధుల- దినమిప్పగిదిగ తిరుగుచునుండగ- నొకదినంబు వై
శాఖమాసమున- కత్తి యెండ మైకాల్చుచుండగను - చెప్పులు లేకను
చెమటలు జారగ - అడుగు భువినియిడ యతికష్టంబుగ - రామానాయుని
రాజవీధిని- అరుగుచుండ తనకంతరంగుడౌ- అప్పాసామిరాజను మహా
త్మ్మవలె- రంగేశుడు యారాజవీధిని- యెదురుబడియు స్వామిమి యింక
సు- ఆరగింపునకు యాలస్యంబని - అడుగగ నప్పుడు అయిదు శుభ్రముల
దొరికెను కడమయు దొరక లేకను - తిరిగితిరుగాములు తృతియ్యామవ్యేను
అని ప్రత్యుత్తరమానతిచ్చిరి - అప్పాసామిరాజది మొగలుకొని - యెండ
మేనితగిలుండనీకను- గొడుగు పట్టుకొనికొన్నిండ్లకును- వెంబడిజని మరి
విత్తమంతయు- దొరుకునంతకును తోడుగనుండి - యనుజ్ఞగొని తా అరి
గెనుయింటికి- అంతటభక్తులు అతిశీఘ్రమున- సదనము జేరి సంతోషము
తో- వజ్జనమాడి మాధవునకును- ప్రార్తిగినప్పుడు పూజలొనర్చి- తీర్థము
పుచ్చుకదవ్యతరంబగు - తంబూరయుకరతాళము లెత్తుక - ముత్యాల
పేటకుముదమందుచునూ - తమశిష్యులు తామందరుగూడి - అప్పాసా
మిరాజను మహాత్మ్మని - యింటికిజనిరేకాదశి భజనకు - అంతట నాయ
ప్పాసాంరాజును- వాడలు తెలియకను అడలుచుపడకలో - జ్వరవేదన
చేశ్రమలు పడగను- కనుగొని భక్తులు కారణమేమి- పగలెల్లను నాపక్క
తోడుగా- నుండితివింతలో నొడలికి నేమి- యని భక్తులు నత్యాశ్చర్యము
తో- నడుగగ నప్పుడు నతడనెమటియు - తలవాకిలి నేదాటినేటికి- ఐదు
దినంబులు అయినది స్వామి- యిట్లుండగనే నెప్పుడు మీతో- వచ్చితినని మ
ఱి వలుకగ నప్పుడు- భజనకు వచ్చిన బహుజనంబులు - వినగ నప్పుడు విశ
దంబుగను- జరిగిన సంగతి సాంగంబుగను - తెలియజేసియా దేవదేవుని-
భక్తవత్సలుని పరమదయాళుని- కరుణాసముద్రుని కామితఫలదుని - మ
హిమలెల్లను మరికొనియాడుచు - భజనజేశిరి బహుసంతసమున- వేకు
వవరకును విడువక నప్పుడు,

కీ ర్తన—తోడి రాగం. ఆది తాళము.

చక్కనిదయగలస్వామి వనుచు నే। చాలనమ్మితినయ్యా॥ అ॥ నిక్కముగ నీపదసీరజములు నే। నెరనమ్మితినయ్యా॥ చక్క॥ చ॥ సుందర రాంగ నీమందహాసమోమిందు జూపవయ్యా। కందువమీరగ కన్నులగన గోనికడతేరుదునయ్యా॥ చక్క॥ వేదవేద్య నను ఖేదమెంచక ను నాదరింపవయ్యా। సాదరముగ నీదాసజనులతో సఖ్యముగూర్పుమయ్యా॥ చక్క॥ అదరము నకరిభూధరమందున సమరనుంటివయ్యా। శ్రీధరమీదయగలిగిన భువిని ఖేదములేదయ్యా॥ చక్క॥

క॥ మోసము సేయకు శ్రీధర। దాసుడనేపట్లనైన దయరక్షింపన్। నీసరిదైవము గలదే। దాసుఁడు పుష్పాలరామదానవభీమ॥

కీ ర్తన—కమాస్ రాగం. ఆది తాళము.

మోసము సేయకు మునిజననుత నామ। ముద్దులరామ॥ మో॥ అ॥ ఆశతో నీపాదమాశ్రయించిన నన్ను। గాశిబెట్టకుమి కకోసలపురవాస॥ మో॥ శరణనువారల కరుణతో బ్రోచెటి। ధీరవని విని నీమరుగుజొచ్చితిని॥ మో॥ ఘనవనధిశయన కరుణతో గావుమా। మనమున నిను యనుదినమును నమ్మితి॥ మో॥ ధరలో పుష్పాలరామదాసహృదయవాస। తరుణమిదియె నను దయ జూడు జగదీశ॥ మో॥

సీ॥ భక్తితో నీనామ భజన జేసెదనంటె దారపుత్రులవాంఛ వదలనీయదు। ఉపవాసముల చేత శుచితుడయ్యెదమంటె తగనియాకలి నన్ను తాళనీయదు। తీర్థయాత్రల చే కృతార్థుడయ్యెదనంటె దేహపీడ్యాదులు తెగువనీవదు। దానధర్మముల చే ధన్యుడయ్యెదనంటె దారిద్ర ముల చేత దగిలినాడ। ఇట్టిజన్మంబు యిలనాకు యిచ్చినావు। కరినిగాచిన రంగేశ ఘనుడవీశ। రంగనాయకీమనోల్లాసరాఘవేశ। కలుషనిధినాశ రమ్యకావేరివాసా॥

కీ ర్తన—యమునాకల్యాణి- అట తాళము.

తరుణము బ్రోవరాద। దయతో రంగనాధ॥ తరు॥ అ॥ మరచుట మరియాట। మాధవ నాతో వాద॥ తరు॥ చ॥ పన్నగతల్పశయన। పంకేరుహనయన। కన్నడ సేయతగున। కన్నతండ్రి నరగున॥ తరు॥ కావేరిగర్భ

వాస। కాన్చనమయభూష। రావేయఘవినాశ। రాయిడిమేల శ్రీశ॥ తరు॥ తామసమిఖమేల। ధారుణిలోఫుష్పాల.।, రామదాసానుకూల రంగనాయకిలోల ॥ తరుణము ॥

రగడ ॥ పట్టిచందనం బహుజనంబులకు - వాసగిరిచేకొనివాయ్యనొయ్యనా- అరిగిరియిండ్లకుఅంతటభక్తులు-తమసెలవుకుజనిద్వాదశిపూజయు- దేవరాజుపెరుందేవితల్లికిని- జేశివెడలిబహుశీఘ్రంబుగను - కైంకర్యమునకు నైకదలి - యప్పటప్లిల్లరిండ్లకును యేగుచు ద్రవ్యము- చిక్కినంతకును శీఘ్రముగాను - భయనాచ్చిమార్లకువొమ్మచ్చియు- చేశిరత్నములచెక్కించియును- పదియునైదువేల్ పట్టుబడిగల- వృభయకిరీటముల్ ప్రాకేగింపుచు - కోటిజనులుగనిమాటిమాటికిని. నోటికొలదిముమ్మాటికిపొగడిరి- భక్తశిరోమణిభావమెట్టిదో- తలచినకార్యము తడలేకనుయిల- జరుగుచున్నదనిసంతోషించిరి - గ్రామప్రదక్షిణకాగనెమంచి- పేటికలోకిరీటముబెట్టుక- రక్షకజనులతోతక్షణంబును - దక్షిణరంగస్థళమునకరిగి- బహువాద్యములతో ప్రదక్షిణంబుగ- తిరువీధులనుతిరిగివచ్చిరి - కస్తూరిరంగనికాంతలిరువరుకు- సమర్పణజేశిసన్నుతించి- సొయ్యారిరంగడొయ్యారిశినడల - వెయ్యారుజనులిడుకుయ్యాలింపుచు- వేంచేశెనుతావేదఘోషతో- భక్తవరేణ్యులొపావరహితులు వేంకటాద్రిస్వామియు వేడుకనా- నందనటనమునాడుచుగంతులు- వేయుచుమిక్కిలివేలకొలదులుగ-మోహనరంగనిముద్దుమాటలతో-పాడుచుసోలుచుప్రణుతులుజేయుచు-పరమపురుషునిప్రాపుగలిగెనని - మదియుప్పొంగగమాధవుయేకాం - తోత్సవుత్సవమునేత్రోత్సవముగ- సేవించిమనసదీవించివెడలెతా - వసియించనుగలవరగృహంబునకు- ప్రతిదినంబునతిప్రాతఃకాలము- మధ్యాహ్నముమరిసంధ్యాస్థాలము- రాత్రిపగళ్లనురంగపురినిగల- గుళ్లగోపురాళ్వారాదులను- చనిచనిక్రమముగకనిసేవింపుచు - అనుదినమిప్పగిదనుభవించుచు- భక్తశిరోమణిపన్నుండుండగ - ముక్తిదాయకుడుమోహనరంగడు - భక్తవత్సలుడుపరమదయాళుడు- కుండలిశయనుడుకువలయనేత్రుడు- అండపిండబ్రహ్మాండనాయకుడు :- వేంకటాద్రిస్వామినివేలే

పి - మకరకంఠియను మహాభరణం - బొకటిజేయుటకువొప్పుకొని
తన- ధనబలంబుధారుడ్యబలంబును- మనోబలంబణుమాత్రంబైనను
లేనివాడలవలేశమైనను - అసిభక్తుడు తానాసతివ్వగా- వ్యాజమాత్ర
మునవొప్పుకొనీవు- సకలకార్యములుసానుకూలముగ - నెంవేర్చుటకు
నునేనుండెదను. అనిబలికియుతానదర్శుడైచని - సీతారాంబైరాగని
చెలగెడు - సిద్ధపురుషునివద్దనుజేరివో - విష్ణుభక్తుడావినుముకవాక్య
ము- చెప్పెదవినుమతిశ్రేయంబుగను- విమలకౌతుడౌవేంకటాద్రితో
ఆభరణంబొకటద్భుతంబుగా - చేయుమనుచునేచెప్పివచ్చితని- కాను
కగానుకడువేగంబున- వేయురూపాయలువేంకటాద్రిచే- తెచ్చిగమ్ము
యిలయీడేరుననా - భక్తిసికుబహుప్రభలంబుగను - అనుచునానతి
చ్చెదృశ్యుడైయెను- కనకశైలధమకస్తూరిరంగడు- అంతటభక్తుడుఅ
రితేచిమది - సంతసముందుసస్వామియొక్కమని - వెయ్యిరూపసుతనచె
య్యిరాక- యేనూరుమాత్రముయెంచియెత్తుక- భూమీసురునిపొడగ
నదలచి- వెతకివెతకికనిబెట్టినహామ్మని- పాదంబులపైపడిలేచియుతా
జరిగినసంగతిసాంగంబుగను- విన్నవించితాదెచ్చినపైకము. ఇచ్చినిలు
వగా- వేంకటాద్రులువేగమెనప్పుడు- హరితమకునుతామాజ్ఞాపించిన.
కైంకర్యపేరుకారణమునుదెలిపి - యిరువురురంగనిచరణముల్గొలు
చుక-వుదయమువరకునువురగశయనుని-గుణకథనములనుగణణముల్సే
యుచు- వుదయమైనతర్వాతనుభయులు-కదలివేగకావేటికేనరిగి- నిత్య
కర్మములనిరవేర్చుకను- భక్తితోరంగనిపాదంబులను. చిత్తమునందిడి
చింతింపుచునూ- విశ్వరూపవిభవంబులనెల్లను - కనులపండుగాకనిసే
వించుక- తమతమవునికికితామరిగిరి. అంతటనాదినమర్ధరాత్రిని-కుండలి
శయనుడుకువలయనేత్రుడు. ఈరేడుజగములనేలెడుధీరుడు- సనకసా
దిమునిసన్నుతపాదుడు-రమాలోలుడౌరంగనాధుడు. వైరాగ్యమున
బైరాగికడకును- చేరియేరనేచెప్పినరీతిగ - వెయ్యిరూపాయలువొ
సగక- నీవేనూటిని మాత్రముయేలయిచ్చితివి. అనికినుకనుతానాత్ర
పడుచును- వేత్రమెత్తితావేశివీపునా- కసరుచువోరికడమరూపాయ
లు- చెల్లించుముయిఖచెడిపోవకుయిల . అనిబెదరించిఅదర్శుడైచనె.
అంతటబైరాగదరిపడుచును- బెదరుచుగుండెల్లదరగలేచి - దిశలెల్లను

ద్రిష్టించిచూచియు- కనుగొన నెవ్వరుకానమెయనుచును - ఒడలియం
దుమరిబాడమినదద్దులు - తడవిచూచియిదితా గ్త్రిధ్వజుని- నేమనమను
చునుస్వామినిపొగడుచు- వేదమూర్తులౌ వేంకటాద్రి కడ- కేగుచుమది
లోయేమిజెప్పుదును- భూమిసురుడుతాబుద్ధితలంచునె- భగవదాజ్ఞను
భంగపరచితిని- అనిచింతించుచుయార్యవినుతుడౌ- స్వామివేంకటాద్రి
యుసన్నిధిని- చేరిరేయిజరిగినచరిత్రంబుల- విన్నవించెనువిశదంబుగ
ను - అంతటభక్తులంయద్భుతమొందుచు - పరమపురుషునిభక్తుండైతివి-
స్వామిసేవచక్కగకనుగొంటివి- పూర్వజన్మకృతపుణ్యఫలంబులు- చే
కూరెనుమీజన్మపవిత్రము- లామెనుయిద్దనరమరలేకను- అనిబహు
గతానభినుతింపుచు- హరినియమించినయగ్రజుంతయును- యెప్పుడిచ్చె
దరుయేదుపాయము- అననాభక్తుడు అంజలిసుస్తుడై- స్వామిమీరునా
సరసనురండు- అర్థమెల్లనాటంకములేకను - చెల్లించెదనిదో చేరువనుం
డెటి- తిరుచనాపళియనుదివ్యపురమునకు-అరిగిధర్మదాసనుసావ్కారి
తో- జరిగినసంగతిసాంగంబుగను - జెప్పిసంతసముప్పతిల్లగను - వెయ్య
తలలనాగయ్యపైని- నుండయ్యజెప్పినవెయ్యరూపాయల- కియ్యవల
శినదెంతోయంతయు- చయ్యనవేంకటాద్రయ్యకరంబున- ఇవ్వగభక్తు
లునవ్వుచుచేకొని- శ్రీమంతులిండ్లకునుశీఘ్రంబుగజని - యెరుకజేయ
వారెల్లరుతమతమ - శక్తికొలదినిస్వామికొసంగిరి - కన్నవిల్లునికన్న
తండ్రికి- వాత్సల్యముతోనరజేసుకొని - గొలుసులకేడియూచెన్న
పురంబును- చేరప్రభువులచెంతజేరుకొని- కావేరీతీరకస్తూరిరంగడు
మకరకంఠియనుమహాభరణము - చేయుమనుచునియమించిరియిప్పు
డు- పూనకవచ్చితీపురవరమునకన - అందరిడెందమానందమొందగను
వందలకొలదియువారిగనిచ్చిరి - రవలనుకొందరురాశిగనిచ్చిరి- పచ్చ
లుకొందరుభక్తితోనిచ్చిరి- సత్యచరితలుముత్యములిచ్చిరి- కుందనరేకు
లుకూలిమొదలుగను- ఇచ్చిచెచ్చెరనగచేయించగ- ముల్లోకగురుడునె
ల్లూరిరంగడు- విమానంబుతోవేడ్కమీరగ- అల్లూరివేంకటాద్రయ్యకు
నగుపడి- సల్లాపముతోతనసన్నిధిఖిలమును- యెల్లజెల్పితానేగెనుపిద
ప- భక్తులమేల్కాంచిత్తరపడుచును- వృత్తరరంగనియుత్తరవునుతా
నెత్తినియుడినసత్తమురంజిల - పంచస్థలనివాసుడైనపరవాసుదేవుని-

విమానంబునకుశిఖరములైదు-చేయవలయుననిచెన్నపురంబునవుచితభక్తులైయున్నతమదుప్రియ-శిష్యజనశ్రేణియందొక్కరు-ఆచార్యభక్తియమరినఘనుడు- భాగవతులలోపలసద్గుణుడు-శమదమాన్వితుడుసాదుజనాగ్రణి-వంగోలాదినారాయణదాసను-వారినిబిలచిశిఖరమునొక్కటిచేయింపుమనగ- భాగ్యమనుచుతాభక్తితోనొప్పక - గురువునాజ్ఞగొనికోరికెమీరగ: ప్రతిదినమొకరూపాయదొరకక -సాపడననుచునుశపధముజేసి- తిరిగితిరిగిధనమురువడిశేర్చి- నడిశిఖరంబునునయముగదీర్చిపదియునారుబంగారువన్నెతో- సరిబోలుననిసకలరుబొగడగ - సమర్పించియాశపథములోనే- అనేకకైంకర్యములుజేయుచు - నుండెనదిమొదలునుర్విలోనతడు- తక్కినశిఖరములొక్కరీతిగా- నాల్గునునవలావణ్యంబుగను- వేంకటాద్రిస్వామియువేగంబున- చేయించియుయిలజనులుబొగడగా- వేడుకమీరగవేంచేపించుక- వృత్తరపినాకివొడ్డుననుండెడు- పన్నగశయనునిబాలాలయమున- ప్రాణప్రతిష్ఠయుబాగుగనిలిపి - జీర్ణోద్ధారణజేసిత్వరితముగ - స్వర్ణకలశములుస్థాపితపరచిసంప్రోక్షణసర్వమునెరవేర్చి- విదితముగాతదియ్యారాధనయు-విశ్వమెల్లవినుతింపగజేశి- అహిశయనునిపదయంఘ్రిద్వయముల - మహిమలెల్లనుమతిలోదలచుక- చెన్నపురమునకుతిన్నగజేరి- యుండగనొకనాడండజగమనుడౌ- నిత్యకల్యాణుడునీరజనయనుడు- తిరువడందెనుండితీవ్రంబుగను- దాసునకునుతమదర్శనమిచ్చి-భక్తుడనీపరమాచార్యులునను- బాలాలయబంధనముననిలిపిరి- వారికిశిష్యుడవై నందుననిను- కోరిజెప్పితినికోవెలంతయు-జీర్ణోద్ధారణజేశివేగనను- శరవిడువుముగుణచంద్రయనుచును- అనిపలికియుతానగుపడకేగెను- అంతటభక్తుండాశ్చర్యముతో- నాచార్యులకిదియంతయుదెలిపి - తిరువడందెయనుదివ్యదేశమును-బూదత్తాళ్వార్ పుట్టుస్థళంబును- జీర్ణోద్ధారణచేయగదలచి - చెన్నపురంబునశ్రద్ధభక్తిగల- శిష్యశిరోమణియనుమహాత్ముడౌ-కల్లేపల్లెనరసయ్యదాసుని - కైంకర్యమంతయుకనిబెట్టుమయని - పైకమొసగిపైణముజేయించి - తిరునంతకునుదివ్య దేశంబున - వుండుచుపనులొనరింపజేయుడు-అప్పటప్పటికిఅర్ధముజేర్చి- పంపుచునుండెద

నువలుమాపులును-అనుచుటంటకనాయంతరంగులు-భాగ్యంబనుచును బయలుదేరియు- శీఘ్రంబుగనాదివ్యదేశమును - జేరియుండిబహుశ్రద్ధ భక్తితో- పూర్తిజేసిభువిబుధులుబొగడగ - ఆచార్యులయాజ్ఞబొప్పన- ప్రోక్షణజేశిపాలుపొందగను- నిత్యాకల్యాణనియమ్యంతెముగా- భక్తిసలిపితాబయిల్‌దేరియు- మహాబలిపురమహిమలుబొగడుచు- చిత్రవిచిత్రశిలరథంబులును- మొత్తరికేగినసత్రిగలచో- స్యంబులగలనితా పొక్కుచుమదిలో- తళశయానునికిదండము పెట్టి- ప్రసాదంబులనుప్రీతిగ చేకొని- సన్నిధిజుట్టిసకలఖిలములను- చెన్నుమీరగను చేయించియును సర్వకార్యములునిర్వహించియు- స్వస్తిశ్రీనుతావచక్క-గపొందీ- మకరకంఠిమేపూయనోయసుబు- చన్నపురిను [illegible] యు- సెన్నరంగనికితెచ్చినరవలను- కిన్నలాదగని కలవ [illegible] - సుకీసకిందరిసి మహాత్మ్యల్లోగడగ- ఆపువడి వలదయార్జించిద్రవ్యము [illegible] స్పసేచ్ఛగంగ స్పడుకోరిన- పొదిగిరవలనుపాలు [illegible] పాప్యలక్షాంతులుపెపెశ మనగన- రవలుకాంతులురా [illegible] లేవ సవ్య [illegible] లేకను ఆర్తిగల్గినపూర్తిగ జేశి- సుజనహై [illegible] శుభము [illegible] గముల- వెడలిభక్తులతో వేడ్కమీరగను- సప్పశమునవొప్పార నసన పె- సకలవాద్యములుసందడిజేసుక- నగరముజుట్టిసాల్లు [illegible] తలిగిరాగనధీమంతులుగని-మాధవునకుజేమర్యాద [illegible] మకరకంఠికనివ [illegible] సంగిరి- కానుకలనుబహుకర్పూరార్తులు- నారికేళములునటిసమ [illegible] కలు- చందనతమ్మలశర్కరాదిగను- గోష్టికొన [illegible] లను- వేంకటాద్రిస్వామిని వెయ్‌విధముల- వినుతించిరిపురవిబుధులెల్లను- మరుదినంబు నామకరకంఠిని-పెట్టియుండెడిక్షేత్రముగ- పట్టుకొనుచుపౌరజనములతో- ప్రభవవత్సరావణి నెలలోను- ఇందువారసంబంధమైనయా అష్టమిరోహిణియమరినదినమున- దుష్టజను [illegible] మా [illegible] కృష్ణుడుబుట్టినయట్టిదినంబున- రాయలుగట్టినరాయగోపురము- పట్టజేరుకొనివైభవంబుతో- సన్నిధిలోగలస్థానీకులకు - మొరుకి [illegible] యువా రెదురుగవచ్చి- మకరకంఠిసిమరికేడియమున - వేడుకమీరగ వేంచేపించుక- కాహాళభేరులుఘనవాద్యములు- బిసదుకొల్లుమజరితురగంబులు- విం

చామరములువేశ్యలువిసరగ-గొప్పతోరణాగొడుగులు మొదలుగ- ఆ వ్వరంగనికియతివైభవముగ- కర్పూరహారయునుకమ్ముకొనంగను-వ్యాసభట్టపరాశరభటరు- శ్రీరంగనారాయణజియ్యరును- ధోరరంగార్యులుకోరటుమణియరు - కందాడయణ్ణన్ ముందాడిరాగ - తిరుమేనికావల్ రామానుజజియ్యరు- అరయురాదిగాయఖిలరుగూడుక- ప్రబంధసేవయుప్రకాశింపగను - అధ్యాపకులును అరుళుచెయిలును- జియ్యాళులతోచేరిపఠించుక- ముంగలనడచుచును దమొందగనూ - వెనుకనిలచి వేదంబులఘోషయు- చెవులకుపండుగచేయుచుండగను - మకరకంఠినిమనములరగగని- తగురంగనికిదితగుతగుననుచును - యెల్లజనులువుల్లాసంబులతో- యెగిరిగంతులేమారకవేయుచు- బారుతీరియుభజనలుచేసుక- పోవుచున్నయాపుణ్యపురుషులౌ - వేంకటాద్రిస్వామినివేగమెగని- యింతటిఘనునియిలలోగానము- కన్నతల్లిగర్భముతానెట్టిదో- ఇతనికినిఖయిలజన్మములేవు- సతతమురంగనిస్వరూపమితడే - అగుననియందరుతెగువతోబల్కుచు - కస్తూరిరంగనికర్పూరారతు - లిచ్చుచుపరిమళపచ్చకర్పూరము- ప్రకాశించెడిపందంబులపై- యెచ్చగజల్లుచుయెదనుప్పొంగుచు- ఇంతలోనయేబదితళిగెలను - స్వామికొసంగిరినశ్శ్యరహంగల్కి అల్లతటరంగనియాత్మనిలుపుకొని- అంతరాళమునయధికారులతో- వేంకటాద్రిస్వామియువేంచేసివేడెనురంగనివేదవేద్యుని.

కీర్తన - కమాసురాగము - ఆదితాళము.

శ్రీహరే మురారే కేశారే। చేకోనవేరి ॥ శ్రీహ ॥ అ॥ మోహనసుందరాకార। మునిజనచిత్తసంచార॥ శ్రీహ॥ ఫణిరాజమృదుశయనా భక్తజీవవా - పరమపురుషవామనా। జననమరణములనేజాడ్యముచేబడజాలక। శరణనీమిము వేడుకొంటి। చాలనేనమ్మకయుంటి ॥ శ్రీహ ॥ కనకరుచిరచేలా - కరుణాలవాలా - కరివరపరిపాలశీలా - వినయముకోమీపాదార। వింవముతేమనములోన। ధనమనినమ్మకయుంటితడవుసేయునొద్దంటి॥ శ్రీహ ॥ కరిభూమిధరశరణా - కౌస్తుభాభరణా- వసుందరవదనా। అరమరసేయక బ్రోచేబిరుదుగలధోరవనుచు। నాకొంగితిముఖసద్గుణజాలా ॥ శ్రీహరే॥

చూపి

కీర్తన - ఆహిరిరాగము - ఆదితాళము

కరుణించునన్నుసీ । కనులతో జూచికావేటిరంగా - దొడ్డ - ఘో
రవనిధినినేనీ । మరుగఁజొచ్చితినిదాసాంతరంగా॥ కరు ॥ ఉరగేంద్రశా
యినా । వరమీయీవేళవై భోగరంగా - నీ - సరివేల్పులేంసీశరణు జొ
చ్చితినిఖగతురంగా॥ కరు ॥ ముందుగనెందరినో । పొందుగబ్రోచినసుం
దరాంగా - నా - యందుకరుణయుంచు । కందర్పజనకకస్తూరిరంగా॥
కరు॥ నీలవర్ణనీపాలబడితిని । నన్నేలురంగా - ఫు - ష్పాలరామదాసుని
పాలించునేడు । వొయ్యారిరంగా ॥ కరు ॥

కీర్తన - కమాసురాగము - అటతాళము.

నిగమగోచరశౌరీ - యెంతైన నీ - సరియైనవములేరీ॥ అ ॥ ఖగపతి
వాహనినుకనులజూచెదరార॥ నిగ॥ నిన్నేడబాయజాలా - నిరుపమశీల
కన్నులజూడవేలా । యెన్నివిధంబులసన్నుతించినరా । కున్నావేమిసే
తురాజీవాయతనయన। నిగ॥ జాలిజెందియున్నా - జఘనినన్ను - పాలిం
పరారయన్నా । నీలవర్ణనాపాలిదేవుడవని। చాలనమ్మితిశ్రీలోలసద్గుణ
జాల। నిగ॥ దంతిభూధరవాసా- దాసపోష- దంతిరాజతోషా। పంతమే
లనాతోపరమపురుషనే। నెంతనివినుతింతుదంతిరాజపోష। నిగ॥

సీ॥ చాపల్యములచేతచరియించితినిగాని చిత్తంబునీయందుజేర్చ
నైతి। స్థిరమనిసంసారస్థితినినమ్మితిగాని శ్రీనాథనీస్మరణజేయనైతి । ధన
ముసంపాదించుదారివెతికితిగాని ధర్మమార్గంబులదలపనైతి। యీషణా
దులచేతహింసజెందితిగాని ఆశతోసన్మార్గమరయనైతి। కలుషసంహర
ననునిలగావనికను। వేరెగాననునీవెనా వెతలుదీర్చు । రంగనాయకశేషనో
ల్లాసరాఘవేశ। కలుషనిధినాశరమ్యకావేరివాసా॥

రగడ॥కస్తూరిరంగనిగనిసేవించి-బ్రస్తుతిజేశెనుబహువిధముల
కరకంఠనిమాధవునకుతా-సమర్పించినచాతుకరంగడు. ఆ త్యాగకస్తూరి
తేజంబులతోసేవజూపినను శేష్టలుమాని-నయనంబులనానందబాష్పము
లుదొరుగగగద్గదస్వరముగదురగను-పొంగుచురంగనిబొగడుచునప్పుడు
తీర్థప్రసాదము అర్పితోగొనుచు - తిరిగివచ్చియా తిరుపగూడకు - ప్రద

క్షణంబుగ పెద్దలతోను- వరుసక్రమంబున మరియాదలతో - వారివారి
వారలనిలయములకు- చేరిరి రంగనిచింత జేసుక-అంతటకొన్నాళ్లిచ్చట
నుండి-రంగధామునకు రమణీయంబగు- చందనకాపును సమర్పించుచును
తిరుమాల్పడియును తిరుపణ్యారము - అతిరసంబులతి భోగ్యంబుగను-
సర్వకాలమును నిర్విఘ్నంబుగ- ఆరగింపౌనర్పాత్మ దలంచి- నేలమైదు
న్నగవేలరూపాయులు- తాళికకలదిగ తగయోచించి- తిరుపళాతురై
యనుదివ్యగ్రామమును- తీసివిడిచిరదిదివ్యపురుషునకు- ధరవున్నంతకు
తప్పదుయిఖయది- యనిమనమునందానందముతో - తలచుచుండెదా
సు-డనుదినమును- వేంకటాద్రిస్వాములు వేవేగమె- సర్వకాలమునుస
న్నిధిలోపల- జరుగుసమయమూలస్వామినిగనుచు- అనుదినంబుహర్షం
బుతోడను- భజనజేయుచుబడలియుండగను- అధికారులు అరవణప్రసా
దము- నిరతంబిమ్మనినియమించగను- అదేప్రకారంబర్ధరేత్రినీ- భక్తు
నికొసగుచుబడలికదీర్చుచు- వచ్చుచుండనొకనాటిరైత్తిరి- అతిభోగ్యం
బగుఅరవణసాదము- తగదుచప్పిడితళిగె తెచ్చిమ్మన- మంచిదనుచుచని
మరితెచ్చివ్వక-బసనునేగియుబడినిద్రింపగ-పురగళయనుడతియుగ్రంబు
గజసి-భక్తునిపస్తుపయుండగబెట్టి-పడినిద్రించెడిపాపుడయనుచు- చెంప
లదరగను చేతకోలదిగను - కొట్టియుతిట్టియుకోపగించగా-దిక్కులుతె
లియక వక్కటిందోచక - గ్రక్కునలేచియుకనుగొనినలుగడ - యెవ
రుగానమిదియేమివిచిత్రము- నరులుగారుయిదినారాయణుడని- దిగు
లుజెందియతితీవ్రంబుగను- హస్తమునందమృతాన్నమిడుకొని - భక్త
వర్యుడుపరుండుస్థళమును- వెతుకుచుదివిటీవెలుగుజేసుకొని- అక్కడ
క్కడనువెరయుచుభక్తుడు- చిక్కకునికి తాదుఃఖమొందుచును - సర్వ
మంతపసముదయంబులును-కలయవెతుకుచుకనుగొననేరక-చందనమం
తపచెంతనుజేరితా-వెతుకగనప్పుడు వేదమూర్తులు - పడుకొనియుండి
రిబడలికతోడను- కనుబెట్టెనుతనకాళ్లువణుకగా- వినయంబునతావి
న్నవించెను- మతిహీనుడనేమాటతప్పితిని - క్షుద్బాధలమిముశ్శక్కజే
శితిని - అధముడనైతినియజ్ఞానుండను - క్షమియింపగవలెసర్వపరాధ


ము- గంగాజనకుడురంగేశుడుతా- కొట్టితిట్టికోపించియునన్న- పెట్టిరమ్మనే ప్రసాదంబు- నంగీకరించినాకలిదీర్పుండని- నేతిప్రసాదముచేతికొసంగెను- భక్తులుకరమునబట్టిప్రీతితో- భుక్తిజేసియాభువనమోహనుని- దయారసంబునుతద్దయు దలచుక - సాదరంబునస్వాములనందరి- చనిశయునింపుడుచాల ప్రొద్దాయను - అనివీడ్కొలిపానందభరితులై పరమేశునిపాదారవింద- మకరందపానమత్తులైయుండెను.


ద్వితీయాశ్వాసము.

గద్య * శ్రీవేంకటాద్రిస్వామిచెరిత్రంబునందు శ్రీరంగనాథుడుస్వప్నసాక్షాత్కారుండై పాన్‌డియన్ కొండయానుదివ్యకిరీటము జేయింపుమని నియమించుటయు సదరుకిరీట వొమ్మెచ్చు స్వామికిసరిజూడబోవ మార్గంబునచోరోపద్రవంబు గలుగుటయు తచ్చమయంబున శ్రీరంగనాథుడు జమీన్‌దారులపగిదినేతెంచి చోరుల వుపద్రవము బాపుటయు మార్గమధ్యంబున క్షుత్పిపాసలచే భక్తులుశ్రమపడుటజూచి సర్వేశ్వరుండు అగ్రహారంబొకటిగల్పించి తద్భక్తులకునన్న బిక్షనొసగుటయు సర్వ శరణ్యునిసన్నిధిజేరి భగవంతునిశిరంబున వొమ్మెచ్చు నిడ సరిపడియుండ సకలరుసంతోషించుటయు మరల చన్న పురంబునకుంజేరి తత్కైంకర్యపూర్తికై తిరుగుటయు నడునాయకపచ్చ నిమిత్తమై స్వప్నమగుటయు మధూకరంబునకుంవెళ్ళి బ్రహ్మరాక్షసింద్రోలుటయు దినకట్టు నిర్ణయద్రవ్యంబుదొరకనిచె భక్తులుయెండయందు దిరుగులాడ భగవంతుడు విహితునివలెనుంవచ్చి గొడుగుబట్టుటయు యాదిననిబంధనపైకము పూర్తియానంతవరకును వెంబడించి తిరుగుటయు కిరీటంబు వూరేగించుటయు సహజనులతోడంగూడ శ్రీరంగక్షేత్రంబునుంజేరి అనంతవిభవంబులతోడ శ్రీగంగనాథునికి-కిరీటంబుసమర్పించి కుతూహలురగుటయు-అంతన్ కొన్నిదినంబులకెల్ల శ్రీరంగధాముడు మకరకంఠియనుమహాభరణము జేయుమనిస్వప్నంబునంవచ్చిజెప్పుటయు-సీ

తారాంబై రాగివృత్తాంతంబునుభక్తులుతత్కయింకర్యంబునకై చన్న పురంబునుంజేరి ద్రవ్యంబార్జించుసమయంబున నెల్లూరుశ్రీరంగనాయకులు స్వప్నంబునంసన్నిధి జీర్ణోద్ధారణ జేయుమనుటయు తా జేయుటయు తిరువడందెయును దివ్యదేశజీర్ణోద్ధారణంబు జేయుటయు మహాబలిపురసన్నిధి జీర్ణోద్ధారణంబునుమకరకంఠిపూర్తియుతద్దివ్యాభరణము నగరప్రదక్షిణంబును సుముహూర్తంబునంరంగస్థళంబునకుంప్రయాణంబగుటయు-తత్సన్నిధిద్వారంబునజేరిఅనంతపరివారములతోసన్నిధిప్రదక్షిణంబుజేసి సర్వేశ్వరునకు మకరకంఠిని సమర్పించుటయు తదనంతరముఃభక్తులు రంగస్థళనివాసులై చందనకైంకర్యము జేయుటయు భగవంతుడు శాశ్వితంబుగ తిరుమాల్వడ యతిరసంబును ఆరగించుటకై ౫౪ వేలురూపాయలకు తిరుపళాతురై యనేగ్రామంబుదీసి విడిపించుటయు భక్తులకురంగనాధుడు అవరణసాదము యిప్పించమనిఅజ్ఞాపించుటయు తత్ప్రసాదంబు యిప్పించమరచి నిద్రజెందినవి ప్రవృత్తాంతమాదిగాగల ద్వితీయాశ్వాసము సంపూర్ణము.







తృతీయాశ్వాసము ప్రారంభము.

రగడ॥ అఖిలాండనాయకి అనాదరక్షకి-ఆదిశక్తియుకమలజుతల్లి యు-కమలనేత్రియు గంగజననియు- కమలహస్తయుపక్షివాహనునివక్షు నివాసియు-మారజననిసుకుమారశరీరియు- రంగనాధునిరమణియైనశ్రీ రంగనాయకీరాత్రిలేళను- కలలోకనబడికనకతీవవలె- మెరయుచుభక్తు డమేదినినీపేరుండగనాకొక- రాజముడినిబహురమణీయ్యంబుగ- జేయ వలయుననిజెప్పవచ్చితి- పూనుకొమ్ము నీవంటిపుణ్యుడు - దొరకుటదుర్ల భందొడ్డవాడవు- తండ్రిపట్లతడలేకనుజేశితి- కైంకర్య మెల్లను కడమలే కను- ధరణిజనులుతనతండ్రికన్నను- దశవిధంబులధికముతల్లిపట్లను-క నికరముంచుటకనియుండుదుగద- మెల్లనీతులును మెరిగిననీకును- తెలు పగవలెనే తెల్లముగాను- అనిబలికియుతానదృశ్యమైయ్యెను - భక్తుడు మేల్కాంనిపలుదిక్కులను- కనుగొననెవ్వరు కనుబడకుండిన- మోహన రంగని మోహనాంగియా - రంగనాయకీ రాజీవాక్షియు- పాల్కడలి పట్టి బంగారుబొమ్మయు- లక్ష్మిదేవియులలనామణియు - అస్మదమాత యుఅవుననికొనియు- ఆమెగానిమరి యన్యులుగారని- పూహించుచుండి పుదయముకాగనె-కాపేటికరిగి కాలోచితంబులు- స్నానసంధ్యయు షతపాదులు-తీర్చి తిరుమణిదివ్యతరముగా - పద్మసాలికలుఫళఫలమెర

యగ- పద్మనాభునకు ప్రదక్షిణంబుగ- చుట్టుచు వచ్చియుం సేవ్యుండగు- శే
షతల్పుని సేవించుకొని- అచ్చటనుండెడి యధికారులకు- స్వప్నమంతయు
ను సాంగంబుగను- తెలిపినవారలకు తెల్లంబుగను- వినుక జేశియా వేదవల్లి
కి - మీరుమీరుమీ శరీరాలరి గాంచ వచ్చెను నగరు తలికిసిఫుడు-కలిగినం
తకను కానుకలిచ్చిరి- వారెప్పుడును వాసరగ జేశిరి-తక్కినవ్రియము
కుతడబడుచుండగ- కోవెలకునుమరి గోవర్ధనగిరి - రంగాచార్యులు రా
ధా కృష్ణులు- వచ్చి రి అధ్యయనోత్సవంబును-సేవించిరియా జగద్రక్షకు
ని- స్థానికులకును సకలార్యులకును-బహుమతులిచ్చి భక్తితో నప్పుడు-వేం
కటాద్రిస్వామియు వేంచేసి - రాజముడినియా రంగాచార్యుల-సేవకినో
సగి సేవించుకొని- జరిగిన సంగతిసాంగంబుగను - మనవి జేశియా వహ
దాభరణము- పూర్ణము జేయనుఫుత్తించితిరి-అనుచు బల్కనా సానందము
తో- శిష్యుడైన శ్రీ రాధాకృష్ణుని- సేవకొసగియా సెలవంతయును- పెట్టు
కొమ్మని పేరుండుభువిని- అనియాచార్యుండానతిచ్చిన- ధన్యో స్మీయని
తడయక చేకొని- భద్ర పరచెనూ సదిలంబుగను- అంతనచ్చటధ్యయనో
త్సవము- కడవరకును మది కరువుదీరగా- సేవించుకయా శేషశయనుని-
అండజగమనునియానజ్ఞగొనుచును- మార్గశిరి రాట్టుమహాయుత్సవము-సే
వింపను మది చెలరేగుచునూ- ఆండాళ్ సన్నిధికరిగిరి అందరును - రంగా
చార్యులు రాధాకృష్ణులు- మొదలగువారును ముదమందుచునూ - విల్లిపు
త్తూరికి వైభవంబులతో- సుచర్యాభతులై చూడికుడుతను - కనులారనుగని
కాంక్షదీరగను- తిరుప్పావనెడియా దివ్యప్రబంధము- అనుసంధింపుచు అ
తిభక్తిగనూ- వటపత్రశాయిపదవనజంబులను- పెరియాళ్వారుల పెద్ద
లాదిగను- స్వాములందరికి సాష్టాంగంబుగ- వందనంబులు వరుసతో జేశి
రి - కోదనాయకిని కొలనుగట్టున- మజ్జనవై ఖరిమహాదుపచారము- సజ్జ
నబృందముస్వాముల గోష్ఠియు-అమ్మగులు ను అఖిలవాద్యములు - నాలా
యిరములు నాల్గువేదములు- సకలదిక్కులకు సందడిజూపగ - వైకుంఠ
మువలె వైభవమొప్పగ- కొలనుగట్టునకొలువై యుండెడి - చూడికుడు
తను చూడసఖ్యామే- ఆదిశేషునకు నలవియె పొగడగ - అందరుగనియత్యా

శ్చర్యంబుతో - అంబుధికన్యకు అంజలిజేసి - రవలకంఠినీరమణీయంబుగ - అందముగనకోదమ్మకొసంగియు - అరిగిరితమతెన ఆత్మగృహములకు - యిప్పరిదిగనమ్మస్వదిపాటలు - చాతుమరయునుసర్వంబులను - సేవజేసుకొని చెచ్చెరవెళ్లి - దివ్యదేశములు తిరుమాళిగలను - స్వాములపెద్దలసకలాచార్యుల - కని సేవించుక కదలివేగమున - శ్రీరంగమునకు వచ్చి ఉత్సవ వైభవంబులను - [illegible] - అర్చకపరిచారాదులకెల్లను - [illegible] జులకునుమితిలేకనుమరి సమర్పించి సకలాభరణ [illegible] నేత్రోత్సవముగ - గంధపడోత్సవకల్యాణంబుగ - [illegible] సేవించ [illegible] బుగా - పుత్తగదేశము [illegible] - [illegible] సపరివారముసర్వజనులును - బంధుగణము [illegible] - బంట్లు పల్లికల్ వారెంబెజమానులు [illegible] వర్ధనపురమునకు - వారివారియిండ్లకు వైభవముల [illegible] వినుచు - అంతసులగ్నంబున [illegible] - [illegible] రంగనాయకిశ్రీరాజమండిని [illegible] - [illegible] - చెప్పినపద్ధతిజేయుచుండెను - అంతనిక్కడఖిలాండనాయకుని - [illegible] హుశ్రద్ధ [illegible] - వేంకటాద్రిదాసులు [illegible] - వే [illegible] రంగని జేదవే [illegible].

[illegible] - కల్యాణిరాగము - ఆదితాళము.

ఊ [illegible] పను [illegible] వ - సేలదయగల్గను । [illegible] నా॥

అ॥ కారణకర్తగోపాలదేవుడనేదు । [illegible] - [illegible] డినదూ॥ మొన్నగతక్షితంత్రిపిసేవనుమమది । [illegible] చితినా । ఆ [illegible] స్నిటికిని సీవాధారమనుచునా । [illegible] ద్యనామములు । బాడుచుతిరిగితినా । [illegible] ను । మొదిగితినేయిలను - యిఖను॥ ఊర॥ [illegible] నిత్య [illegible] నువేడి । ము [illegible] । ర [illegible] సిపాదభ [illegible] । [illegible] ని । శ [illegible] దివ్యదేశముల్ సేవించి । సాధు [illegible] । ము [illegible]

కనను। బ్రోవుమనుచు। మొరబెట్టుకోనైతినీ॥ యీజగతిని॥ ఊరకేన॥ శఠకోపయతిరాజవరవరమునులకు। శరణుసేయనైతిని। పటుతరజ్ఞాన। దివ్యప్రబంధములను। పఠనసేయనైతినీ। ఘటికుడై భగవత్సన్నిధానములను। కాచియుండనైతినీ। కుటిలతమానీ। పుష్పాలరామదాసుల। కూడియుండనైతినీ। దుర్మతినీ॥ ఊరకేనను॥

రగడ॥ పదకంజములకుప్రణతులుజేశి-దివ్యతిరుపతులుతిరిగివత్తునని- అనుజ్ఞగొనుచును అత్తరివిడచి - వడతిరుక్కావేటివద్దనుండెడి - వృత్తమురనెడిచిత్తజజనకుని - చిత్తమలరసేవింపవలయునని - అతివేగంబద్దివ్యదేశమునకు- చనిగనుగొనియీసర్వశరణ్యుని - హరుబ్రహ్మత్యయుహతముజేశిన- మహాలక్ష్మినిగనిమదినుప్పొంగుచు-శిరయురములుయీధరనుమోపిన- కరయుగళంబులుకాళ్లనుజాచి- సాష్టాంగంబుగశరణుజేశియు- తీర్థశఠకోపంతిరుత్తుళాయిని - పరమభక్తిగొనిప్రదక్షిణంబుగ- సన్నిధివలగొనిసర్వేశునియీ- సన్నదెల్లనుసర్వముఖిలమై- విమానములపై వృక్షముల్పెరిగి - ధరగూలెనుయనితడబడిమదిలో - తలచితలచిబహుతత్తరపడుచు- అత్తరివిడచియతివేగంబున - పల్లెగ్రామములుపట్టణంబుల్లు- ఆధిపులబిదలనాడవారలకు - సన్నిధివైకరిసకలముదెలిపి- ధాన్యమాదిగనుద్రవ్యంబులను- జేర్చిచేర్చిబహుశ్రద్ధభక్తితో - ప్రహరిగోడలుబహుమంటపములు - విమానంబులతివిభవంబులతో - గోపురంబులునుకొలనులాదిగా- జీర్ణోద్ధారణజేశిప్రోక్షణ - విధిసమ్మతముగవిచ్చలవిడిగా- తదియ్యారాధనతప్పకజేశి- వుచ్చవంబునేత్రోచ్చవముగను - జేశిజనులుబహుసంతోషింపగ - అన్నియునెరవేర్చత్తరివిడిచి- కాయమునాయువుకదలకమునుపే - దివ్యదేశములు తిరుగవలయునని- యెన్నికగొనిబహుతిన్నతిన్నగా- తిరువళ్లరైయనుదివ్యదేశమున- పుండరీకాక్షునిపొలుపొందగని- పంకజవల్లిరుపాదంబులగని - బహుసంతోషపుభరితులగుచును- పాదతీర్థశ్రీపాదతులసియు- పొందివెడలిపూదంకుడితిరుప్పేర్-తిరువురైయూర్తిరుతంజనగరము- తిరువణ్బిల్తిరుకరంబనూరు - తిరువళిందనూరు తిరుచిరుపులియూర్ - తిరుచరనాచ్ఛార్తిరుక్కుడందెనూ - సారంగపాణియును - ఆరావముదునికో

మలవల్లినిహేమపుష్కరిణి - వైభవంబువరుసతో సేవించుక - తిరు
కండియూరుయనుదివ్యదేశమున- హరశాపవిమోచనప్పెరుమాళ్లను-క
మలవల్లినికపాలతీర్థము- కమలవిమానవృషభసుందరము - సేవజేసిచె
న్నైరతానరిగి - తిరువిణ్ణనగరందివ్యతిరుపతిలో - వొప్పిలప్పనిభూమి
నాచ్చారుల - కనుగొనివేతిరుకణ్ణపురమునకు - జనిగనుగొనియూశౌ
రిరాజుని- కన్నపురనాయకిఘనసుందరమును- కనుగొనిమదిలోకనువుదీ
రగా - తిరువాలితిరునగరిదివ్యదేశముకు - చనిసేవించెనుసత్యవ్రతుల్యు
డౌ- వయలాలిమణాళర్వైభవంబును - అష్టాక్షరివిమానంబద్భుతం
బును - అముదకడల్వల్లనునాచ్చారును - తిరుమంగమన్న్యనిదివ్యాయుధ
ములు- చక్కగగనుగొనిసొక్కుచుమదిలో - అత్తరివిడిచానందభరితు
డై - తిరునాంగూరునుతిరునరయూరు - తిరునందిపురతిరువిణ్ణనగరం-
తిరువిందళూరుమరిదివ్యదేశముల- పెద్దలపెరుమాళ్లనుసేవించుక- చి
త్రకూటమునకుశీఘ్రమెయరిగి - ఫణిశయనుండగుపద్మనాభుని:- తిల్లగో
విందునిదివ్యసుందరుని- పుండరీకవల్లనుభూపాప్పిరాట్టిని- సాత్వికవిమాన
ముసర్వమునగనుగొని- శియ్యాళ్ళయనెడుశ్రీరామవిణ్ణనగరం - తాడాళ
రునితరుణిసహితముగ-కనుగొనియూతిరుకపిస్థళంబును - గజేంద్రవర
దునిగరుడవాహుని- రమామణినియనురమణిసుందరిని - భక్తితో ప్రణ
మిలిబయిలువెళ్లితా- గూడలూరికికొదువలుడుగజని- వైయ్యగంకాత్త
ప్పెరుమాళ్ వైభవంబును- పద్మాసననాచ్చారుపరమతల్లికిని- దండము
లిడుచుతిల్లివేగమున- తిరునాగపట్టణందివ్యదేశముకు-జనిగనుగొనియూ
జగద్రక్షకుడౌ-సుందరరాజునిసుందరవల్లిని-హృదయకమలమునహెచ్చ
గనిలిపి-తిరుకణ్ణంగుడితిరుకణ్ణమంగై - తిరువెళ్ళంగుడితిరుమణిమా
డకోవిల్- తిరువిందవిణ్ణగరంతిరువరిమేయం- తిరుతేవనార్తొగైదేవ
నాయకుని - కడల్మగళ్మంగనుకన్నులారగని - తిరువణ్పురుషోత్త
ముతిరుచెంబొన్కోవెలజని- పేరరుళాళరనేపెరుమాళ్లనుగని - అల్లి
మామలర్అనునాచ్చారును - కనుగొనికన్నులకరువుదీరగ - తిరుతెత్రి
యంబలందివ్యదేశమున- శంగపూమాలనేశెల్వనాయుని - శంగమలనా
చ్చార్శెల్వనాయకిని- తిరుమణిక్కూడంతిరుకావళంబాడి- గోపా

లకృష్ణుని కోమలి సహితము - వందన మిడి తిరువళ్ళిక్కేణియును - తిరుప్పా ర్థన్ పళ్ళి దివ్యదేశమును - తామరయాళ్ కేళ్వన్ దైవరాయుని - తామరనాయకి దర్శించి [illegible] నారాయణు కృపచే నలువది స్థలములు - మన్నారు కోవెలము సేవించు [illegible] దివ్యదేశముకు బైలువెళ్ళియు - తిరుకోట్టియూరును తిరు [illegible] బును - అరుపల్లాణియను దివ్యదేశమును - తిరుతణ్కాలు [illegible] నును - గూడలఝగర్ని కొదువలుడు గగని - శ్రీవిల్లిపుత్తూరు [illegible] వటపత్రశయను డౌవరమన్నారుని - ఆండాళమ్మను [illegible] కిని - పెరియాళ్వారుల ప్రీతితో గనుగొని - తిరుక్కూరుగూర నే దివ్యదేశమున - ఆదినాథ ప్పెరుమాళ్ ఆదినాయకిని - కారిమారకుమారులై నయా - [illegible] వాగు [illegible] వంబంతరంగమున - తలచి తలచి [illegible] డనులిడుచు - చింత్రి [illegible] సుందరము - సేవజేసుకొని చెచ్చెర వెళ్ళి - తొలవెళ్ళిమంగలం స్వరగా గనుగొని - అరవిందలోచనుని కరణ [illegible] డక్కణ్ణని - తాంబ్రపర్ని నది తద్దయు గనుగొని - వానమామలకు నుడిగనె వెళ్ళి - తోతాద్రి నాథు [illegible] తోయజములను - శ్రీవరమంగయు శ్రీపాదంబులు - భక్తితో [illegible] ణమిల్లి బయిలు వెడలియు - తిరుపుళ్ళంగుడి తిరుప్పేర్ వైకుంఠను - వైకుంఠనాథుని వైకుంఠవల్లిని - చంద్రవిమానము సేవయుగనుగొని [illegible] గు [illegible] కువడగా తాజని - విజయరాఘవుని విజయవల్లిని - అజరుద్రాదులకు కలవిగానియా - పరమపురుషుని పాదంబులగని - అం [illegible] దముతో - తిరుక్కుడందై తిరుక్కురుంగుడికి జని - వైష్ణవ [illegible] నవనజపదంబులు - కిడందనంబిని క్రిపాజలధిని - తిరుపార్కడల్ నంబిని దివ్యసుందరుని - కురుంగుడివల్లిని కువలనాయకిని - మనమారగ గని మదినుప్పొంగుచు - తిరుకోళూరనే దివ్యదేశముకు - చయ్యనచనియా సగ్ర [illegible] నును తో - వైద్యమానిధి నివసధిశయనుని - కోళూర్ వల్లిని కోమలాంగి సుప్రదు - యుడుగులబడి మరి వెడలి వేగమున - [illegible] మహాని చెలగుమలనాడు తిరుపతుల - తిరువనంతపురమునకు తీవ్రంబరిగి - మత్స్యతీర్థమున మజ్జనమాడి - అనంతపద్మనియనంతశయనుని - హరిలక్ష్మినియఖిలాండనాయకిని - విమానంబు బహు వేడ్కగనుంగొని - తిరువణ్ పరిచారతివ్యస్థలమును - తిరుక్కాట్కరయును తిరువకుళంబును - తిరుప్పళియూరినిజి

య్యార్పతిమును - మాయవిరాసనేవ హంపిష్టువును - పొంగ్రాడీయాళి సేవాలతసహితముః- కనుగవలనుగొకమెప్పుచేంగ - తిరుచపిగన్నూరు నుతిరువావాయుయు- తిరుపల్లాండు తిరుపణ్ణికూరును - తిరువట్టారుతిరుప్పత్తువకోట్టును- తిరుక్కుత్తాండకంతిరువారంగొడై అన్నయ్యక్రమముగయక్కడక్కడ- సహస్రనామములసన్నుతిచేసి-తిరుమతిరుంశోలనేదివ్యస్థలమును- ఎదిలోపలచూచి మదిగ్రహింపగ - కిల్లిగరుతేనకలలోవచ్చి- దక్షిణమొసగతడ్డపగము - ... వచ్చెనుమహాంబిక మదినిడ- వేకువలేచి వైగై జలంబున మజ్జనమాడమడుయగట్టుకొని-వ్యాగ్ఘపుండ్రములువొనరదిద్దుకొని - మంత్రాంగ్ఘబునుమననసుకొని - తిరుమాలిరుంశోలనేదివ్యస్థలము - చే భజనతొ చేసుకొనుచును - అఖిలేశునియాలయంబుఘిప్పియము... ఆపాదము స్తోంబంకెయుగనుగొని - బహుబదినంబుకె భాగ్యాలను సంచితమ గ్నను పేలను వాయెను - అనుచుమదిని తలంచి ... స్తుతించిబ్రహ్మానందభరితులు||

కీర్తన — అఘరూపరాగము ఆదితాళము.

నారాయణా నీ పాదములే నమ్మితినీ నన్ను బ్రోవుమా॥ అ॥ ఘోరంబనేడి వారాసిబడి । కోరితి విన్నే కొ...లోనగూ॥ నారా॥ పతితాపావనా- పన్నగాశయనా । గహింసీవెగానగరుడగమనా। సతతాము నిన్ను స్మరియింతునేను। హితమాలితోను యీ కెర్చునను॥ నారా॥ సరసీజనేత్ర సనకాదిస్తోత్ర । శరణాపవిత్ర శంకారమిత్ర । నిరతాము నిన్ను । నిజముగను నేను । నెరనమ్మినాను నీవాడను। నారా॥ పరమాపవిత్ర భవ్యచరిత్ర । సిరుపామగాత్ర పరతేకళత్ర। సురనూతపాద। సుగుణావినోద। కరుణానామీదా కలుగదా వాదా। నారా॥ లామనాంమ దేలస్వామి ఘప్పాల। రామదాసపాల రావదేలమేల। పామరూడనాక పాలించునాయాక॥ యేమి సేతునిఖ నేలు విడకా॥ నారా॥

కీర్తన — మధ్యమావతి రాగము చాపుతాళము.

నాప్రాణనాధ నన్ను బ్రోవుము - నాధ శ్రీమన్నారాయణా- నీ ప్రాపే గోరియున్నానుమ...- జూపవేమి నారాయణా॥ నాప్రా॥ అఖిలజగత్కారణ నన్నవస వెట్టకు నారాయణా - యిక నిను విడువనుయి

ప్పుడీ దేర్చు శ్రీమన్నారాయణా ॥ నా॥ ప్రాణనాధన ॥ కరిమొరా వినిక్రన్ననవేగి - కరుణించిననారాయణా - మరిమరిననుశోధింపమేర మహిలో శ్రీమన్నారాయణా॥ నా॥ ౧. తనిర్ధయతగదునాయద. చింతదీర్చునారాయణా - పంతమేలనా చెంత జేరినన్ - సంతరించునా రాయణా॥నా॥ భక్తవత్సలుడనుపేరెత్తి-ప్రభలియున్నానారాయ ణా - రక్తిమీరగనన్ను బ్రోవను- రమ్ము శ్రీమన్నారాయణా॥నా॥ యెన్ని విధములకష్టమొందుదు - యిఖనేతాళనారాయణా - కన్నులా తో జూచియిప్పుడు - కావు శ్రీమన్నారాయణా ॥ నా॥ హంసగమ నునిజనకనన్నిఖ - నాదరించునారాయణా - హింసబాడలేనయ్యయ్యో నిపుడేలు శ్రీమన్నారాయణా॥నా॥కలలోనైననుకానబడవు నా-ఖర్మ మానారాయణా - చలముసేయుసమయముకాదు - స్వామి శ్రీమన్నా రాయణా॥ నా॥ మున్ననేకులగాచిన- శ్రీ-మురహరీనారాయణా- చిన్ననాడేనమ్మితి - నీచిత్తము శ్రీమన్నారాయణా॥నా॥యెంతనీస హాయింతునూయిఖ - యేమిసేతునారాయణా - కాంతజనకుడఖర్మ బంధము - ఖండించునారాయణా॥నా॥ శశిరవిశుభనయననీముద్దు- చరణమిమ్ము నారాయణా - శిశువునాకటితల్లికితరులు - చెప్ప నేలనా రాయణా॥ నా॥ వేమరుబెట్టునామొర - వినవేమి శ్రీమన్నారాయ ణా-యేమెుపోనిమ్ముపామరుండని-యెంచబోకునారాయణా॥నా॥ చెప్పగూడనితప్పజేశితి - యప్ప శ్రీమన్నారాయణా - గొప్పదైవమ నుచునిన్నె - కోరితి శ్రీమన్నారాయణా॥ నా॥ జగతిలోయిఖజన్మ మెత్త - జాలను శ్రీమన్నారాయణా - వగపుదీర్చివడిగ కావు - వాంచ తో శ్రీమన్నారాయణా॥నా॥ యెన్నివిధములకష్టమొందుదు-యేను శ్రీమన్నారాయణా - కన్నతండ్రికేయింతజాలము- కలుగుటేమినారా యణా॥నా॥ కొరగానినరులనునేనిఖ - కొలువజాలనారాయణా. సరగునాననుసంతరింపను - సమయమిదినారాయణా॥ నా॥ ధరణి పుష్పాలరామతాసుపై - దయయుంచునారాయణా - మరచుటమరి యాదగాదు - మాధవ శ్రీమన్నారాయణా॥ నా॥ప్రాణ॥

రగడ। భజనజేశిరిబహుసంతసమున - సుందరవల్లినికూడికుడు
తను- సోమసుందరవిమానసొగసును- చందనవృక్షముసర్వముగనుగొ
ని- వలగొనిపదివేల్వందనంబులు- వానర్చివిమానముపొయ్యెనగనుగొ
ని- జీర్ణమై నదనిచిత్తమునందున- బాధపడుచుయిదిబాగుపరచ్నను - అ
క్ష్యయెట్టులఅవునుకొయనుచు- అళగరునప్పుమునాత్మదలచుకొని- మద
రకునేగిమహారాజులతో - మెరుకజేయవారెల్లరుగూడి - తడవేలను
తాతలచినకార్యము- పూనుకొనుడుపురుషోత్తముకృపచే- కొదువలు
లేకనుకొనసాగునుయని- యేకకంఠమునయెల్లరుబల్కుచు- కాకితము
మునవాకయింకర్యపద్ధతిని- వ్రాసిముదంబునవారివారును- శక్తికొద్ది
చేవ్రాలుజేశిరి- పదియుశతముపదినూర్లవరకును - యిప్పగిదిగనుయె
ల్లరుజేశిరి- అందునేర్పడినఅయివేజియుతా- యెన్నిజూడయెనబదివేల్
వరకును- చేరెననుమరిశిల్పులనెల్లను- బిలువనంపియీవిమానమందలి
తగుడులెల్లనుతద్దయువిచ్చి- గచ్చుపనులనుకడమలేకను - నెరవేర్చిరినా
కనెలదినంబులకు- రేకులెల్లనుపోకరపనిచే - బాగుజేసిరిబహుదివ్యం
బుగ- పనులుదీర్చుచుభక్తులుయుండగ-అంతటనక్కడనధముడొక్కడు
భక్తులమదికినిబాధపరుపగా- విశికివేగమునవెడలిరంగముకు- వెంచేశి
రియావేంకటాద్రులు- కావేటితీర్థమునకాయశుద్ధియు - జేసుకొనుచుజ
గధీశునిసన్నిధి- భాగవతులనుబహువ్రణ్యాత్ముల - కావేటిరంగనికమల
జజనకుని - శ్రీరంగధామునాశ్రితజనపోషుని - దాపుజేరిదండముసమ
ర్పించుక- వోపికలేదునావాడలియందున- బ్రహ్మచారినై బ్రతికితినరు
వది- వత్సరంబులకుహెచ్చుగనిప్పుడు- సన్యసించెదనుసర్వశరణ్యుడ-
కొదువలులేకనుకొనసాగింపుము- అనిపలువిధములయహిశయనుసికి-
యెరుకపరచితానేగియుత్వరగా- తంబురకరతాళాదులెల్లను - గజ్జ
లుకీర్తనగ్రంధంబులను- తీసివేగమునదేవేంద్రపురం- నారాయణదా
సునినవ్వుతుబిలచి- దాసుడనీవునాతంబూరాదుల - చేకొనివెడలియు
చన్నపురంబున- ప్రీతితోడనాప్రియశిష్యుండగు-ఘంటారామానుజులు
శెట్టియు- మీరునునెప్పుడుమరువకసతతము- అఖిలభక్తులుఅందరుగూ
డి - తనువునప్రాణముతగ్గువరకును - వరదునిభజనయువదలబోకుడు-

అనిజెప్పియు తామంతయు నొసగి - శ్రీరంగనారాయణజియ్యరుల - సమ
తముజేగి తమమతము చెలుపగ - వైరాగ్యవైఖరిని జూరగనుంగొని - వై
భవములరసి విభవవత్సరమున - పున్నమమాఘయు భృగువారంబున - శా
స్త్రవిధిగా - సాయించిరి కాషాయచేలములు - కట్టుకొమ్మనుచు తిరు
వేంకటరామానుజులనే - జియ్యరనుచు తిరునామము చాటిరి - ఆదిము
దలుగ మరియును దినంబును - స్వామిసేవయు సన్నిధివాసము - జేసుక జి
య్యాఖులలో గలసీ - చింతలుడిగియు శ్రీరంగధాముని - అంతరంగము
న అమరికపరచుక - ప్రతిదినంబునిప్పగిదినుండగను - అక్కడమధురనా
యధమునకప్పుడు - విపత్తుగల్గ నివేకులుకొందరు - భక్తులవద్దికిశహలువే
గంబున - బయిల్దేరివచ్చి బహుశాబతిమాలుచు - స్వామిమీయెడల
సాపరాధము - చేసినవాడిలనైడిపోవునుతుది - అనుచుభక్తులకుఅంజ
లిజేయుచు - కయింకర్యమెల్లను కన్నీరుగ - పడియున్నదిమరిబాగుప
రచుటకు - యెవరులేరుమీరేగకయుండిన - బాగుగాదుయనిభక్తితో
మ్రొక్కి - అనిబహువిధములనానతిచ్చిరి - అంతటభక్తులుఅంతరంగ
మున - అళగరప్పనికిఅంజలిజేసి - మరుదినంబునామధురకునేగి - అత్సటి
వారలనందరిబిలచి - తగునైనవారికితగువసులిడుచు - యేటజరుగువ
నినాటికైవీర్చుచు. అతివేగముననవ్విమానమంతయు - వదియారువన్నె
బంగారుపూతవలె - దేదీప్యంబై తేజరిల్లగ. తక్కినపనులకునొక్కరొ
క్కరిని - జూడుడుయిఖననుజూడవలవదని - అందరిబిలచియుఅనుమ
తిచేకొని - తనువుశక్తియు తప్పియున్నదని - శ్రీరంగమునకునేశీఘ్రమె
జనవలె - అనవారందరుయడుగులపైబడి - స్వామిమీరేగుట సరికాద
నుచును - బతిమాలగగని బహువిధంబుగ - హితవుజెప్పుచునుయేగిరప్పు
డు - రంగనిపదరాజీవంబులను - మదిలోపలనిడిమరిధ్యానించుక - జే
రిరిరంగనిచెంతకునప్పుడు - ఆత్రపడుచునాయహిశయనునిగని - స్వామి
మీపదచరణద్వందము - కనుగొనిదినములుకావచ్చెనుయని - తనివిదీర
గనుదర్శింపుచును ॥

సీ ॥ భక్తులరక్షించుపరమాత్ముడవటంచు బతిమాలితినినిన్ను పాపహారణ । దురితముల్ వాలగించుధీరవునీవేగాక నితరులెవ్వరుశక్తులిందిరేశ । అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడవ్రహారినిన్ను బొగడతినప్రమేయ । సర్వభూతములందు సాక్షిభూతుండవై వెలిగెడులక్ష్మీశవిభుదవినుత । శంఖచక్రగదాపద్మశార్ఙ్గహస్త । యాశ్రితుడనన్ను కృపజూడుమయబ్జనాభ । రంగనాయకిహృదయేశరఘుకులేశ । విధిశివాద్యక్షరమ్యకావేరివాసా॥

సీ ॥ ఎంతనినేవిన్నవింతునునీమది కరుగదోనాపైనికరుణలేదో । పంతమానాతోడభక్తపరాధీన భావజజనకగోపాలబాల । యినకులతిలక శ్రీజనకజావల్లభ యిందీవరాక్ష శ్రీయిందిరేశ । వందనంబులునీకు వాసవార్చితచరణ కరిరాజపాలకగరుడగమన । దేవనన్నేలుటకు నితరదిక్కులేదు । చిన్మయాకార శ్రీనరసింహరూప । రంగనాయకిహృదయేశరఘుకులేశ । విధిశివాద్యక్షరమ్యకావేరివాసా॥

సీ॥ యెందెందువెదకిననందందుయున్నాడనితరపైవంబులనెరుగనయ్యా । పతితపావనబిరుదుబట్టిప్రహ్లాదాది భక్తులబ్రోచినపరమపురుష । యెన్నికజేసినవెన్ని నేరంబులో మన్నింపదగునయ్యామదనజనక । యమకింకరులబాధలన్నియుబాపిసీ పరమపదంబిమ్ము పద్మనయన । శ్రీశనను బ్రోవు శ్రీరంగపురనివాస । భానుసమతేజయుటురస్మిభక్తపోష । రంగనాయకిహృదయేశరఘుకులేశ । విధిశివాద్యక్షరమ్యకావేరివాసా॥

కీర్తన— రాగం నీలాంబరి - ఆదితాళము.

అపరంజిరంగేశా - అభయమీ - జగధీశా- అసురకులవినాశా॥ అ॥ నేపములు - నెంచక - నపరాధినిగనుక - కృపజూడుమిక - రంగేశా ॥ అప ॥ శేషశయననీదు - సేవ - కోరిననాదు - దోసమెంచకుము - రంగేశా ॥ అప॥ పాపకర్మినినాపై - కోపగించకనీదు - దాపుజేర్చుకొమ్ము - రంగేశా॥ అప ॥ ఇంతతామసమేమి - యిఖనేతాళనుస్వామి - సంతరించరమ్మి - రంగేశా॥ అప॥ ధరలోపుష్పాలరావు - దాసుసనేలుము- తరుణమిదేసుమ - రంగేశా ॥ అపరంజిరంగేశా॥

అనిజెప్పియుతామంతయునొసగి - శ్రీరంగనారాయణజియ్యరుల - సమ
తముజేరితమమతముచెలువగ - వైరాగ్యవైఖరినిజూరుగనుంగొని- వై
భవములరగేవిభవవత్సరమున - ప్రసన్నమమాఖయుభృగువారంబున- శా
స్త్రపద్ధతిని - సాయించిరికాషాయచేలములు - కట్టుకొమ్మనుచుతిరు
వేంకటరామానుజులనే - జియ్యరనుచుతిరునామముచాటిరి - అదిమొ
దలుగమరియునుదినంబును - స్వామిసేవయుసన్నిధివాసము - జేసుకజి
య్యరులతోగలసి - చింతలుడిగియుశ్రీరంగధామునిని - అంతరంగము
నఅమరికపరచుక- ప్రతిదినంబునిప్పగిదినుండగను - అక్కడమధురనా
యధమునకప్పుడు - విపత్తుగల్గవివేకులుకొందరు- భక్తులవద్దికిశహరువే
గంబున- బయిల్దేరివచ్చి బహుశాంబ్రతిమాలుచు - స్వామిమీయెడల
సాపరాధము - చేసినవాడిలవెడిపోవునుతుది - అనుచుభక్తులకుఅంజ
లిజేయుచు - కయింకర్యమెల్లనుకన్నరుగ - పడియున్నదిమరిబాగువ
రచుటకు - యెవరులేరుమీరేగకయుండిన - బాగుగాదుయనిభక్తితో
మ్రొక్క - అనిబహువిధములనానతిచ్చిరి - అంతటభక్తులుఅంతరంగ
మున - అళగరప్పనికిఅంజలిజేశి -మరుదినంబునామధురకునేగి - అత్సటి
వారలనందరిబిలచి- తగునైనవారికితగువనులిడుచు - యేటజరుగువ
నినాటికెదీర్చుచు-అతివేగముననవ్విమానమంతయు - వదియారువన్నె
బంగారుపూతవలె - దేదీప్యంబై తేజరిల్లగ. తక్కినపనులకునొక్కరొ
క్కరిని - జూడుడుయిఖననుజూడవలవదని - అందరిబిలచియుఅనుమ
తిచేకొని- తనువుశక్తియుతప్పియున్నదని - శ్రీరంగమునకునేశీఘ్రమె
జనవలె - అనవారందరుయడుగులపైబడి - స్వామిమీరేగుట సరికాద
నుచును - బతిమాలగగనిబహువిధంబుగ - హితవుజెప్పచునుయేగిరప్పు
డు - రంగనిపదరాజీవంబులను - మదిలోవలనిడిమరిధ్యానించుక - జే
రిరిరంగనిచెంతకునప్పుడు - ఆత్రపడుచునాయహిశయనునిగని-స్వామి
మీపదచరణద్వంద్వము - కనుగొనిదినములుకావచ్చెనుయని- తనివిదీర
గనుదర్శింపుచును ॥

సీ॥ భక్తులరక్షించుపరమాత్ముడవటంచు బతిమాలితినినిన్నుపా పహరణ। దురితముల్ వాలగించుఘోరవునీవేగాక నితరులెవ్వరుశక్తు లిందిరేశ। అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడవుహరినిన్నుబొగడ శక్తినప్రమేయ। సర్వభూతములందు సాక్షిభూతుండవై వెలిగెడులక్ష్మీశవిభుదవినుత। శంఖచక్రగదాపద్మశార్ఙ్గహస్త। యాశ్రితుడనన్ను కృపజూడుమయబ్జనాభ। రంగనాయకిహృదయేశరఘుకులేశ। విధిశివాద్యమరమ్యకావేరివాసా॥

సీ॥ ఎంతనినేవిన్నవింతునునీమదికరుగదోనాపైనికరుణలేదో। పంతమానాతోడభక్తపరాధీనభావజజనకగోపాలబాల। యినకులతిలకశ్రీజనకజావల్లభ యిందీవరాక్షశ్రీయిందిరేశ। వందనంబులునీకువాసవార్చితచరణకరిరాజపాలకగరుడగమన। దేవనన్నేలుటకు నితరదిక్కులేదు। చిన్మయాకారశ్రీనరసింహరూప। రంగనాయకిహృదయేశరఘుకులేశ। విధిశివాద్యమరమ్యకావేరివాసా॥

సీ॥ యెందెందువెదకిననందందుయున్నాడనితరణై వంబులనెరుగనయ్య। పతితపావనబిరుదుబట్టిప్రహ్లాదాది భక్తులబ్రోచినపరమపురుష। యెన్నికజేశినవెన్నినేరంబులోమన్నింపదగునయ్యామదనజనక। యమకింకరులబాధలన్నియుబాపినీపరమపదంబిమ్ముపద్మనయన। శ్రీశనను బ్రోవుశ్రీరంగపురనివాస। భానుసమతేజయుటురమ్మిభక్తపోష। రంగనాయకిహృదయేశరఘుకులేశ। విధిశివాద్యమరమ్యకావేరివాసా॥

కీర్తన — రాగం-నీలాంబరి - ఆదితాళము.

అపరంజిరంగేశా - అభయమీ - జగదీశా-అసురులకులవినాశా॥అ॥ నెపములు - నెంచక - నపరాధిశిగనుక - కృపజూడుమిక - రంగేశా॥ అప॥ శేషశయననీదు - సేవ - కోరినవాడు - దోసమెంచకుము - రంగేశా॥ అప॥ పాపక్షర్మినినాపై - కోపగించకనీదు- దాపుజేర్చుకొమ్ము - రంగేశా॥ అప॥ ఇంతతామసమేమి - యిఖనేతాళనుస్వామి - సంతరించరమ్మి - రంగేశా॥ అప॥ ధరలోవుప్పాలరామ- దాసునినేలుమ- తరుణమిదేసుమ - రంగేశా॥ అపరంజిరంగేశా॥

ఖడ్గా। పన్నగశయనుని బ్రస్తుతించెను - తీర్థప్రసాదముతిరుకు
కాయియు। పొందిస్థళమునకుపోయి జేరిరీ - అనుదినమునుఅరుణోద
యమొదలుగ। అర్ధరాత్రిపరియంతమువరకును- సర్వశరణ్యుడౌస్వా
మిశేవయును - దేవిగోదశఠకోపణుమొదలుగ - ఆళ్వారాచార్యఖిల
దేశికుల- సేవగనుంగొనిచెమటలుజారగ - చందనకాపునుభక్తిబలము
చే - భగవంతునకై తీసిపరిమళము - దివ్యతరముగకస్తూరిపునుగు - క
ర్పూరకుంకుమచేర్చిహారికి॥ శెయ్యాగృహంబునకువొసగిమనోల్లా-సం
బుతోడను - బసకునేగి తాబవ్వళించియు - తలచెనప్పుడుతల్లికిమతిలో-
అరవణసాదమునను దినంబును - జరుపదలచియాజగన్మాతయా- రం
గనాయకికిరమణీయ్యంబుగ - సర్కాలపొంగలిసర్వకాలమును - నిరా
టంకముగనెరవేరుటకై - వ్రాహించుచుండి - వుదయముకాగనె - స
న్నిధియధికారుల చెంతకునరిగి-యెన్నికైంకర్యంబెరుక జేయను-అం
దరిమతికినిఆహ్లాదంబుగ - తలచికోవెలత స్త్రీకులెక్కలో - జారిజేశిరిస
ర్వకాలము - తప్పకనమపగతళిగనొక్కటి - అంతటభక్తులు ఆనంద
ముతో - నిత్యకైంకర్యము నెరవేర్చుచును - కాలమునడుపగ కాళ్లుచేతు
లు - వాపుజూపగావొకదినంబున- తనువిలనిలచుటతాళదనుకొని- బృం
దావనముకుపురోణివేగమె - వ్రాశిబంపెవైష్ణవకులరత్నమా- రంగా
చార్యులరాధాకృష్ణుల - అతివినయంబునఆదరింపుతో - శ్రీరంగనాయ
కిశిరోభూషణము - బహువేగంబునబంపవలయును - తల్లిశిరమునను
తాల్చికన్నుల - దర్శనమొందుచుతరలవలెనని - కాయమునాయువుక
నిపెట్టుకొని - వున్నదిప్పుడెప్పుడోయేవేళనో - వాడలుమిక్కిలి వ్రాది
యున్నది - యీశ్వరాజ్ఞయిఖయెప్పుడొ తెలియదు - తెలిసినవారికి తె
లుపోగవలెనే - కావుననామదికలవరంబును - తీరగతిరుముడి తిరువాభ
రణము - వడిగబంపుమనివ్రాశిన శ్రీముఖం - చదివిజూచుకొని సంభ్రి
మంబుతో - క్రన్ననవ్రాశిరివిన్నపత్రిక - స్వామికొంతయిఖసావకా
శముగ - పంపగలముయనిబహువినయముతో - వ్రాసిబంపిరిపరగుణ
నిధియా - తిరువేంకటరామానుజజియ్యరుపేరిట- చేరిజూచిమరిచెంచ

లబడుచు - అరయరగొక్కరినిఅతివేగంబున - పంపిరిమార్గపుబత్యము
లిచ్చి - తీరినంతకునుతీవ్రంబుగను - రంగనాయకికిరాజముడినివే - చే
కొనిరండనిచెప్పివంపిరి - అంతటవారునుఅతిసంభ్రమముతో - గోకు
లంబునకుగొబ్బునవెళ్లి - రంగమన్నారును రమణికొదెచు - కురుకేశు
లకూరత్తాళ్వారుల - భూతపురీశులబూదతాళ్వారుల - వరవరము
నులనువరుసతోగనుగొని - బృందావనమునుపొడగంటిమని- పూర్వ
జననములఫణ్యబలంబును- కొనియాడుచుగోవర్ధనగిరిశ్రీ - రంగాచా
ర్యులరాధాకృష్ణుల - కనుగొనితెచ్చినకాకితంబును - శ్రీరంగధాముని
శ్రీపాదరేణువ - చందనంబునుసర్వమునిచ్చి - తిరువేంకటరామానుజ
జియ్యంగారి - తిరుమేనుతీరునుతెలిపియుతన్న - పంచినసంగతిపలికిర
ప్పుడు- అదివినివారలుఅతివేగమున - రాజముడినిబహురమణియ్యంబు
గ - తీర్చిప్రోక్షణయుదివ్యతరముగా- జరిపిపద్రమునచక్కగనుంచి- తి
రువీదులందుబహుదివిటులతోను - గొడుగులుచామరకొళ్లునుబట్టుక-
భేరిదుందుభులుబోరునమ్రోయగ - వేదఘోషముల్వీనులకింపుగ - అ
రుళుచెయలుఆర్యులుసేవింపగ- వెడలిరివీధులవేంచేపించుక - సన్నిధి
జుట్టునుసంభ్రమంబుతో - ఆమహోత్సవంబందరుగనుగొని - రంగస్థ
లమువలెరాజిల్లెడియని- మంగళారతుల్మంటపళ్లున- వారిగజేశిరి యి
ప్పురివారలు - సుదినమైననాకశుభముహూర్తమున - రాజముడినియొ
కరాగిడబ్బియన్ - దణుకువపరచిఅరయరుశోడను - తమజనంబులను
తద్దయుజేర్చి - రవాణజేశియురంగస్థలముకు - ముందుత్తరమొకటియు
ముదమొందుచును - ఆభరణంబునుఅంపితిమనియును - వ్రాసినారుమరి
వరరంగార్యులు - చేరిజూచిమదిచెలగుచునుండిరి - యిట్లుండగానుమరి
యిరువదిదినముల-క్లైనాభరణమునెత్తుకవచ్చి- వడతిరుక్కావేరివద్ద
నిలచిరి- కోవెలవారునుగొడుగులతోను- యెదురుగానుజనియెల్లరుగూ
డుక - సన్నిధివలగొనిసక్కారులెక్కకు - రవలుపచ్చలురత్నంబులు
ను- విశేవారిగావెలమదించిరి - రెండిరువదివేలుండుననుచును - మరి
వ్రాయించిరిమాధవులెక్కకు - రమామణియశ్రీరంగనాయకికి- తిరు
మంజనంబుబహుదివ్యతరంబుగ - దధిఘృతక్షీరముమధుతైలములతో -

మెళసిర తీర్థము మెచ్చుగ జేర్చిరి- కర్పూరవిళితగంధము సమర్పించియు- స్వర్ణకుంభములపూర్తిగ చేర్చిన- వెట్టివేరుగలయట్టి తీర్థముతో - సహస్రధారలతో సంభ్రమంబుగా- నిగమవేత్తలు నీరాట్టంబును- సేవసేయగను చేయించిరి మరి - యీరవాడ తీర్థము నిప్పించిరి - మంజకాపును మరి నొసంగిరి - తెరవేయించిరి దేవికినప్పుడు - అందముగా సర్వాలంకారము- సమర్పించి మరి సపర్యలు జేసి - దివ్యతరంబగు దినుసువారియు- తళిగ లెల్లను తయారు జేసిరి - ఆరగింపానర్చందరికిచ్చిరి- అరయరు మొదళ్ళు ఖిలరు సేవింపగ - దేవిముడిని బహు దేదీప్యంబుగ - రాజముడి మిగుల రమణీయ్యంబుగ- తాల్చిరప్పుడు ధగధగమనగను- కర్పూరార్తిచేకనుగొని మరియా - అంజలి జేసుకానందభరితులై- భజన జేసిరి బహుసంతసమున॥

కీర్తన — ఆహిరి రాగం - ఆది తాళము.

రక్షింపుమనవమ్మా - రంగనాధుని తోడ - రంగనాయకీ - పక్షినెక్కు-జగద్రక్షకునికినంత- రంగనాయకీ॥ రక్షింపు॥ యెల్లసిరుల నిచ్చు-తల్లివైనట్టి శ్రీ - రంగనాయకి- నీ - వల్లభునకు చెవుల - మెల్లదెలుపవమ్మా - రంగనాయకీ॥ రక్షింపు॥ తల్లిబిడ్డల బ్రోవ - తండ్రి కెరిగించు- రంగనాయకీ - యిది- తెల్లముగాద- యెల్లరు జెప్ప వినలేదా -రంగనాయకీ॥ ర॥ వేయువిధంబుల - వెతలు జెందినాడ- రంగనాయకీ- శేష- శాయితోడ నాదు- శ్రమలెల్ల దెల్పుమా - రంగనాయకీ॥ ర॥ యీరేడుజగమేలు- ధీరుని రాణియా - రంగనాయకీ- ముక్తి- కోరెద నను బ్రోవ - కోపమేలనమ్మా- రంగనాయకీ॥ ర॥ కావేరిగర్భుని - కాయ్యమైనట్టి శ్రీ రంగనాయకీ- వేగ -రావే నామొరవిని - రంగనికిని దెల్పు- రంగనాయకీ॥ రక్షిం॥ పరిపరివిధముల - పతితో దెల్పవమ్మా - రంగనాయకీ - యీ- ధరలో పుష్పాలరామ - దాసునిదరి జేర్చు - రంగనాయకీ॥ రక్షింపుమనవమ్మ॥

రాగం — నాదనామక్రియ - యేకతాళము.

శ్రీ రంగనాంచారమ్మా - బ్రోవ యిటు- శీఘ్రమె- రాకుండుట కు నేమి- హేతువమ్మా॥ శ్రీరంగ॥ శ్రీ రంగరాయుని - రాణిరో వినవే - కోరినవరముల- కొదువలన్ని యుదీర్చ-రాగదవే-నను-రక్షింపావే- యుదితగవే- యిఖ- నెవ్వరిని- వేడుకొందు॥ శ్రీరంగ॥ పామరుడగున

మ్మ - పాలింపకవీతను - నేమముతో నిన్నే - నెరనమ్మియున్న - వాడన
వే - వరమియ్యావే - కడుపేదనవే - కరుణింపవే ॥ శ్రీరంగ ॥ ధరణీపు
ష్పాలరామ - దాసుని నేలుచున్న - పరమపావనిరో నా - పలుకులను-వి
నవలెను - మది-గనవలెను- యీయీలను॥ శ్రీరంగనాంచారమ్మ ॥

కీర్తన—బ్యాగ్ రాగము - ఆదితాళము.

ఆదిలక్ష్మమ్మ - ఆదరింపవమ్మ॥ అ ॥ మేదినిపై బహు - బాధల
బడినీ - పాదపంకజముల - బటినభటుడను॥ ఆది ॥ పంకజలోచనీ - ప
రమకల్యాణి - కింకరుడనునీ - కృపనాపైయుంచి - సంకటములు బాపు-
సాగిలిమ్రొక్కెద॥ఆది॥ తప్పులెన్నబోకు-తనయు చేపిడకు - యెప్పుడు
నినుసదా - నెదనునమ్మితినా - యప్ప శ్రీహరితో - జెప్పవెమిగుల॥ ఆది ॥
మొరవినవమ్మ- ముద్దులగుమ్మ- పరిపరివిధముల - పతితో దెలిపియీ- ధర
ణీపుష్పాలరామ - దాసునిబ్రోవ్వా॥ఆదిల॥

కీర్తన—జావళిహుసేనిరాగము-చ్రిటపుతాళము.

మోసాము సేయాకా - మోసాము సేయాకా - మోసాము సే
యాకా - వరదా ॥ మోసా ॥ ఆశతో నీపాద - మాశ్రయించిననాడు-
దోసమెంచకుమా - దోసమెంచకుమా - దోసమెంచకుమా - వరదా॥
మోసా॥ పాదసేవకుడను-ప్రాపే గోరియున్నాను-శ్రీధరావీడనూ-
శ్రీధరావీడనూ - శ్రీధరావీడనూ - వరదా॥ మో॥నాడు దుఃఖము దీర్చే-
నాథుడవని నీదు-పాదముల్ నమ్మితీ- పాదముల్ నమ్మితీ - పాదముల్ నమ్మి
తీవరదా॥మోసా॥ఘోరపాపవిదూరా - కోటిమన్మదాకారా - నేర
మెంచకురా - నేరమెంచకురా - నేరమెంచకురా - వరదా ॥ మోసా ॥
నిన్ను నేనమ్మిన - నీరజనయన - నన్నేలూమనీనా - నన్నేలూమనీనా -
నన్నేలూమనీనా - వరదా ॥ మోసా ॥ కంతుజనకనిన్ను - నెంతని వేడు
దు - చింతనీర్చునాదు - చింతదీర్చునాదు - చింతదీర్చునాదు - వరదా॥
మోసా॥ జననమరణామనే - జలనుడిలో జిక్కి - చాల శోషించితి - చా
లశోషించితి - చాలశోషించితి - వరదా॥ మోసా॥ పరిశోధించుటమేల-
పరమాత్మయీవేళ - కరుణజూడుచాల - కరుణజూడుచాల - కరుణజూ
డుచాల - వరదా॥ మోసా॥ ధరణీపుష్పాలరామ - దాసుమొరవినుమా

తరుణమాబ్రోవ్రాసా - తరుణమాబ్రోవుమా! - తరుణమాబ్రోవుమా - వరదా॥మోసాము॥

కీర్తన—అపురూపరాగము-రూపకతాళము.

స్వామినీదయరాదా-వాదా-మోమిటుజూపరాదా-మోసబుచ్చకనాధా॥ స్వామినీద॥ యెంతనివేడుదు - యెటులనేతాళుదు - యింతిసమేతుడై -యిందురమ్మినాదు॥స్వామి॥భక్తవత్సలుడని-ప్రఖలియున్నట్టిదేవ - ముక్తియొసగుములో - ముకుందమహానుభావ॥స్వామి॥ తామసమిఖమేల - ధారుణిపుష్పాల - రామదాసునినేల - రమ్మియీచలమేల॥ స్వామినీదయరాదా॥

కీర్తన—జావళిమోహనరాగము-ఆదితాళము.

కావేరితీరనివాసా - కౌస్తుభభూషా - నను - కావురంగేశా- నను కావురంగేశా- నను కావురంగేశా॥అ॥రావేరవికోటితేజ- రాజీవాక్షా నీవేతల్లితండ్రివనీ - నినునమ్మితి శ్రీశా-నిటురాసర్వేశా - వో॥ కావే॥ కామజనకసన్నిభ - కావగరాదా - తామసమేలరానేనీ - ధాసుడగాదా - దయయుంనాధా - వో॥ కావే॥ సాధుజనపోషకనా - శ్రమదీర్ప రాదా - పాదసేవకునియిఖపరి - పాలింపరాధా - పంతమేలనాధా- వో॥ కావే॥ శ్రీశజగధీశనన్ను - మోసబుచ్చకా - దాసుడౌపుష్పాల రామ - దాసపోషకా - దరిజేర్చుమిఖా - వో॥ కావేరితీరనివాసా॥

ఖడ్గా॥ సర్వజనులునుసంతోషించిరి - అంతనక్కడధికారులుజేరి- కైంకర్యపరులకు ఘనమర్యాదలు!- జేశివిధులకుసెలవొసంగిరి - షిష్టభక్తులు- ప్రీతితనరనా - అధ్యయనోత్సవ-పగుల్పత్తు పడి యేత్తసేవను- యేకాదశియేకాంతసేవయు - నాదగాగలయిఖలవిభవములు - సేవజేశిచెంతనునే తెంచెదు - పుష్యమాసమునపుత్తించినబహు - ప్రభలతరంబగు బ్రహ్మోత్సవము - పదిదినంబులుభక్తివినుతులై - కనుగొనీకన్నుల కరువుదీరగను- సదనమునకుజని సంభ్రమంబుతో-పరమాత్మునితనభావంబునను-నిలుపుకొనుచుమరినిద్రజెందెను -మెలుకువజెందిమేదినిసురుడు- కావేటికరిగి కాలోచితంబులు-తీర్పవలయునని తీవ్రంబుగను-లేవబోవగాలేవశక్తియు- కనబడకుండినకా

అనఘవము-యేతెంచెనుయనియెన్నుచుతలయువ్రాచియాచియాశ్ర
గళయునుని-పాదద్వంద్వముపరన జేసుకొని-భట్టరుమొదలగుపరమాచా
ర్యుల- అణ్ణాన్ మొదలగుఅఖిలాచార్యుల- పిలువనంపిబహుప్రియవాక్య
ములతో-అణ్ణనుజ్ఞాచియానతిచ్చిరి- కృపాజలధియాకువలయనేత్రుని-క
టాక్షమిప్పుడుకల్గినన్నమరి-పరమునకిప్పుడుబయిద్దేరుమయని- అనుజ్ఞ
యొసంగిరియఖిలాచార్యుల- బిలువపించియిది ప్రభలపరచితిని-గనుకన
న్నుయిలకడతేర్చుటకును- ఘనులుమీరనికడువినయముతో- నుడివితన
దుమరియొండలిమరుగుకై- ఉప్పమీరెముందుంచవలయునని- అడిగినవా
రట్లనెకానిమ్మన- వెవధిలేదుబహువేగంబునను- ధరనుపొగడగలధా
తృవత్సర- కుంభమాసమునకూడియున్నది - సప్తమిబహుళయుచం
ద్రదినంబున - అనోరాధగలయర్ధరాత్రిని - సరుగుటస్థిరమత్యగ్నతప
దవికి- అనవినియందరుయద్భుతమొందుచు - పగలురాత్రులొకపట్టుగ
నుండుడు - కనుగొనుచుండిరికాలమానమును - అంతటభక్తులుయాది
నంబున- శిష్యజనులనుశీఘ్రమె బిలచి - కావేటికరిగి కడవ తీర్థము-
చేకొనిరండనిచెప్పిపంపిరి - వారట్లగెనేవడిగనుబోయి- తెచ్చిరితీర్థము
తీవ్రంబుగను- వెచ్చజేశిరివేగంబుగను- తీర్థమెత్తుకొనితిరుమేనంతయు
శోధించుకొనిశుచిపటంబులు- ధరించితిరుమణితావడంబులు- మంత్రా
ర్థంబునుమననజేసుకొని - తిరువారాధనదివ్యతరముగ - కరివరదునకు
కమలాలయకును - చక్రవర్తికినిజానకమ్మకును - సాలగ్రామముల్స
ర్వంబులకు- తిరుమలజనాదితిరువారాధనయు-అతిభక్తినితామంతయు
దీర్చి- అంజలిజేసియుఅనిరియప్పుడు- సర్వలోకశరణ్యసీకు - సైత్యోప
చారముల్ జేశితినిఖ- పరలోకమందునీపదపంకజములు - సేవజేతునను
చేకొనువేగమె- అనిదృఢభక్తితోయానందముతో- పద్మాసనముతోభ
గవంతునెదుటను- అంజలిహస్తులై యష్టాక్షరియు - మంత్రార్థంబును
మదినిదలచుకొని- స్మరణజేశిరిసంధ్యవరకును - అంతటనార్యులుయతి
వేగంబున- స్థలసుద్దియునుసర్వముదీర్చి- యెతులకుజేశెడియెల్లకార్యము
ల్-జరుపగగలిగినసాధనంబులు- సమకూర్చిరియొకక్షణములోపల-అం
తట-సంధినమర్థరాత్రిరి- అహోశయమునికినిఅరవణసాదము - ఆరగిం

శ్రు చేశా ప్రసాదము - తీర్థంబును మరి తిరుతుళాయియును - కొని తెచ్చి వసగి రికొవేలను.డి - తీసుకొనుచును మరి తిరువాక్కనను - వుంచుకొనిరి ముదియు ప్పొంగుచును - అంతట తనువు వనాత్మయు వెడలి - దేదీప్యంబుగ తేజరిల్లుచు - బ్రహ్మకపాలము పెట్టి వేగమే - రంగనాదు పదరాజీవంబుల - అమృత ధారలను అనర్జోచ్చెను - అంత నార్యులానంద మొందుచు - చరమవిగ్రహము చెచ్చరగనెత్తి. పవళింపజేసి మరిభక్తితో నప్పుడు - ఆరాధనాది క్రియలన్నియు జేసి - తిరువారాధన తీర్థంబుగను - పట్టుపుటములను బాగుగతీగ్చి - సర్వజనులకు సమాచారములు - రామానుజజియ్యరు రాత్రిదినంబున - తిరునాట్టుకరిగిరని తెల్పిరెల్లెడల - అంతటయినుడుదయాద్రిని వెలిగెను - విన్నజనులు బహువేగంబునను - పిన్నపాపలును పెద్దలు మొదలుగ - అన్నిదిశలనుండందరువచ్చిరి - భజనదాసులును భక్తివినుతులై - తంబురకరతాళంబులనెత్తుక - గుములు గుములుగా గూడుకవచ్చిరి - శ్రీవైష్ణవబృందము శీఘ్రంబుగను - కడవలెత్తుకొని కడు వేగంబున - నూటికరిగి కాటి వేజలంబును - సుచర్యాభుక్తై తెకొని వచ్చుచు. ఆళవార్ దార్ స్తోత్రం మనుసంధింపుచు - తేగిరిత్వరలో చరమక్రియలను - యెతులకు మునుజరుగే రీతిగను - ఆరీతిగనే యార్యులు చేరి - శ్రీచూర్ణపరిపాలన శీఘ్రంబుగను - వేదోక్తంబుగ విధులు దప్పక పాలనజేసిరి బహుప్రసాదమని - అంగీకరించిరి యఖిల బృందము - అంతలోన అభ్రాగియమణవాళుని - పరివిటమాలయు బహువాద్యములును - గొడుగులు చామరకొళ్లు మొదలుగ గజతురగంబులు గారికాహళులు - వేదఘోషచే విప్రజనంబులు - చారుతీరి వెనుభజనజనులతో - విపులవిమానము వేట్కమీరగా - పరముననుండియు బయిల్ దేరెనొ యని - పొగడువారును పాడగనువారును - సాగిలబడి మరిసాష్టాంగంబుగ - మ్రొక్కెడువారును సొక్కెడువారును - యీరీతిగనెల్లెడలను ధ్వనితో - సన్నిధికిని మరి సవ్యముగాను - పచ్చతోరణపందిళ్లనడుమను - చిత్రోత్సవమున చిత్రవీధిని - తిన్నతిన్నగా తిరిగివచ్చిరి - పరివిటమాలయు బహుమానంబును - తిరువేంకటరామానుజజియ్యంగారికి - తిరుముడికట్టిరి తిరుమాలయును - అట్టునని డిమరియానందముతో అడ్డులేకను యార్యజనులకు - స్వర్ణదానములు సొంపుతో నొసగియు -

విగ్రహమెత్తియువిమానంబుపై - నునిచిరియెల్లరు కనుగొనునట్లుగ.
అంతవిమానంబాదివాహకులు- వేంచేపించుక వెడలిరప్పుడు-స్తోత్ర పా
ఠముల్ సొంపుతో జదువుచు- అరుళిచెయిలుమరియనుసంధింపుచు కొల్ల
డగట్టునకొమరుమిగిలిన - ఆళవర్ చార్ వడియనెడుభూమిని - చేరివి
మానముచెచ్చరనునిచి- భూమినిలువుపొడుగంతయు త్రొవ్వి- తిరువేం
కటరామానుజజియ్యంగారిని - తిరుపళ్ళిచ్చేరిదివ్యతరముగ- అణ్ణాది
యాచార్యులెల్లను - ఉప్పుకరములనువానరగఫూని - వరుసతోనావై
రాగ్యనిపుణులౌ - కైంకర్యనిరతులుకామరహితులు - శ్రీమాన్ అప్రగి
యమణవాళజియ్యరి - తిరువడిసమ్బంధులుదివ్యపురుషులు - సర్వోత్త
ములునుసాంప్రదాయులును - కాషాయధరులునుఘనవాత్సల్యులౌ.
యతీంద్రులకువీరెల్లరుగూడి- ఉంచిరిప్పనువాడకియంతయు- మరు
గుజేశిరి మదినివగచుచు - యింతటివారినియిఖకనపోదుమె - అవుతా
రవిగ్రహంబనికొనియాడుచు- అందరుతమతమఆస్మగృహంబుల - చే
రిరి పిమ్మటజలపానాదులు- చేసిరియావలచరిత్రమంతయు- చెప్పెద
వినుడుమీచెవులకింపుగా- అంతటదినదినమందరుగూడి - యెతులకుజరి
పెడియెల్లక్రియలను - దేశాహస్సునదిశలుపొగడగ - నారాయణబలి
నాలాయిరములు- అధ్యయనంబునుయద్భుతంబుగ-అధ్యాపకులునుయ
ఖిలరుగూడి - తిరువీధులందుబహుదివ్యతరంబుగ - సకలవాద్యములు
సందడిజేసుక-ఇయల్ సేవతోయెల్లవీధులను -తిరిగివచ్చిరితిరుమాళిగకు-
చేరివడిగహరి సేవకులందరు - వుత్సాహముతో వృదయంబునను -
ధాతుమరయునుచరమశ్లోకము - అనుసంధానంబైనతోడుతో - విధ
విధంబులనువినియోగంబులు - చేసిస్వాములకుచేతికొలదిని - సంభావ
నములుచక్కగనిచ్చిరి- తదియ్యారాధనదండిగజేశిరి- అణ్ణన్ మొదలగు
అఖిలాచార్యులు- అందరుపూనుకయతివైభవముతో - తిరువధ్యయన
ముదివ్యతరముగ- కొనసాగించిరికొదువలేకను- అదిగనిపొగడనుఆది
శేషుడాయమరేంద్రాదుల- కలవిగాదుఅమ్మహాత్మచరితము- ఖడ్గరూ
పముగ కలియుగంబున - సంక్షేపంబుగ సర్వజనులకు - తెలియవలె

యునని తెల్లముగాను- ధరలోపుష్పాల రామదాసుడియ్యులను- నేర్పుకొలదిని నెరవేర్చితని- హరిభక్తులువినియానందముతో- తప్పులున్నను దయ రక్షింపుడు - జాదిపాట్ల సారంబురీతిగా - హంసరీతి యమృతంబుగ్రహించుక- సకలరుచేకొనిసంతోషింపుడు - పద్యగద్యభావంబుతెరుంగను- అర్థపాటమణుమాత్రంబెరుగను - అస్మదాచార్యుల అంఘ్రిద్వయముల - బలిమినియిలనిదిపలికితిగాని- వేరెబలిమిని వెతకలేదుభువి- భక్తితోపఠియించినవారలకును- విన్న వారలకు కన్నవారలకు - పున్నతఃపదవిని వెన్నుడొసంగును - కల్లగాదుకమలాక్షు డెరుంగనూ॥ ఇంతటిమహానుభావులెవరొ తెలుపుమనసా - సంతతంబు వేంకటాద్రి- సద్గురుచరితము గనుమనసా॥

తృతీయ్యాశ్వాసము.

గద్య * తదనంతరము శ్రీరంగనాయకి భక్తులకు స్వప్నసాక్షాత్కారంబై రాజముడిజేయుమనుటయు భక్తులుతద్వృత్తాంతంబు నచ్చటియధికారాదులకు నెరుకజేశి యాచించిఒప్పించి జేయించుటయు అట్టిసమయంబున గోకుల బృందావనంబున నుండి రంగాచార్యులు రాధాకృష్ణులు శ్రీరంగనాధుని సేవార్థులై యేతెంచుటయుభక్తులు యీకయింకర్యవృత్తాంతంబును శ్రీమాన్ రంగాచార్యులసన్నిధిని యెరుకజేసి వొప్పించుయిప్పించి కైంకర్యంబుపూర్తిజేయుమని ప్రార్థించుటయు రంగాచార్యులవారు ధన్యోస్మియని అంగీకరించిరాధాకృష్ణుల చేతికిప్పించుటయు అఖిలాండనాయకుండగుకళ్యాణగరుభక్తులస్వప్నంబునయేతెంచి విమానకైంకర్యంబొప్పుకొను మనుటయు భక్తులుభగవదాజ్ఞా ప్రకారంబు తత్కయింకర్యంబు నెరవేర్చి శ్రీరంగస్థలంబు నుంజేరి సన్యసింపంగోరి తంబూర కరతాళాదులను తమప్రియశిష్యులగు దేవేంద్రపురంనారాయణదాసుచేతికిప్పించిమనదాసగోష్టులందరున్ను భగవద్గుణానుభవంబు చేయుచుండుండనినియమించితాము శ్రీమాన్ శ్రీరంగనారాయణజియ్యంగారిసన్నిధిజేరి సన్యసించి తిరువేంకట రామానుజ జియ్యరను దివ్య తిరునామంబు వడయుటయు శ్రీరంగనాయకికిఆచంద్రార్కపరియంతముఅరవణసాదంబునారగించునటు

లయేర్పాటు జేయుటయు పిదపకొన్నిదినంబులకుం దేహాజాడ్యంబాడ ముటయు రాజమడేనిమిత్తమై అరయుగ్లచే పురోణిద్రావాసిబృందావనం బునకుంబంపుటయు తత్పురోణిచేకొని అచ్చటివారలు కైంకర్యముపూర్తిజేయించిరాజమడేని బృందావనంబునవూరేగించిబంపుటయు శోడ చోప చారంబులు జేసి వచ్చిన రాజముడిని సమర్పించుటయు భక్తులకుచరిమదిశ ప్రాప్తించుగుటయు తమనిర్యాణ కాలమును అణ్ణన్ మొదలగువారికెరుక జేసి తన్నుకనిపెట్టియుండుమనుటయు పరమపదప్రాప్తి ప్రభావమును చరమవిగ్రహంబును సన్నిధిమరియాదలచే తిరుప్పళిజెప్పుటయు నిరుద్ధ్యయనయుచ్చవమైభవంబునుగల తిరువేంకటరామానుజజియ్యంగారి చరిత్రంబునందు తృతీయాశ్వాసముసంపూర్ణము.

క॥ ద్విజవినద్రావాసినయా। మతిమంతులకెల్లగల్గ మహదైశ్వర్యం। విదితంబుగవిన్ననుయహి। పతిశయనునిపాదసేవబడయుదురవనిన్ ॥

కీర్తన — రాగం ఓలహరి - ఆదితాళము.

ముద్దులరాధాకృష్ణయ్యా - మదమడిలోనను బ్రోవవయ్యా॥ వా॥ ము॥

అ॥ వద్దులాడక ఫణిరాజశయన - యే - ప్రొద్దును - నినుసదా పొగడుచుండెదను॥ ము॥ సరసిజభవనుత సమయము రా - గిరివరమునినుత - శ్రీకృష్ణ మెరా - మరువకురా - మొరవినరా - మురహరినిను నెరనమ్మితిరా - వా॥

ము॥ కోమలమేఘ శ్యామలరూప - గోపగించకొంటి శ్రీప - వాప్రతాప - యదుకులదీప - యిభవరదువను యిటురా - భూప - వా॥ ము॥ ధారుణిలోవుష్పాలరామ - దాసుని బ్రోవుసహస్రనామ - పరంధామ - రిపుభీమ - తరుణమిదియెనను - దయజూడుమ - వా॥ ముద్దులరాధాకృష్ణయ్యా॥



ఉపచ్ఛారకీర్తనలు.

తెరవేయడము — అహిరిరాగం - ఆదితాళము.

తెరవేయరమ్మా - శ్రీధరునకు - తెరవేయరమ్మా॥ అ॥ తెరవేయరమ్మశ్రీదేవచేవుడైన - అరవిందనయనుండారగించుయిపుడు॥ తెరవే॥ ఖలులదునిమినక్రష్టముదీరమనయింట - పలువిధభోజ్యమింపలరసార

గించు॥ తెర ॥ కోసలరాముడు కూరిమితో దత - దాసునింటవిందుకో సేయుసమయము॥ తెర॥ తడవేలజేశేవు తరుణిరో శ్రీహరి - బడలియు డుటనీదు భావమెరుకలేదా॥ తెర॥ ధరలో పుష్పాలరామ దాసునిరక్షించు - కరివరదుసియా కలిదీర్చ సమయము॥ తెరవేయ॥

ఆరగింపు— హిందుస్థాని కాపి-ఆది తాళము.

ఆరగించరార-యఖిలలోకాధార-ధీర శ్రీసీతాదేవిసమేతా॥ఆర॥ సారమౌయతిరసము చక్కెలము మనోహరము - పూరితేణి కర్జూలడ్డు బూందిసహితముగ॥ ఆర ॥ పూసకజ్జాయములు దోసెయావడలు - వాసనగల్గు ఫేణి-వడలువాంచదీర ॥ ఆర ॥ అప్పములుసుఖయుయద్భుత యిడ్డలి - నిప్పటియుక్కెర పోళినింజనేత్రిని ॥ వార ॥ వలనొప్పు పుళి కావుపాల్కోవదూద్పేడ- అలివేణిసీతతోడనానందముగనునే॥డార॥ కమ్మనిమణుగుపువ్వులు కనకపళ్లెరములోను - యిమ్మరితి జిలేబితమకుయిష్టమున్నంతవరకు॥ ఆర॥ పొంగలి చక్కెరపొంగలిదద్ధ్యోధనము - బంగరుపళ్లెరమందు బకాళబాతుతో కూడా॥ఆర॥ మొళహోర క్కెరవడిశల్ పుళిహోర యెల్లోర - తెళిగలన్నియునా తల్లియు నీవును॥ఆర॥ పరుపునెళి పొరియల్ పచ్చళ్లుతో గయులు - వరుసతో నప్పళములు వరుగుశాత్తమధుతో॥ఆర॥ వెండిదొన్నెలయందు నిండిన కణ్ణముదు - చుండినపాలముదు కుండలికయనయిందు॥ఆర॥ వాసనగల్గు నెయ్యిదోసెదుంచెదము - వాసుదేవనవరత్నాసనమున నుంపి॥ఆర॥ కమ్మని పెరుగు వూరకాయలతోను - నిమ్మళముగనీ నెలతనుగూడుక॥ఆర॥ పనస ద్రాక్ష అరటిఫలములుదాడింబ - అనాసమామిడి వెలగ యద్భుతఫలములు॥ ఆర॥ పుళికావుదోసె సేమ్యా బర్ఫీగుజిరి - అలివేణిసీతతోను నానందముగనునే॥డార॥ ఎచ్చురుచిగల్గిన కిచ్చిలిఫలములు- అచ్చుతజంబునేరేడఖిలఫలములను॥ఆర॥ సారెపప్పును వేరు చనగముంత మామిడి - కోరినజీడిపప్పు కొదువలేకనుయిప్పు॥ డార ॥ వడపప్పుపానకము వరదవెంకటరమణ- పడలేక మోళనీరు దాహముతనిషిదీర్చ॥ ఆర॥ చందనపుష్పములు చేతివిడె

కులొసగి - అందమౌ సరిగె శాల్వలమరగ గప్పెదను॥ఆర॥ ధరణి పుష్పాల రామదాసుని సదనమందు - కరుణతో శ్రీలక్ష్మీ కాంత సహితముగ॥ఆర॥

తెరవిచ్చడము_ధనాసరి రాగం-రూపక తాళము.

విచ్చరేరఘు - వరుడుందు తెరను - చెచ్చరను॥ విచ్చ॥అ॥ పచ్చవిల్తు గన్న యితడు - పణతులారమనకు నేడు - యిచ్చటీస్త్రు బోచు వినుడు - యిప్డు తెరను విచ్చిజూడు॥విచ్చ॥ ఎన్ని కోచుపలున్న గాని - అన్నియు పోగొట్టు పూని - వెన్నుడైన శ్రీరాముని - సన్నిధిలో పలికిజని॥ విచ్చ॥ భక్తుల సతతంబు మెచ్చు - పరమపదనివాసమిచ్చు - రక్తిమీర నఘము వ్రచ్చు - ప్రభువితడే తెలియవచ్చు॥విచ్చ॥ విరుల రామదాసవరుని - కరుణ నేలునట్టి హరిని - పరిపరి తెలుగులను మదిని - బాడియాడి వేడియిపుడు॥విచ్చ॥

గంధమలదడము_ సురటి రాగం-ఆది తాళము.

గంధమలదరారే - శ్రీహరికినీ - గంధమలదరారే॥ అ॥ గంధమలదరారె - అందరు గుమిగూడి - యిందిర వాసమౌ - సుందయురమున॥గంధ॥ చిత్తజజనకుని - చిత్తము రంజిల - అత్తరు పునుగు జవ్వాజి - కస్తూరిగూర్చి॥గంధ॥ నగధరుడగు శ్రీమన్నారాయణు కర - యుగములు బటిఅగరు - కుంకుమగూర్చి॥ గంధ॥ చందనరోజా - సంపంగత్తరులను - యిందుముఖులు రఘు - నందనునికిపుడు॥గంధ॥ పుష్పబోణులందరు - నవ్వుముఖముతోను - పుష్పల రామదాసు - చిప్పననొసగిన॥ గంధమలదరారే॥

పుష్పహారంబులు వేయుట_ రాగం పంతువరాళి-రూపక తాళము.

విరిసరములు వేగవేయరే - శ్రీహరియురమున జారమిగుల॥విరి॥ అ॥ కరుణలోలు కురుక్మిణీ - కాంత సహితముగనున్నాడు॥ విరి॥ కంసచాణూరులతో - కయ్యమాడిబడలిసయీ - హంసగమనుజనకు మెడను - హారములనుయాత్రితోను॥ విరి॥ చంపకమరువంపు జాది - చేమంతియు మల్లెముల్లె - సొంపుగ పన్నీటముంచి - సొగసుగాను చేజాచి॥ విరి॥ ధరలో పుష్పాల రామ - దాసులెల్ల తనివిదీర - విరుల నెత్తి శ్రీరమా - విభుని మెడను విభవముగను॥ విరిసర॥

విడెయమిప్పించడము_బిలహరి-ఆది తాళము.

వీడెయామునిప్పించరే - వేడుకతో డుత రామునకు॥వీడె॥ అ॥ నేడు

పూబోణులుగూడి - పోడిమితో కర్పూరమిళిత॥ వీడి ॥ జాదికాయశోంఠియును-జాపయుత్రమేలకాయయును- తేజమలరుగొబ్బిరగూర్చి- దేవదేవుడైన హరికి॥వీడి॥ చక్కనివక్కలపొడియు- మక్కువతోలవుంగమిడియు - మిక్కిలిచిగురాకుగొనియు - వొక్కటొక్కటిగయేరికొనియు॥ వీడు ॥ నారదాదిమునులుచూడ - నలువుగరంబాదూలాడ - ధారుణిపుప్పాలరామ - దాసులెల్లహరినివేడ॥వీడియా॥

విరులుచల్లడము—కమాస్ - రూపకతాళము.

విరులుజల్లరేరమా - విభునిశిరముపై॥ విరు॥ అ॥ కురులుతోలగనొత్తిమల్లె - విరులుకరములందునెత్తి॥ విరు॥ వారిజాతలోచనునకు-చారుపీతాంబరునకు - పారిజాతపుష్పములను - పద్మపాణులందరును॥విరు॥ కోసలపురవాసుడైన - కోదండశ్రీరామునకు - దాసుడౌ పుప్పాలరామదాసునుతుని వేడిపాడి॥విరులజల్లరే॥

ఉపచారకృతి— తోడిరాగము - రూపకతాళము.

ఉపచారముచేకొనుమ - వుల్లములరజేసెదనునా॥ఉప॥ అ॥ కృపనాపైచాలనుంచి - కూరిమితోలక్ష్మిసహితంబుగ - కూర్చుండుకొని॥ ఉప॥ సంపంగితైలమంటి - సొంపుతోజలకంబువ్వారి- తెంపుమీరవస్త్రముచే తేమయునొత్తి - యింపుగ సాంబ్రాణిధూపయు - నిచ్చిపీతాంబరముగట్టి - పెంపుగకూర్మాసనమిచ్చి - వేచక్కంగాతిరుమణి- శ్రీచూర్ణంబునునిడగొని॥ఉప॥ మరువముకురువేరుధవన - విరిసరములుమెడనువేతు- పరిమళమిళితంబుపన్నీరునుచల్లి - శిరిపరగంధంబుమేనశృంగారముగనలది - వికవికగలచామరములతో - విశదపదములబట్టి - పిశకెదమనసునుబెట్టి॥ఉప॥ తిరువాభరణములుచాతి - తిరుతుళాయిమాలెవేసి - కరయుగములతోకర్పూలారతులెత్తిపరిపరివిధములప్రసాద-ఫలములసహితంబువుంచి - ధరలోపుప్పాలరామదాసులు - సమర్పింతుముమాదోసములెంచకకొనుము॥ఉప॥

త్రిష్టితీయడము— రాగంమెమున-రూపకతాళము.

త్రిష్టితీయరమ్మా। అభీష్టవరదుడగురామునికి॥ త్రి ॥ అ॥దుష్టరాక్షసులనెల్ల- దునిమెదననికరమున బట్టియున్న- వింటికినీ- వణతిసీతా దే

వికసీ॥ దృష్టి॥ కమలనిభనయనములకు - కంకణకేయూరములకు - విమలశరీరంబునకు-విజయరాఘవునకు నేడు॥ దృష్టి॥ శిరినివాసవతుమునకు॥ శిష్టజనరక్షునకు - నిరుపమాన తేజునకు - నిఖిలరాజరాజునకు॥ దృష్టి॥ ధరలో పుష్పాలరామ-దాసహృదయవాసునకు- పరమభక్తితో ప నేడు- పణతులెల్లగూడియిపుడు॥ దృష్టితీయరమ్మా॥

ప్రొద్దాయనని దూతికబిలవడము— రాగం కల్యాణి-రూపక తాళము.

ప్రొద్దాయనురఘువీరా- కలిమి- ముద్దియరమ్మనె రారా ॥ అ॥ గద్దియపైనుండి కాలనుగడిపెదు- నిద్దురవైశైతె - నిలువసహింపదు॥ ప్రొ॥ అత్తరుపన్నుగు చందనముపన్నీరు- అగరుజవ్వాజి సుందరముగాను- యిత్తరివిరిజాజి మెత్తపైనుండిమీ - పొత్తుగోనన్ను బోయిదెమ్మన్నది॥ ప్రొ॥ తపనియ్యదివ్యసువేలా- దుష్టదైత్యకాల సురపాలా- నేడు- అపరాత్రివేళాయ యిపుడునన్ను బోయి - కపటనాటకనన్ను క్రన్నన చెమ్మనె॥ ప్రొ॥ శయ్యాగలంబుననుండి - మిమ్ముచయ్యనరమ్మనెరండీ- వొయ్యారివగదమీ- రియ్యడనుండుక-వెయ్యారువిధముల వేడుకన్నను రారు॥ ప్రొద్దాయ॥ ధరణిలో పుష్పాలరామ దాసవరులెల్ల- సత్యంత ప్రేమ- నిజే-కరమునతంబూరుసరగునధరియించి- పరిపరివిధముల ప్రస్తుతించెదరిపుడు॥ ప్రొద్దాయను॥

పవ్వళింపు— రాగం ఆహిరి- అటతాళచాపు.

పవ్వళించవయ్యాయిపుడు-పరమపురుష ప్రొద్దాయనయ్యా॥అ॥ పువ్వులతో పరిపించితిశయ్యా - ఘుగ్యాపరంగనుకన్నయ్యా॥ పవ్వళిం॥ అత్తరుపన్నీరలదుకను ముత్తెముల్రత్నములు మెరయగను - చిత్తజుతల్లితోడుతను- శ్రీరామా- వేట్కలుమీరగను॥ పవ్వ॥ అండపిండబ్రహ్మాండంబూల - నిండియుండు తిరు బాజకదల- పండుకొనుముస-ద్భక్తపాలపరమపురుష-ప్రొద్దాయ యీవేళ॥ పవ్వళించవయ్యాయిపుడు॥ నీలమేఘశ్యామలగాత్ర - నిరుపమానగుణచరిత్ర - చాల ప్రొద్దాయపవిత్ర- సాంబశివునికత్యంతమిత్ర॥ పవ్వళించ॥ శ్రీశజగదీశ-సర్వేశ- శేషశయనసుప్రకాశ- ఆశతోబవ్వళించుమశేష- ఆశ్రితజనసంతాపవినాశ॥

మవ్వళించ॥ పుడమిభద్రాద్రిరామదాసుని- పుత్రునిగ నేలుకొన్నా వెపుడా ని- నెడుమరనివాసుండని- నేనుకొనియాడుచుండెదని॥పవ్వళించవ॥

ధాటిహెచ్చరిక.—సౌరాష్ట్రము-రూపకతాళము.

శ్రీజానకిరామా - తులసీమాలికాధామా - రాజా నేడుమరకో దండ - రామా హెచ్చరికా॥శ్రీజా॥ జితభార్గవ రామా - పతితపావ ననామా - వ్రతకామా శ్రీకోదండ - రామా హెచ్చరికా ॥ శ్రీజా ॥ ఇన కులసార్వభౌమానుతమునిసత్తమస్తోమా-రణభీమా శ్రీకోదండరామా హెచ్చరికా॥శ్రీజా॥ శ్రీభద్రాద్రిరామదాసాహృదయేశా - వాసిగ నినునమ్మితీ - హృషికేశా హెచ్చరికా॥శ్రీజానకి॥

లాలి.—ఆనందభైరవి-చాపుతాళము.

లాలికోదండరామా - శ్రీరామ - లాలిరణరంగభీమా - లాలిజ యరామరామా - జానకీ - రామకల్యాణరామా॥ లాలి॥ అయోధ్యపు రమువిడచి - తపసితో - వయ్యారముగను నడచి - వెయ్యారు ఖలులన ణచీ - సవభ్రాత్రి - అయ్యాజేశితివిసిలచీ॥ లాలి॥ తపసితోడుతా రాగను. పదముచే - తరుణిజేశితివిశిలనూ - కపటఖరదూషణులనూ-దునిమినా- కాకుస్థరామునకునూ ॥ లాలి ॥ జనకనగరమునకేగి - అందున్న - జగతి నాథులను నెఱిగి - కనకమయజ్వాలకలిగి - వున్నవిలు - ఖండించితీవు వె లిగి॥లాలి॥ జనకుడునుసంతసించి - తనపుత్రి - జానకినిసీకునిచ్చి- వినయ లక్ష్మణునిబిలచీ - వూర్మిళను - విదతినిచ్చేను మెచ్చీ॥లాలి॥ ధరలోభద్రా ద్రిరామ - దాసులతో - తరలితివిసార్వభౌమ - పరమకృప తోనురమ్మా- నేడుమరపాలితకోదండరామా॥లాలికోదండరామా॥

శోభనము— రాగంపంతవరాళి- రూపకతాళము.

శ్రీరఘుకులచెంద్రునకు- శ్రితజనసంరక్షునకు- ఘోరకలిసంహా రునకుకోమలవర్ణునకూ ॥ శోభానే ॥ జనకజమనోల్లాసునకూ- సాదు హృదయవాసునకూ- సనకాదివంద్యునకూ- సద్గుణసాంద్రునకు ॥ శో భానే॥ నిరుపమసంకాశునకూ- నిగమసంచారునకూ- గరుడతురంగున కూ- కల్యాణరామునకూ॥శో॥ధరణీకళత్రునకూ- తామరసనేత్రునకూ- పరమపవిత్రునకూ- భక్తజనమిత్రునకూ॥ శోభానే॥

జోల — రాగం నీలాంబరి - అటతాళచాపు.

జోజో జానకిరామా - జోజో దానవభీమా - జోజో కౌసల్యారామా - జోజో కేశవనామా - జోజో ॥ జోజో దశరథబాలా - జోజో దివిజులపాలా - జోజో అసురులకాలా - జోజో లక్ష్మీలోలా ॥ జోజో ॥ జోజో కోసలవాసా - జోజో మునిహృదయేశా - జోజో పాపవినాశా - జోజో రవిసంకాశా ॥ జోజో ॥ జోజో నేదుమరరామా - జోజో పుష్పాలరామా - జోజో పాలితకామా - జోజో కోదండరామా ॥ జోజో ॥

నిదురబుచ్చడము — రాగం శంకరాభరణం - రూపకతాళము.

నిదురపో రఘువీర - నీరదశరీరా - కుదురుగా బవళించు కువలయాధారా ॥ నిదురపో ॥ కనకంబుతొట్టియిటు కదలుచుండగనూ - వెనుదగిలి చెలికత్తె విసరుచుండగనూ ॥ నిదురపో ॥ పచ్చచిలుకయుమధ్య ఫళఫళ నిమెరయా - మెచ్చైనముత్యసరులెల్లడలజ్వోలియా ॥ నిదురపో ॥ మిన్నునను న్న సురకిన్నెరులుబాడా - చెన్నుమీరగనప్సరనులుకొనియాడా ॥ నిదురపో ॥ బంగారుగొలుసులను పణతులిరువరునూ - పొంగుచును చేబట్టి యూచుచుండగనూ ॥ నిదురపో ॥ ధరలో పుష్పాలరామ దాసుల నేలగనూ - కరుణతో వెలసితివి కల్యాణముగనూ ॥ నిదురపో ॥

ఉయ్యాలనూగుట — రాగం - నీలాంబరి - అటతాళచాపు.

ఉయ్యాలలనూగుమాయయ్యా - రామయ్యా - వొయ్యననుఫణిరాజశయ్యాపైనయ్యా ॥ ఉయ్యాలల ॥ దశరథుని వ్రతమహిమవల్ల జనియించి - కుశికాత్మజునియాగ గుండమునమెల్ల । అసురులనుద్రుంచిదిశలెల్ల - నీదివ్య - యశముగొనియాడ - యాజ్ఞ్యముగాచితల్ల ॥ ఉయ్యాలల ॥ జనకమహారాజా ప్రోలుననూ - విలువిధ్య - ఘనముగనుజూపి - నృప - గణముపొగడగనూ - జనకజను పెండ్లాడితిలనూ - కౌసల్య - మనముననుసంతోష - మునజలంగ గనూ ॥ ఉయ్యాలల ॥ ధరలోను పుష్పాలరామ దాసులకు - కరువారనీసేవ - కలిగించురామా - శిరిచెలగునెదుమరసుధామా - నీలాంబరినిచానేడనూగు - ధరణిజాకామా ॥ ఉయ్యాలలనూగుమాయయ్యా ॥

నందడింపకు — రాగంజంఝూటి - రూపకతాళము.

సందడింపవలదు రారె సఖియలందరూ - మిగుల ॥ అ ॥ యింది

తపోధుండలని- యిపుడేని ప్రచెందెనూ॥ సం॥ ఖలులనెల్లగొట్టినయాయాలతలెల్లదీరనూ- వెలలేనిశయ్యపైని- వేట్కతో బవ్వళించెనూ॥ సం॥ కరిమొరవిని పరువులిడిన- ఘనశ్రమమును బాయను- విరులశయ్యపైని బాల- విశ్రమించియుండనూ॥ సంద॥ పార్థునిరథమునుగడపిన బడలికెల్లబాయను- సార్థకమగుపాన్పుపైని-శయనించెనుగనుకనూ॥ సంద॥ తొల్లసిరులకొల్లగనిచ్చు- తల్లిసహితంబునూ- మల్లెవిరులపైనిరాము-డుల్లసిల్లెమిగులనూ॥ సంద॥ పుడమిలో ప్రఖ్యాతిజెందు- నెదుమరయను పురమందు- కదుబడిపుష్పాలరామ- ఘనుడుశయనించెనుయిందు॥ సంద॥

మేలుపలుకు— రాగంభూపాళము - జంపెతాళము.

మేలుకో బ్రహ్మాండనాయక-మేఘకోమలవర్ణగిరిధర - మేలుకో శ్రీరంగనాయక- మేలుకొనవయ్యా - రంగా-మేలుకొనవే॥ ఉభయకావేరీనివాసా- పురగశయనస్వయంప్రకాశ- అభయమియ్యవెదాసమానస- అంబుజనివాసా- రంగా॥ మేలుకొనవే ॥ సురులుమునులునుగరుడకిన్నెర- వరులుధరభూసురులుమొదలుగ - వరముగోరుకవచ్చిరీ-వైభవముచెలగగనూ- రంగా॥ మేలుకొనవే॥ తెల్లనాయను తూర్పుదిక్కున- తవిరితిమిరముగుహలుబూరెను- మల్లెముల్లెలువిరిసెదివ్యేలు - తెల్లనై వెలిగెక - రంగా॥ మేలుకొనవే॥ తిరుపల్లియెచియు బాడుకొనుచును- దివ్యమగుమీసముఖమందున-అలియురాదియాచార్యులెల్లనుయమరియుండెదరూ- రంగా॥ మేలుకొనవే॥ చుక్కమొలచెనుధిగధిగనుచును- గ్రక్కునరవిమూసెగురుపును- కుక్కుటంబులుతెక్కలెత్తుక - గూయసాగెనుగా- రంగా॥ మేలుకొనవే॥ హేమకలశమునందుతీర్థము- పొదురునుంచుకదంతకాష్టము - నేమముతో పరిచారకులు-మిమ్మెదుర్జూచెదరూ- రంగా॥ మేలుకొనవే॥ గోపువాకిటకాచియున్నది- కోట్లకొలదిదాసులందరు- సేవగోరిరివిశ్వరూప-సేవజూపగదే - రంగా॥ మేలుకొనవే- తిరుమంజనతీర్థమునుయెత్తుక - తిరిగివచ్చెనుగజమున్నిధి- అరుణవుదయంబాయనని అవ్వ- సద్దిగల్పెనుగా- రంగా॥ మేలుకొనవే॥ నారదాదిమహారుషివర్యులు - సామసంకీర్తనలుసేయుచు - బారుగా నిలచున్నవారునీ- పాదసేవకులై - రంగా॥ మేలుకొనవే॥ మల్లె

మల్లెలుమంచిపొన్నలు- మరువుధవనముతులసిమొదలుగ - నెల్లతెచ్చిరి దాసనంబులు- యుల్లమలరగను- రంగా॥ మేలుకొనవే॥ ధరణిపుష్పాలరామదాసులు- తంబురయుకరదాళమె త్తుక- వరుసతో బాడెదరుభూపాళ- వర్ణయుక్తముగా- రంగా॥ మేలుకొనవే॥

బృందావన కీర్తన— రాగంముఖారి - ఆదితాళము.

చెలదులారరారే-వేకువ ప్రేపల్లెకు నరిగి - అలయశోదబాలునిదర్శించియు- ఆనందింపుదమూ॥ చెనిదు॥ వనితలారరారే-కృష్ణుని- వైభవములుగనరే- కనికరముగదాసులరక్షించెడు-ఘనబిరుదాంకుంతే॥ చె॥ చెలియలారరారే-కృష్ణుని- సేవయుగనుగొనరే- అలమన్మదునికిసుందరమైయల- అమరియున్నవాడే॥ చెలదు॥ నెలతలారరారే కృష్ణునినేర్పునుగనుగొనరే- బలుపర్వతమును పెత్తిగోకులమును- పాలించినవాడే॥ చెలదు॥ మగువలారరారే- కృష్ణుని- మహిమలుగనుగొనరే- అగణితముగవేణువుధరియించిన- అందముగనుగొనరే॥ చెలదు॥ యువతులారరారే- కృష్ణుని-కెవరుసాటిలేరే-ప్రవిమలముగదాసులపాలించెటి- భక్తవత్సలుంతే॥ చెలదు॥ అతివలారరారే- కృష్ణుని- యధికారముగనరే ప్రతిలోకంబులరాజులెల్ల- ప్రణుతింపనున్నవాతే॥ చెలతు॥ బోటులారరారే- కృష్ణుని- సాటియీయిలలేరే- కోటిదేవతలుకొనియాడెదుబలు- మేటిమైనవాడే॥ చెలదు॥పొలతులారరారే- కృష్ణుని- పొరబొరిగనుగొనరే- తిలకముమెరయగకనులకాటుకయు- దీర్చియున్నవాడే॥ చెలదు॥ ముదితలారరారే- కృష్ణుని- ముందరనిలకొనరే - పదివ్రేళ్లనుయుంగరములుమెరసెడు- పద్ధతిగనుగొనరే॥ చెలదు॥ మచ్చకంతులారారారే- చెచ్చెరమనసారా- లచ్చిమగనిజాడనువర్తించుచు-వచ్చియున్నవాడే॥ చెలదు॥ ఇంచుబోణులారా-రారే- చంచలములుదీరా- పించముశిఖధరియించిదాసులు- నుతించనున్నవాడే॥ చెలదు॥ కరితలారరాలే-కృష్ణుని- కారుణ్యముగనరే- ధరణిపుష్పాలరామదాసునిపైప్రేమ- దగిలియున్నవాతే॥ చెలదులారరారే॥

గొబ్బిపాట— రాగంబిలహరి, ఆదితాళము.

గొబ్బిదట్టుచు పాడుదాము కోరీరారే- యీదినము పుబ్బిగం

తులువేసి పురగేంద్రశయనునిడాసి॥ గో॥ అంగనమణులెల్ల-మంగళకర ముతోరంజిల్ల- పొంగుచు పాడుచు పొగడుచురంగని- ముంగలగుమిగాని మంగళకరముగ॥ గో॥ తాళమృదంగముతో తకధిమికిట తక్కిటయనగా- చాల ప్రియంబుతో- సఖియలుగూడుక - బాలగోపాలుని ప్రేమాలనువలగొని॥ గొబ్బి॥ చింతలెల్లనుబాయశీఘ్రమెరారే- ప్రోద్దాయీ కంతుజనకుని చింతజేర్చుకొని- సంతసించి పెనుగంతులువేయుచు॥ గో॥ యేలనేవో శ్రీలలనా- కాలవిడంబముగడిపెదునా - బాలగోపాలుని- ప్రక్కలోనెలకొని- కేలుజాచికరతాళసహితముగ॥ గొబ్బి॥ బాలికామణులారా-బాలాగోపాలుని కెదురా - పుష్పాలరామదాసులతో- మేలుపదంబులురీలగబాడుచు - గొబ్బిదట్టుచుపాడుదాము కోరిరారే- యీదినమూ॥ గొబ్బి॥

గొబ్బిపాట— రాగంభ్యాగ్- యేకతాళము.

గొబ్బియనుచుబాడరే గోవిందుని దలచి - పుబ్బిగంతు లెగసివేయరే- పుర్విసినిలచి॥ గో॥ పన్నగవేణులందరు పాలుమారక- క్రన్ననగొబ్యాడరారె- కలవరించక॥ గో॥ క్రొన్ననవిలుకానితండ్రి- కొలువు కెదురుగ- చెన్నుమీరగుములుగూడి చెలియల్ వేట్కగ॥ గో॥ రామసోదరూనికెదుటభామలునిలచి-నోముఫలముగూడెననుచు-నెలతలుదలచీ॥ గో॥ తప్పకశ్రీధనుర్మాసముప్పదిదినముల్- తిప్పనెత్తినేలినత్రివిక్రముపదముల్॥ గో॥ కరమునందుకంకణములు కాంతిమెరయగ - తరుణులందరు కరతాళ-ధ్వానులుచెలగగ॥ గో॥ రంగుమీరచెంగావి చెంగుజారగ- ముంగురులునువీడిచెమట-మోముదడియగ॥ గో॥ అత్తరుపన్నీరుతావి ఆవరింపగ- కుత్తుగ హారావళూలు-కొమరుమిగులగ॥ గో॥ కాళ్ళగజ్జెల్లఘల్లు ఘల్లుమనగను- వేళ్ళయుంగరములుమదికి వేట్కలివ్వను॥ గో॥ సజ్జనాశ్రీయుసి కెదుట సఖియలందరు- లజ్జవిడచియాడరేవోలలనలందరు॥ గో॥ పంకజముఖులారరారె పద్మనాభుని - వంకజేరివేడుదాము వరములిమ్మని॥ గో॥ తక్కిట తరికిట తకఝణు తద్ధిమి యనుచు- చక్కనిస్వరమెత్తిబాడరె సరిగమయనుచు॥ గో॥ ధరలోపుష్పాలరామదాసపోషుని- కరువుదీరవేడరేశ్రీ కాంతునిమదిని॥ గొబ్బి॥

కోలాటము__ రాగంబిలహరి - ఆదితాళము.

కోలలెత్తియాడుదాము కోరిరారే-యీదినము॥ అ॥ బాలికామణులారా-బంగరుకోలల-రంగుగబట్టుక॥ కో॥ వేగరారేమీరు వెలదూలందరు పలుమారు-భోగిసయనుండగుకృష్ణుని - పొంతజేరిచింతలు పోగొట్టుక॥ కో॥ ఇందువదనలార-నందనందనునిమనసార- గోవింద దామోధరమా- కిందరకు చరణారవిందములిమ్మనుచును॥ కో॥ ఇంతులారారారే వింతగగూడరే- సంతానగోపాలునిచరితము- చింతనజేయుచు సంతసమొందుచు॥ కో॥ శ్రీశుని మధురనివాసునిబాడుచును- ఆశతోడమనమందరుకృష్ణా- వేశముబొంది క్లేశమొందకనె॥ కో॥ ధరలో పుష్పాలరామ దాసునిపై ప్రేమ-నిరతమునుంచి నేలినకృష్ణుని- అరమరలేక- నానందముతో॥ కోలలెత్తి॥

పూలబంతులు__ రాగంసహన - అటతాళచాపు.

బంతులాడెనే - శ్రీరాముడు - బంతులాడెనే॥ బంతులాడెనె కంతుజనకుడు- మెంతో వింతగ శ్రీకాంతసుగూడుక॥బంతు॥ అందముగారఘు నందనుడింపుగ- సుందరిసీతతో అందరుజూడగ॥ బంతు॥ పువ్వులబంతెత్తి పుండరికాక్షుడు- రువ్వెనుజానకి నవ్వుచుజూడగ॥ బంతు ॥ విభవముతోతమ అభయహస్తములతో-వుభయులుగూడి శుభముగగూర్చుండి॥ బంతు॥ కౌసల్యసుమిత్ర-కైకలానందింప - దాసవరులు ముత్తైదువల్ దీపింప॥ బంతు॥ సన్నజాజులును సంపంగిమల్లెలు- పొన్నలపొగడల చెన్నుగగూర్చిన॥ బంతు॥ కనకసుచేలము కటినిమెరయగ - జనకజపుత్రి-చిరునవ్వునవ్వగ॥ బంతు॥ నవరత్నఖచిత సింహాసనమందుండి - భువనమోహనుడుతా-పొలతికెదురుండి॥ బంతు॥ ధగధగమని దివ్యాభరణముల్ మెరయగ- నిగనిగమనిసీత నెలతశోభిల్లగ ॥ బంతు॥ అండబ్రహ్మాండమునిండినగర్భుడు- చెండప్రచండ పద్దండముతోను ॥ బం॥ ధరపుష్పాలరామదాసులమర్చిన-పరిమళములుగలపలుపిధపువ్వుల॥బం॥

ఆనందము__ రాగంహిందుస్తానికాపి - ఆదితాళము.

ఆనందమానందమాయనే- శ్రీజానకిరామునితో గూడెనె - యే నోముఫలమొ యీ- యింతివరులనజూడ॥ ఆ॥ పసుపుచేలములనుగట్టిరి.

వుభయ పార్శ్వములను గుములు గూడిరి- శశివదనయామన- జానకీదేవిని జూడ॥ ఆ॥ వశిష్ఠుడు పౌరోహితము జేయగ- మన- వనజనాభుడు అగ్ని సాక్షిగ- వరిడి పుస్తెను యమ్మత్రి- గ- మెడను కట్టె॥ అ॥ సురులు విరులు వానగురియగ- మన- సురగదుందుభి వాద్యనాలు చెలగగ- వరునారాదివిక్రతులు- వరుస ప్రస్తుతిసేయ॥ ఆ॥ ము త్యాలతలంబ్రాలు కోర్లగ- చుట్టు- ముత్తైదువులు గూడిచల్లగ- మన- సత్యవ్రతుడౌ రాము- చెంద్యనిజూడ నేడు॥ ఆ॥ రమణికరము పట్టు విట్టుక- శ్రీ- రాముడు పందలిజుట్టగ- కమనియ్యాము గముని- గానము దీపింపగ॥ ఆ॥ బంధువర్గములకు మందుగ- విడేము- చందనము పూబంతులివ్వగ- అందరు గూడి రాము సాశీర్వదింపగ॥ ఆ॥ సకలా దానములెల్ల జేశిరి- భీద- [illegible] వులకన్న ముపేసిరి- అకలంకముగ రాముడందరికి- యింపొదవ॥ అ॥ ధరలో పుష్పాల రామదాసుడు- రామధరణీశునకు జేయుపూజలు- కరుణతో చేకొనగ- కన్నులకరువుదీర॥ అనం॥

మంగళం_ సౌరాష్ట్రము. ఆదితాళము.

శ్రీభాష్యకారులకు- చెలగు నిత్యమంగళం॥ శ్రీభా॥ ఈ భూమి చేతన- సేలాగ నరతరించు॥ శ్రీభా॥ కాషాయవస్త్రులకు- కంజాతనేత్రులాకు॥ శ్రీభా॥ త్రిదండధరులాకు- దివ్య సుందరులకు॥ శ్రీభా॥ యతిరాజచంద్రులాకు- అతికృపాసాంద్రులకు॥ శ్రీభా॥ పాషండధ్వంసులాకు- వైష్ణవోత్తంసులాకు॥ శ్రీభా॥ ఆసూరివంశులాకు- భూసూరోత్తంసులాకు॥ శ్రీభా॥ భూతపురీశులాకు- బుధజనోల్లాసులాకు॥ శ్రీభా॥ ధరలో పుష్పాలరామ- దాసరక్షకులాకు॥ శ్రీభాష్య॥

మంగళం_ బిలహరి. ఆదితాళము.

మంగళ- మంగళ- మంగళము- మా- రంగయ్యాకురవితేజునకు॥ జయమం॥
కనకాంబరధరశీలునకు- కౌస్తుభమణిమయభూషునకు॥ జయమంగ॥
కోమలమేఘశరీరునకు- కోటిమదనసంకాశునకు॥ జయమంగళం॥
హరవిధిసురగణపోషునకు- అఖిలజగదాధారునకు॥ జయమంగళం॥
కావేరిగర్భనివాసునకు- కారుణ్యనిధిగంభీరునకు॥ జయమంగళ[illegible]
బాలశశాంకసమఫాలునకు- పుష్పాలరామదాసపోషునకు॥ జయమంగ॥

శ్రీ వేంకటాద్రి స్వాములవారి చరిత్రము సుగిసెను

10538